



www.andhrajyothy.com

# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI




## సింగిల్ జడ్జి వద్దే తేల్చుకోండి

రాత్రిళ్లు థియేటర్లలోకి పిల్లలకు ప్రవేశంపై స్పష్టం చేసిన హైకోర్టు ధర్మాసనం

పిటిషన్‌ను ఉపసంహరించుకున్న మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం

14


శుక్రవారం | 14-2-2025 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 | సంచిక (Issue) : 300


శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, మాఘమాసం, బహుళపక్షం; తిథి: విదియ రా. 9.53 తదుపరి తదియ; నక్షత్రం: పుబ్బ రా. 11.09 తదుపరి ఉత్తర; వర్జ్యం: తె. ఉ. 7.31 వరకు, దుర్ముహూర్తం: ఉ. 9.03-9.49, మ. 12.52-1.38; అమృతఘడియలు: సా. 4.12-5.56; రాహుకాలం: ఉ. 10.30-12.00, సూర్యోదయం: 6.45, సూర్యాస్తమయం: 6.12


హైదరాబాద్ సిటీ *

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru


## తండ్రికి చెప్పకుండా బ్యాంకాక్‌కు..

కొడుకు కిడ్నాప్ అయ్యాడన్న ఆందోళనతో విమానాన్ని వెనక్కి రప్పించిన తండ్రి

మహారాష్ట్రలోని పుణెలో ఘటన.. తండ్రి రాష్ట్ర మాజీ మంత్రి, శిందే వర్గం ఎమ్మెల్యే

పుణె, ఫిబ్రవరి 13: తండ్రికి చెప్పకుండా స్నేహితులతో బ్యాంకాక్ ట్రిప్ వేసిన ఓ మాజీ మంత్రి పుత్రరత్నం పథకం బెడిసికొట్టింది. పుణె నుంచి టేకాఫ్ అయిన అతని చార్టర్డ్ విమానం.. అండమాన్ దాకా వెళ్లి, మళ్లీ పుణెలోనే ల్యాండ్ అయ్యింది. సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఈ హైడ్రామా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్ర మాజీ మంత్రి, శివసేన(శిందేవర్గం) ఎమ్మెల్యే

మిగతా 2వ పేజీలో...

## స్కూల్ ఫేర్‌వెల్‌కు 35 లగ్జరీ కార్లతో ర్యాలీ.. విన్యాసాలు

గుజరాత్‌లోని సూరత్‌లో ఘటన

2

విద్యార్థుల తల్లిదండ్రులపై ఎఫ్ఐఆర్‌లు

22 కార్లు సీజ్.. మిగతావాటి కోసం గాలింపు



## వర్క్ ఫ్రం కారు

ట్రాఫిక్ జాంలో కారు నుంచే ఆఫీసు పని

బెంగళూరులో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నిర్వాకం

గుర్తించి జరిమానా విధించిన పోలీసులు



బెంగళూరు, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): 'వర్క్ ఫ్రం హోం అనేది మీ ఇష్టం..కానీ, వర్క్ ఫ్రం కార్ కుదరదంటే కుదరదు' అంటూ బెంగళూరు పోలీసులు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు జరిమానా విధించారు. బెంగళూరు నగరం హెచ్ఎస్ఆర్ లే అవుట్‌లోని ఓ కంపెనీ కార్యాలయం నుంచి

మిగతా 2వ పేజీలో...

# ఏఐ డబుల్ ఇంజన్!

## తెలంగాణతో చేతులు కలిపిన మైక్రోసాఫ్ట్, గూగుల్



మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఎంవోయూతో సీఎం రేవంత్, మంత్రి దుద్దిళ్ల, జయేశ్ రంజన్, కంపెనీ ప్రతినిధులు



గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్ ప్రీతి లోబానాతో సీఎం రేవంత్‌రెడ్డి

- 500 బడుల్లో 50 వేల మందికి ఏఐ పాఠాలు
- 50 వేల ప్రభుత్వ ఉద్యోగులకు ఏఐ శిక్షణ!
- డేటా సెంటర్లలో 15 వేల కోట్ల పెట్టుబడులు
- ప్రకటించిన మైక్రోసాఫ్ట్ యాజమాన్యం
- వ్యవసాయం, ట్రాఫిక్‌లో గూగుల్ ఏఐ అండ
- డిజిటల్ డివైడ్ తగ్గించడంతో సాయం
- ఒకే రోజు రెండు కంపెనీల భారీ ప్రణాళికలు
- ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో ఒప్పందాలు
- భవిష్యత్తు అంతా కృత్రిమ మేధదే
- టెక్నాలజీలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ
- మైక్రోసాఫ్ట్ కొత్త భవనం ప్రారంభోత్సవంలో సీఎం

హైదరాబాద్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ప్రపంచ గతిని మార్చబోతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)లో తెలంగాణ విద్యార్థులు, పరిశ్రమల్లో నిపుణులు, ప్రభుత్వ అధికారులు మొత్తం 1.2 లక్షల మందికి శిక్షణ ఇచ్చే బృహత్తర కార్యక్రమానికి ముందడుగు పడింది. అంతేకాకుండా రాష్ట్రంలో వ్యవసాయం, ట్రాఫిక్ రంగాల్లో భారీఎత్తున ఏఐని వినియోగించేందుకు మార్గం సుగమం అయ్యింది. ఇందుకు సంబంధించి ఆయా రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏఐలో శిక్షణ, సాంకేతిక సహకారం అందించేందుకు రెండు ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు మైక్రోసాఫ్ట్, గూగుల్ సిద్ధమయ్యాయి. ఈ మేరకు రెండు కంపెనీలతో గురువారం రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ నిర్మించిన భవనం ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఒక ఒప్పందం కుదరగా, టీ హబ్‌లో ముఖ్యమంత్రి సమక్షంలోనే జరిగిన మరో కార్యక్రమంలో గూగుల్‌తో మరో ఒప్పందం చేసుకున్నారు. ఈ రెండు సందర్భాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, టెక్నాలజీ రంగంలో భారీ ఉద్యోగ అవకాశాలకు కృత్రిమ మేధ అత్యంత కీలకం కాబోతుందని చెప్పారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రకటించారు. ఐటీ రంగంలో ఇప్పటికే హైదరాబాద్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోందన్నారు. ఏఐతో రాష్ట్రం మరింత ప్రత్యేకత సాధిస్తుందని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఐటీ ప్రయాణంలో ఈ రోజు కీలక మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో 2,500 ఉద్యోగులకు సరిపడేలా మైక్రోసాఫ్ట్ కొత్త భవనం నిర్మించడం మనందరికీ గర్వకారణమని చెప్పారు. మైక్రోసాఫ్ట్‌కు, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని, మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ నగరం పేరు

మిగతా 2వ పేజీలో...



వర్గీకరణకు

# చట్టం చేద్దాం

## జీవో కంటే చట్టమే మేలు.. అప్పుడే ఆయా వర్గాలకు రక్షణ

వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు.. రాష్ట్ర ప్రభుత్వం యోచన

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరించిన తెలంగాణ ప్రభుత్వం తన నిర్ణయానికి చట్టబద్ధత కల్పించనుంది. మార్చిలో నిర్వహించే శాసనసభ సమావేశాలోనే బిల్లును ప్రవేశపెట్టి, సభలో చర్చించి ఆమోదించి, చట్టరూపం కల్పిస్తారు. ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా అమలు చేస్తే సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని, చట్టం చేయడమే మేలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఇదే అంశంపై సీఎం, డిప్యూటీ సీఎం, వర్గీకరణ కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. సమావేశంలో అందరూ ఒకే నిర్ణయానికి రావడంతో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించనున్నట్టు తెలిసింది. చట్టబద్ధత కల్పించినపుడే ఆయా కులాలకు కేటాయించిన రిజర్వేషన్ల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రభుత్వం భావిస్తోంది. ఇలా అయితేనే విద్య, ఉద్యోగ అవకాశాల కోసం కేటాయించిన రోస్టర్ పాయింట్ల వారీగా అమలుకు సమస్య ఉండదని అంచనా వేస్తోంది. వర్గీకరణ చట్టంలో ఏవైనా లోపాలు ఉన్నాయని, మార్పులు అవసరమని ఎవరైనా కోర్టులను ఆశ్రయిస్తే వాటి పైనా శాసనసభ, మండలిలో చర్చించి చట్టంలో సవరణలు చేసేందుకు వీలుంటుందనే అభిప్రాయం వ్యక్తమైంది. శాసనసభలో తీర్మానం మాత్రమే చేసి, జీవో ఇస్తే ఆశించిన స్థాయిలో ప్రభావం ఉండక పోవచ్చనే అభిప్రాయం వ్యక్తం కావడంతో చట్టబద్ధతకు మొగ్గు చూపారు. ఉభయ సభల్లో బిల్లును ప్రవేశపెట్టి, చర్చించి ఆమోదించి చట్టరూపం కల్పించిన తర్వాత దాని అమలుకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేస్తుంది. భవిష్యత్తులో ఎలాంటి మార్పులు చేయాలన్నా మళ్లీ ఉభయ సభల్లో బిల్లు పెట్టి చర్చించి సవరించాల్సి ఉంటుంది. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్రాలే నిర్ణయాలు తీసుకోవచ్చంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రాథమికంగా వర్గీకరణకు అడ్డంకులు తొలగిపోయాయి. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రాతినిధ్యంలో వెనుకబాటుతనం

మిగతా 13వ పేజీలో...

### బీసీ రిజర్వేషన్లపై 2 బిల్లులు!

'స్థానిక' రిజర్వేషన్లపై ఒకటి.. విద్య, ఉద్యోగాలకు మరొకటి.. అసెంబ్లీలో పెట్టే యోచనలో సర్కారు

ఇక్కడ ఆమోదించినా.. అమలుకు పార్లమెంటుకే

కేంద్రం ఒప్పుకోకపోతే జాతీయ స్థాయిలో పోరాటానికీ సిద్ధపడాలన్న ఆలోచన!

12



ఇంఫాల్‌లో భద్రతా దళాల పహారా

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

2

హోంశాఖ ప్రకటన.. రాష్ట్రంలో తొలగని రాజకీయ అనిశ్చితి

## సరిహద్దుల్లో పాక్ కాల్పులు

2

దీటుగా బదులిచ్చిన భారత సైన్యం

పాక్‌వైపు భారీగా ప్రాణ నష్టం!

సైనికుల మృతదేహాలకు పాకిస్థాన్ అధికారి నివాళి వీడియో వైరల్







## ఈ రోజు చాలా ముఖ్యమైనది!

ప్రతీకార సుంకాలు ఉంటాయి

మోదీతో భేటీకి ముందు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య

ఇరువురు నేతల మధ్య సుంకాలపై చర్చ?

ఎలాన్ మస్క్, తులసీ గబార్డ్‌తో మోదీ భేటీ

### చదువుకోండి.. పని చేసుకోండి!

భారతీయ విద్యార్థులకు యూకే ఆహ్వానం

వాషింగ్టన్, ఫిబ్రవరి 13: ప్రధాని మోదీతో భేటీకి కొద్ది గంటల ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియాలో పెద్ద బాంబ్ పేల్చారు! ప్రతీకార రుసుములపై తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో కీలక పోస్ట్ చేశారు. "మూడు వారాలు గొప్పగా నడిచాయి. కానీ, ఈ రోజు మరింత ముఖ్యమైనది. ప్రతీకార

మిగతా 2వ పేజీలో...



అమెరికా ఇంటెలిజెన్స్ చీఫ్ తులసీ గబార్డ్‌తో మోదీ



పోలీసులతో వల్లభనేని వంశీ

## వంశీ అరెస్ట్

హైదరాబాద్‌లో అదుపులోకి వైసీపీ నేత.. విజయవాడకు తరలింపు

టీడీపీ ఆఫీసుపై దాడి, బెదిరింపుల కేసులో మలుపు.. ఏ1గా రెండు కేసులు నమోదు

'గన్నవరం' కేసులో నిందితులకు షాక్

36 మందికి ముందస్తు బెయిల్ నిరాకరణ

విజయవాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కథ అడ్డం తిరిగింది! ఒక కేసు నుంచి తప్పించుకునేందుకు అతి తెలివితో వేసిన ఎత్తుగడ వికటించింది. మరో తీవ్రమైన కేసులో ఇరుక్కునేలా చేసింది. అరెస్టుదాకా వెళ్లింది. 2023లో గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసును నీరు గార్చేందుకు మాజీ ఎమ్మెల్యే, వివాదాస్పద వైసీపీ నేత

మిగతా 2వ పేజీలో...

రెండేళ్లుగా

## కోడి పందేలు!

మొయినాబాద్ తొల్కట్టలోని ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ

పోలీసుల దర్యాప్తులో వివరాలు వెల్లడి

బీఆర్ఎస్ ద్వారా రాజకీయాల్లోకొచ్చే యత్నం

జీహెచ్ఎంసీ టికెట్ ఆశించి భంగపాటు

ఏపీకి చెందిన మాజీ మంత్రి కొడుకుతో స్నేహం

గతంలో క్రికెట్ బెట్టింగ్‌లు.. అప్పట్లోనే కేసు

ఫామ్‌హౌస్ యజమాని, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి పోలీసుల నోటీసు

డ్రగ్స్, క్యాసినో అంతర్జాతీయ దొంగలకు బాస్ కేటీఆర్: మహేశ్ కుమార్ గౌడ్

14



పోలీసులు సీజ్ చేసిన పందెం కోళ్లు

## తేలిన ఎమ్మెల్సీ బరి

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో 56 మంది.. ఉపాధ్యాయ నియోజకవర్గంలో 15 మంది

నల్లగొండ ఉపాధ్యాయ బరిలో 19 మంది పోటీ

'కరీంనగర్'ను నిలుపుకోవాలన్న పట్టుదలతో కాంగ్రెస్... గెలుపు కోసం బీజేపీ ప్రయత్నాలు

బరిలో 40 మందికి పైగా ఇండిపెండెంట్లు

నల్లగొండలో ఐదుగురి మధ్యే ప్రధాన పోటీ

ఉపాధ్యాయ సంఘాల హోరాహోరీ పోరు

కరీంనగర్/నల్లగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్రంలో ఒక పట్టభద్రుల, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం గురువారం ముగిసింది. ఉపసంహరణ అనంతరం కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ పట్టభద్రుల స్థానంలో 56 మంది, ఇవే జిల్లాల ఉపాధ్యాయ స్థానంలో 15 మంది పోటీలో మిగిలారు. నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో 19 మంది అభ్యర్థులు నిలిచారు. ఈ నెల 27న పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో వంద నామినేషన్లు దాఖలు కాగా పరిశీలనలో 32 తిరస్కరణకు గురయ్యాయి. గురువారం 12 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఉపాధ్యాయ స్థానానికి

మిగతా 12వ పేజీలో...

## అక్రమ 'ప్రకటన'లు!

హైదరాబాద్ శివార్లలో అనుమతి లేకుండా హోర్డింగులు, యూనిపోల్స్

అక్రమార్జనలో రూటు మార్చిన యాడ్ ఏజెన్సీలు

హైడ్రా స్పెషల్ డ్రైవ్.. 53 నేలమట్టం

ప్రకృతి రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్ కూడా..

హైకోర్టు తీర్పుతో కూల్చివేసిన హైడ్రా

14

962 చెరువులకు హద్దులు ఖరారు

నెలాఖరులోగా 1,000 చెరువుల లక్ష్యం

స్వయంగా పర్యవేక్షిస్తున్న హైకోర్టు



నాడు మిగులు బడ్జెట్..

## నేడు అప్పుల కుప్ప

13

తెలంగాణపై నిర్మలా సీతారామన్ వ్యాఖ్య

రాష్ట్రానికి కేంద్రం ఎన్నో ఇచ్చిందని వెల్లడి

విభజన హామీలను కేంద్రం అమలు చేయలేదన్న ఎంపీ రేణుకా చౌదరి వ్యాఖ్యలకు మంత్రి స్పందన

బుల్లెట్ నడిపాడని

## చేతులు నరికారు

తమిళనాడులో దళిత యువకుడిపై అగ్రవర్ణాల దాష్టీకం.. బాధితుడు కాలేజీకి వెళ్తుండగా ఘటన

రెండు చేతులు అతికించే ప్రయత్నం చేస్తున్న వైద్యులు



చెన్నై, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఓ దళిత యువకుడు తనకు ఇష్టమైన బుల్లెట్ బండి నడపడమే తప్పిదమైపోయింది! 'జాతి తక్కువవాడివి!! మా ముందు బండి నడపడమేంట'ంటూ కొంతమంది అగ్రవర్ణాల వారు ఆ యువకుడి రెండు

మిగతా 2వ పేజీలో...

పార్లమెంట్ ముందుకు

## వక్ఫ్ బిల్లు జేపీసీ నివేదిక!

అసమ్మతి నోట్‌ను నివేదికలోంచి తొలగించారంటూ విపక్షాల అభ్యంతరం

2

సభ్యుల నిరసనలు, నినాదాలు, వాకౌట్లు

ముగిసిన తొలి విడత బడ్జెట్ సమావేశాలు

వక్ఫ్ సమస్యలపై దుష్ప్రచారం.. ఆమోదిస్తే దేశవ్యాప్త ఉద్యమం: ముస్లిం పర్సనల్ లా బోర్డు

లోక్‌సభలో కొత్త ఆదాయ పన్ను బిల్లు

ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# వర్క్ ఫ్రం కారు




(మొదటి పేజీ తరువాయి)

ఆర్‌టీ నగర్‌లోని తన ఇంటికి ఓ మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కారులో బయలుదేరారు. హెచ్‌ఎస్‌ఆర్ లే అవుట్, బీటీఎం లే అవుట్ నుంచి ఆర్‌టీ నగర్‌కు వచ్చే మార్గమంతా ప్రతి సాయంత్రం ట్రాఫిక్ జామ్ అవుతుంటుంది. ఎలాగూ ట్రాఫిక్‌లో ఆగుతాం కదా అని భావించిన ఆమె.. కారు డ్రైవింగ్ చేస్తూనే లాప్‌టాప్ ఆపరేట్ చేశారు. సోమవారం జరిగిన ఈ ఘటనపై వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో ఆర్‌టీ నగర్ ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. కారును ట్రాక్ చేసి గుర్తించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన ఆమెకు బుధవారం రూ.1000 జరిమానా విధించారు. మరో సారి ఇలా ప్రవర్తిస్తే జరిమానాతో పాటు ఇతర చర్యలు ఉంటాయని హెచ్చరించినట్టు తెలిసింది. దీనిపై ట్రాఫిక్ డీసీపీ సిరిగౌరి స్పందిస్తూ.. కారు డ్రైవింగ్ చేస్తూ వర్క్ చేయడం సరికాదని ట్వీట్ చేశారు. కాగా, డ్రైవింగ్ చేస్తూ లాప్‌టాప్ వినియోగించడంపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. యాజమాన్యాల ఒత్తిడి కారణంగానే ఉద్యోగులు ఇలా వ్యవహరిస్తున్నారని కొందరు సమర్థించగా.. మరి కొందరు వ్యతిరేకించారు.

# స్కూల్ ఫేర్‌వెల్‌కు.. 35 లగ్జరీ కార్లతో కాన్వాయ్.. స్టంట్లు





» సూరత్‌లోని ఓల్పాడ్ ప్రాంతంలో ఘటన

సూరత్, ఫిబ్రవరి 13: వారంతా 12వ తరగతి విద్యార్థులు..! వార్షిక పరీక్షల వేళ.. స్కూలులో నిర్వహించిన ఫేర్‌వెల్ పార్టీకి 35 లగ్జరీ కార్లతో కాన్వాయ్ నిర్వహించి, స్టంట్లు చేశారు. తల్లిదండ్రులను పోలీసు కేసుల్లో ఇరికించారు. ఈ ఘటన గుజరాత్‌లోని సూరత్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సూరత్‌లోని ఓల్పాడ్ ప్రాంతంలోని ఓ స్కూల్‌లో ఇటీవల ఫేర్‌వెల్ పార్టీని నిర్వహించారు. పలువురు 12వ తరగతి విద్యార్థులు బెంజ్, పోర్షే, బీఎండబ్ల్యూ వంటి 35 లగ్జరీ కార్లలో పార్టీకి చేరుకున్నారు. అంతకు ముందు నగరంలో ప్రమాదకరంగా కార్లను నడుపుతూ.. స్టంట్లు చేశారు. కొందరు విద్యార్థులు డోర్లపై ప్రమాదకరంగా కూర్చోగా.. మరికొందరు సన్‌రూఫ్‌పై స్మోక్‌గన్‌లను పట్టుకుని హంగామా చేశారు. దారంతా అరుపులు, కేరింతలతో కార్లను నడిపారు. ఈ కాన్వాయ్, స్టంట్లకు సంబంధించిన డ్రోన్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నగరవాసులు ఈ స్టంట్లపై తీవ్ర విమర్శలు చేశారు. దాంతో పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. మొత్తం ఆరు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. 35 కార్లలో 26 వాహనాలను గుర్తించారు. 22 కార్లను సీజ్ చేశారు. మిగతా 13 కార్ల కోసం గాలిస్తున్నారు. కార్లను నడిపిన డ్రైవర్లు, రాష్ డ్రైవింగ్ చేసిన మైనర్ విద్యార్థుల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేశారు.

## లోకం తీరు




# తండ్రికి చెప్పకుండా బ్యాంకాక్‌కు..

(మొదటి పేజీ తరువాయి)

తానాజీ సావంత్ కుమారుడు రిషిరాజ్ సోమవారం రాత్రి తన ఇద్దరు మిత్రులతో కలిసి చార్టెడ్ విమానంలో బ్యాంకాక్ బయలుదేరాడు. ఆ విమానం అండమాన్ సమీపంలో ఉండగా.. తానాజీ తన కుమారుడు అపహరణకు గురయ్యాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు డీజీసీఏ సాయంతో విమానాన్ని వెనక్కి రప్పించారు. ఈ హైడ్రామాను చార్టెడ్ విమాన సేవలను అందిస్తున్న సంస్థ వివరించింది. "రిషిరాజ్ కిడ్నాప్ అయ్యాడంటూ మాకు అతని కుటుంబ సభ్యుల నుంచి ఫోన్ వచ్చింది. మేం నమ్మలేదు. ఇది ఆకతాయి ఫోన్‌కాల్ అనుకున్నాం. ఆ తర్వాత పోలీసు కేసు అయ్యిందంటూ డీజీసీఏ, పౌరవిమానయాన శాఖలు ధ్రువీకరించడంతో విమానాన్ని వెనక్కి మళ్లించాం" అని వెల్లడించింది. మెడికల్ ఎమర్జెన్సీ, సాంకేతిక లోపాలు ఎదురైన సమయంలో ఇలా విమానాలను వెనక్కి మళ్లిస్తామని, పోలీసు కేసు కారణంగా తొలి సారి వెనక్కి రప్పించామని పేర్కొంది. "విషయం ప్రయాణికులకు తెలియకూడదు. అందుకే మా పైలట్లు, సిబ్బంది రిషిరాజ్, అతని మిత్రులకు చెప్పలేదు. వారి సీట్ల ముందుండే నావిగేషన్ వ్యవస్థను ఆపేశాం. విమానం పుణెలో ల్యాండ్ అయ్యే వరకూ వారికి విషయం తెలియదు. విమానం ల్యాండ్ అవ్వగానే.. సీఐఎస్ఎఫ్ సిబ్బంది వారిని వెంట తీసుకెళ్లారు" అని తెలిపింది. నిజానికి రిషిరాజ్ ట్రిప్ గురించి అతని ఇంట్లో తెలియదు. రిషిరాజ్ కిడ్నాప్ జరిగిందంటూ గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేయడంతో.. ఈ హైడ్రామా జరిగినట్లు తెలుస్తోంది.

## పెళ్లి పందిట్లోకి చిరుతపులి



» లఖ్‌నవూలో ఘటన

లఖ్‌నవూ, ఫిబ్రవరి 13 : బంధుమిత్రుల పలకరింపులు, మేళతాళాల మధ్య చిందులతో హడావుడిగా ఉన్న పెళ్లి పందిరిలోకి అనుకోని ఓ అతిథి ప్రవేశించింది. ఆ అనుకోని అతిథి ఎవరో కాదు.. ఓ చిరుత పులి.. ఇంకేముంది.. ఆ చిరుతను చూసి బంధు, మిత్ర సపరివారసమేతంగా వధూవరులు పెళ్లి మండపం నుంచి బయటికి పరుగు తీశారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలోని ఓ కల్యాణమండపంలో బుధవారం రాత్రి 11 గంటలప్పుడు ఈ ఘటన జరిగింది. విషయం తెలిసి అక్కడికి చేరుకున్న అటవీ, పోలీసు శాఖ అధికారులు మూడు గంటలకు పైగా శ్రమించి చిరుతను బంధించారు.

## మహిళా ఐపీఎస్ అధికారికి లైంగికవేధింపులు

» చెన్నై జాయింట్ పోలీసు కమిషనర్ సస్పెన్షన్

చెన్నై, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): చెన్నై ట్రాఫిక్ పోలీసు విభాగంలో ఓ మహిళా అధికారిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణలపై అదే విభాగంలో జాయింట్ కమిషనర్‌గా పనిచేస్తున్న డి.మహేష్‌కుమార్ సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు తమిళనాడు డీజీపీ శంకర్‌జివాల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జేసీపీ మహేష్‌కుమార్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు మహిళా ఐపీఎస్ అధికారి కొద్ది నెలల క్రితం డీజీపీకి ఫిర్యాదు చేశారు. విచారణలో ఆ మహిళ ఐపీఎస్ అధికారిపైనే కాకుండా మరికొంతమంది మహిళా కానిస్టేబుళ్లను ఆయన వేధించినట్లు తేలడంతో... సస్పెండ్ చేశారు.

## మా దేశంలో చదువుకోండి.. పని చేసుకోండి!

» యువ భారతీయ విద్యార్థులకు యూకే ఆహ్వానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: యునైటెడ్ కింగ్‌డమ్‌లో నివాసం ఉంటూ చదువుకోవడంతోపాటు ఉద్యోగం కూడా చేయాలనుకొనేవారికి సువర్ణావకాశం. యూకే-ఇండియా యంగ్ ప్రొఫెషనల్స్ స్కీమ్ కోసం దరఖాస్తు ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. యువ భారతీయులతో పాటు యూకే పౌరులకు ఇరు దేశాల్లోనూ చదువుకోవడానికి. ఉద్యోగాలు చేయడానికి, ప్రయాణించడానికి ఈ పథకం అవకాశం కల్పిస్తోంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అర్హులైన 3వేల మందిని ర్యాండమ్ విధానంలో ఎంపిక చేస్తారు. దీనికోసం 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన భారతీయ పౌరులు జీవోవీ.యూకే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దీనికోసం దరఖాస్తుదారులు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. వైపీఎస్ బ్యాలెట్ ఈ నెల 18న ప్రారంభమై 20న ముగియనుంది.

## మార్చి 31న బ్యాంకులకు సెలవు లేదు: ఆర్బీఐ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ఆర్థిక సంవత్సరం చివరి రోజు కావడంతోవచ్చే నెల 31న బ్యాంకులకు సెలవును రద్దు చేస్తున్నట్లు ఆర్బీఐ గురువారం ప్రకటించింది. వాస్తవానికి రంజాన్ పర్వదినం సందర్భంగా మార్చి 31న చాలా రాష్ట్రాలు సెలవు ప్రకటించాయి. అయితే ఏప్రిల్ 1న కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో.. ప్రభుత్వానికి సంబంధించిన పాత సంవత్సర ఆదాయ, చెల్లింపుల లావాదేవీలు 31వ తేదీనే నమోదు చేసే ఉద్దేశంతో సెలవును రద్దు చేస్తున్నట్లు ఆర్బీఐ తెలిపింది.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన.. నోటిఫికేషన్ జారీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: జాతి వైషమ్యాలతో అల్లకల్లోలంగా మారిన మణిపూర్‌లో కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది. ఈ విషయాన్ని గురువారం కేంద్ర హోంశాఖ ప్రకటించింది. ముఖ్యమంత్రిగా బీరేన్‌సింగ్ రాజీనామా చేసిన కొద్ది రోజులకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకొంది. "మణిపూర్ గవర్నర్ సమర్పించిన నివేదిక, ఇతర సమాచారాన్ని పరిశీలించాక రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో పాలన సాగడంలేదని గ్రహించాను. అందువల్ల రాజ్యాంగంలోని 356వ అధికరణం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతలను స్వీకరించాను" అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నట్టుగా హోం శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## ప్రమాణాలు పాటించకుండా ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు ఆహార పదార్థాలు!

» ఇన్‌స్టాహోట్ ఫుడ్స్ సంస్థలో తనిఖీల్లో గుర్తింపు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు ఆహార పదార్థాలు సరఫరా చేసే ఓ సంస్థ ప్రమాణాలు పాటించడం లేదని కమిషనర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ (సీఎఫ్ఎస్)తెలంగాణ టాస్క్‌ఫోర్స్ బృందం నిర్వహించిన తనిఖీల్లో బయటపడింది. ఈ సంస్థ వివిధ ప్రాంతాలకు ఎగుమతులు కూడా చేస్తోంది. గురువారం పటాన్‌చెరు ఐడీఏలో ఇన్‌స్టాహోట్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించి పలు ఉల్లంఘనలు గుర్తించినట్టు సీఎఫ్ఎస్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో పేర్కొంది. ఈ సంస్థనే ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు ఆహార పదార్థాలు సరఫరా చేస్తోందని తెలిపింది. ప్రమాణాలు పాటించకుండా వస్తువులు నిల్వ చేశారని పేర్కొంది. లీకవుతున్న ఏసీ కింద కొన్ని ఆహార వస్తువులు, పాడైన టమోటాలు, వంట చేసే ప్రాంతంలో బొద్దింకలను గుర్తించినట్లు వెల్లడించింది. అదే ప్రాంతంలోని అనటి రాజ్‌కుమార్ రోలర్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లోనూ బృందం తనిఖీలు నిర్వహించింది. దానికి ఎఫ్ఎస్ఎస్ఏఐ) అనుమతిలేదని, సిబ్బంది పరిశుభ్రత పాటించడం లేదని, నీటి నాణ్యత వివరాలు లేవని తెలిపింది.

# ఈ రోజు చాలా ముఖ్యమైనది!



ప్రధాని మోదీతో భేటీ అయిన ఎలాన్ మస్క్

(మొదటి పేజీ తరువాయి)

రుసుములపై నిర్ణయం ఉంటుంది. మేక్ అమెరికా గ్రేట్ అగైన్" అంటూ ట్రంప్ గురువారం 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. అంటే మోదీతో జరిగే సమావేశంలో సుంకాల విషయంపై తప్పనిసరిగా చర్చ జరుగుతుందని భావిస్తున్నారు. అమెరికా ఉత్పత్తులపై వివిధ దేశాలు విధిస్తున్న దిగుమతి సుంకాలు చాలా ఎక్కువగా ఉంటున్నాయని ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడమే కాదు.. వాటికి తాము కూడా అదే రీతిలో బదులిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను పెంచారు. మరోవైపు ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకం విధించారు. ఈ చర్యతో అమెరికా కంపెనీలు తయారీ చేసే ఉత్పత్తుల వినియోగం పెరుగుతుందని భావించారు. ఈ సుంకం భారత్‌కు కూడా వర్తిస్తుంది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంతో భారత్ స్టాక్ మార్కెట్ 1000కి పైగా పాయింట్లు నష్టపోయింది కూడా. ఈ సుంకం పెంపు అంశాన్ని కూడా ట్రంప్‌తో భేటీలో మోదీ లేవనెత్తుతారని భావిస్తున్నారు. భారత్ నుంచి అమెరికాకు పెద్దగా ఉక్కు ఎగుమతి కావడం లేదు. కానీ, ప్రపంచంలోనే అతి పెద్ద అల్యూమినియం ఉత్పత్తిదారుల్లో భారత్ ఒకటి. అలాగే అల్యూమినియం ఎగుమతుల్లో భారత్‌కు అతిపెద్ద మార్కెట్ అమెరికా. ట్రంప్ సుంకాలను పెంచిన నేపథ్యంలో భారత్‌కు చెందిన వేదాంత, హిందాల్కో వంటి అల్యూమినియం ఉత్పత్తి సంస్థలు క్రమంగా ప్రత్యామ్నాయ మార్కెట్లను చూసుకోవాల్సి ఉంటుంది. అయితే మోదీ మాత్రం ట్రంప్‌తో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని.. అవి టెక్నాలజీ, వాణిజ్యం, రక్షణ వంటి కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య బంధాలు మరింత బలోపేతం కావడానికి దోహదపడతాయని ధీమా వ్యక్తం చేశారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టకముందే భారత్ లక్ష్యంగా పలు వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఉత్పత్తులపె భారీ దిగుమతి సుంకాలను విధిస్తోందని ఆరోపించారు. గత నెలలో భారత్, బ్రెజిల్, చైనా దేశాలతో అమెరికాకు ముప్పు పొంచి ఉందని కూడా వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో అమెరికా ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తగ్గిస్తున్నట్లు భారత్ ఇటీవల ప్రకటించింది. విలాసవంతమైన మోటార్ సైకిళ్లు, కార్లు, స్మార్ట్‌ఫోన్ కాంపొనెంట్లపై దిగుమతి సుంకం తగ్గించింది. ఈ నిర్ణయంతో హార్లే డేవిడ్‌సన్, టెస్లా, యాపిల్ వంటి అమెరికా దిగ్గజ కంపెనీలకు లబ్ధి చేకూరనుంది. అయితే ట్రంప్ సుంకాలను పెంచడం వల్లే భారత కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరించలేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

### తులసీ గబార్డ్, మస్క్‌తో మోదీ భేటీ

అమెరికా ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబార్డ్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఇంటెలిజెన్స్ ఉగ్రవాద వ్యతిరేక పోరాటం, పెరుగుతున్న ముప్పుల విషయంలో ఇరుదేశాలు మరింతగా సహకరించుకోవడంతో పాటు పలు అంశాలపై చర్చించారు. అమెరికా అత్యున్నత ఇంటెలిజెన్స్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన హిందూ అమెరికన్ తులసిని మోదీ అభినందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైకేల్ వాల్ట్జ్‌తో మోదీ సమావేశమయ్యారు. స్పేస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్‌తోనూ భేటీ అయ్యారు. మస్క్ తన ముగ్గురు పిల్లలతో వచ్చి బ్లెయిర్ హౌస్‌లో ఉన్న మోదీని కలిశారు.

## సరిహద్దుల్లో పాక్ కాల్పులు

» దీటుగా బదులిచ్చిన భారత సైన్యం
» పాక్‌వైపు భారీగా ప్రాణ నష్టం..!
» ప్రస్తుతం పరిస్థితి నిలకడగా ఉందన్న భారత అధికారులు

జమ్మూ, ఫిబ్రవరి 13: జమ్మూకశ్మీర్ పూంఛ్ జిల్లా కృష్ణ ఘాటీ సెక్టర్‌లో బుధవారం అర్ధరాత్రి తీవ్ర అలజడి నెలకొంది. పాకిస్థాన్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి భారత సైన్యంపైకి ఒక్కసారిగా కాల్పులు జరిపింది. వెంటనే తేరుకున్న భారత సైన్యం ప్రతిగా ఎదురు కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో పాకిస్థాన్ వైపు భారీగా ప్రాణ నష్టం జరిగిందని భారత సైనికాధికారులు వెల్లడించారు. అయితే మృతుల సంఖ్యను మాత్రం స్పష్టంగా చెప్పలేదు. వారి వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ మృతి చెందిన కొంతమంది సైనికులకు ఓ పాక్ అధికారి నివాళులర్పిస్తున్న తేదీలేని వీడియో ఫేస్ బుక్‌లో దర్శనమిచ్చింది. మరోవైపు గురువారం కృష్ణ ఘాటీ సెక్టర్‌లో ఓ భారత జవాను ప్రమాదవశాత్తు ల్యాండ్‌మైన్‌పై కాలు పెట్టి గాయపడగా అతన్ని ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం సరిహద్దుల వద్ద పరిస్థితి నిలకడగా ఉందని, కాల్పుల విరమణ స్థిరంగా కొనసాగుతోందని చెప్పారు. సరిహద్దుల వద్ద కాల్పుల ఘటన కొంత కలకలం రేపిన మాట వాస్తవమేనని, అయితే ప్రస్తుతం అన్నీ అదుపులోకి వచ్చాయని తెలిపారు. నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం పూర్తి అప్రమత్తతో ఉందని అధికారులు స్పష్టం చేశారు. కాగా, కాల్పుల విరమణకు సంబంధించి ఈ ఏడాదిలో తొలి ఘటన ఇదే కాగా సరిహద్దుల వద్ద కొన్ని రోజులుగా వివిధ సందర్భాలలో పాక్ కవ్వింపులకు పాల్పడుతూనే ఉంది.

## అమెరికాలో రేషన్ పద్ధతిలో కోడిగుడ్లు!

అమెరికాలో ఇప్పుడు కోడిగుడ్లకు కొరత ఏర్పడింది. డజన్ గుడ్ల ధర ఏకంగా ఆల్‌టైమ్ రికార్డు గరిష్ఠం 4.95 డాలర్లకు చేరుకుంది. అయినా.. డిమాండ్‌కు తగ్గ సరఫరా మార్కెట్లో లేదు. దీంతో.. అనేక స్టోర్లలో 'లిమిటెడ్ స్టాక్.. 'నో ఎగ్స్'.. బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్ని స్టోర్లలో ఒక్కొక్కరికి రెండు ట్రేలు(డజన్ గుడ్లు), మరికొన్నింటిలో మూడు ట్రేలు విక్రయిస్తున్నారు. ఈ కొరతకు బర్డ్‌ఫ్లూ వ్యాప్తి ప్రధాన కారణం. జనవరిలో డజను గుడ్ల ధర 2.52 డాలర్లు ఉండగా.. డిసెంబరుకు 4.15 డాలర్లకు చేరుకుంది. ఇప్పుడు 4.95 డాలర్లకు పెరిగింది.

## ట్రంప్ మంత్రి వర్గంలో మరో భారత సంతతి వ్యక్తి

» దక్షిణాసియా వ్యవహారాల సహాయ మంత్రిగా పాల్ కపూర్

ట్రంప్ మంత్రివర్గంలో మరో భారతీయ సంతతి వ్యక్తికి చోటు లభించనుంది. దక్షిణాసియా భద్రతపై నిపుణుడైన పాల్‌కపూర్‌ను దక్షిణాసియా వ్యవహారాల అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రిగా ట్రంప్ నియమించారు. ఈ నియామకానికి సెనెట్ ఆమోదం లభిస్తే డొనాల్డ్ లూ స్థానంలో కపూర్ పదవీ బాధ్యతలు చేపడతారు. కపూర్ నియామకం దక్షిణాసియా ముఖ్యంగా భారత్, పాకిస్థాన్‌పై అమెరికా విధానంలో మార్పును సూచిస్తోందన్న వాదన వినిపిస్తోంది.

## చెత్తకుప్పలో హార్డ్ డిస్క్.. అందులో రూ.6,500కోట్ల బిట్‌కాయిన్ల గుట్టు

» చెత్తలో పారేసిన టెకీ భార్య
» చెత్త కుప్పనే కొనేందుకు టెకీ ప్లాన్

లండన్, ఫిబ్రవరి 13: పన్నెండేళ్లుగా బిట్‌కాయిన్ల సమాచారాన్ని ఓ హార్డ్‌డిస్క్‌లో పదిలపరుచుకున్న ఓ టెకీ ఇప్పుడు ఓ చెత్తకుప్పను కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యాడు. అందుక్కారణం.. ఆ హార్డ్‌డిస్క్‌ను అతని భార్య పొరపాటున చెత్తలో పారేయడమే..! వివరాల్లోకి వెళ్తే.. బ్రిటన్‌కు చెందిన జేమ్స్ హోవెల్స్ కంప్యూటర్ నిపుణుడు. 2013లో అతను 8 వేల బిట్‌కాయిన్లను కొనుగోలు చేసి, ఆ సమాచారాన్ని ఓ హార్డ్‌డిస్క్‌లో భద్రపరిచారు. ఇప్పుడు ఆ బిట్‌కాయిన్స్ విలువ రూ.6,500 కోట్లకు పైనే ఉంటుంది. ఇటీవల ఆయన భార్య ఆ హార్డ్‌డిస్క్‌ను పొరపాటున చెత్తలో పారేశారు. హార్డ్‌డిస్క్ కోసం వెతుకుతున్న జేమ్స్.. భార్యను అడగ్గా.. తాపీగా విషయం చెప్పింది. దాంతో అతను హార్డ్‌డిస్క్ కోసం శోధన ప్రారంభించారు. తాము ఉండే ప్రాంతంలోని చెత్తను సౌత్‌వేల్స్‌లో కుప్పగా పోసినట్లు గుర్తించారు. అయితే.. న్యూపోర్ట్ సిటీ కౌన్సిల్ ఆ సైట్‌ను మూసివేస్తామని ఇటీవల ప్రకటించింది. దాంతో.. అక్కడ తన హార్డ్‌డిస్క్ కోసం వెతకడం కుదరదని గుర్తించిన జేమ్స్ కోర్టును ఆశ్రయించారు. చెత్తలో వెతకడం వల్ల ప్రజలపై దుష్ప్రభావం పడుతుందనే కారణంతో కోర్టు ఆ అభ్యర్థనను నిరాకరించింది. దాంతో జేమ్స్ ఇప్పుడు ఆ సైట్ మొత్తాన్ని కొంటానని అధికారులను సంప్రదించారు. అయితే.. జేమ్స్ ప్రయత్నం ఫలిస్తుందా? హార్డ్‌డిస్క్ దొరుకుతుందా? అనేది మిలియన్ బిట్‌కాయిన్ల ప్రశ్న..!

## హిందువులపై దాడులు నిజమే

» బంగ్లాదేశ్‌లో పరిస్థితిపై యూఎన్ నివేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి13: బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పతనమయ్యాక మహ్మద్ యూనుస్ మధ్యంతర ప్రభుత్వ హయాంలో హిందువులే లక్ష్యంగా పెద్ద ఎత్తున దాడులు జరిగినట్లు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంస్థ నివేదిక తెలిపింది. గత ఏడాది జూలై, ఆగస్ట్ నెలల్లో 200కుపైగా దాడులు జరిగాయని తెలిపింది. ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ కార్యకర్తలతో పాటు జమాత్ ఎ ఇస్లామీ మద్దతుదారులు ఠాకూర్ గావ్, దినాజ్‌పూర్ తదితర ప్రాంతాల్లో హిందువుల ఇళ్లు, దేవాలయాలు, కార్యాలయాలపై దాడులు నిర్వహించారని నివేదిక వెల్లడించింది. లాల్‌మోనిర్‌హట్ ప్రాంతం నుంచి భారత్-బంగ్లా సరిహద్దు వద్దకు 4వేల మంది చేరుకోగా.. బీఎస్ఎఫ్ జవాన్లు అనుమతించలేదని నివేదిక తెలిపింది.

## ఇద్దరు సహచరులను కాల్చి ఆత్మహత్య చేసుకున్న జవాను

» మణిపూర్ సీఆర్‌పీఎఫ్ క్యాంపులో దారుణం

ఇంఫాల్, ఫిబ్రవరి 13: ఇద్దరు సహచరులను హతమార్చి తానూ ఆత్మహత్య చేసుకున్న జవాను ఉదంతం గురువారం రాత్రి మణిపూర్‌లోని లాంఫెల్‌లో ఉన్న సీఆర్‌పీఎఫ్ క్యాంపులో చోటుచేసుకుంది. ఈ ఘటనలో మరో ఎనిమిది మంది జవాన్లు గాయపడ్డారు. రాత్రి 8.20 గంటలకు హవల్దారు సంజయ్‌కుమార్ తుపాకీతో కాల్పులు జరపడంతో ఓ ఎస్సై, కానిస్టేబుల్ మరణించారు. అనంతరం తుపాకీని తనవైపు తిప్పుకొని కాల్చుకున్నాడు. ఇందుకుగల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# లోక్‌సభ, రాజ్యసభ ముందుకు వక్ఫ్ బిల్లుపై జేపీసీ నివేదిక!

**అసమ్మతి నోట్‌ను తొలగించారంటూ విపక్షాల అభ్యంతరం**

» ఫేక్ రిపోర్టు అని కొట్టిపారేసిన ఖర్గే
» ఏదీ తొలగించలేదన్న రిజిజు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: సభ్యుల నిరసనలు, నినాదాలు, వాకౌట్లు, స్వల్ప వాయిదాల మధ్య వక్ఫ్ సవరణ బిల్లు-2024పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) నివేదిక గురువారం పార్లమెంటు ఉభయసభల ముందుకొచ్చింది. రాజ్యసభలో బీజేపీ సభ్యుడు మేధా విశ్రామ్ కులకర్ణి, లోకసభలో ఎంపీ, జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఛైర్‌పర్సన్ జగదాంబికా పాల్ నివేదికను ప్రవేశపెట్టారు. రాజ్యసభలో విపక్షనేత మల్లికార్జున్ ఖర్గే ఈ నివేదికను 'ఫేక్ రిపోర్టు' గా కొట్టిపారేశారు. విపక్ష ఎంపీలు జారీచేసిన అసమ్మతి నోట్‌ను నివేదిక నుంచి తొలగించారని, ఇది అప్రజాస్వామిక చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నివేదికను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి తిప్పి పంపాలని డిమాండ్ చేశారు. అయితే విపక్ష సభ్యుల ఆరోపణలను పార్లమెంటరీ, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు కొట్టిపారేశారు. నివేదిక నుంచి ఏదీ తొలగించలేదని, అన్ని వివరాలనూ సభ ముందు ఉంచామన్నారు. మంత్రులు భూపేందర్ యాదవ్, నిర్మలా సీతారామన్ కూడా విపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని, సభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కాగా అభ్యంతరాల నోట్‌ను తొలగించారంటూ విపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ ఎంపీ మేధా విశ్రామ్ కులకర్ణి సభలో నివేదికలోని ఐదో భాగానికి సంబంధించిన తప్పొప్పుల పట్టిక (కోరిజండమ్)ను ప్రవేశపెట్టారు. లోక్‌సభలో అమిత్ షా మాట్లాడుతూ అసమ్మతి నోట్‌తో కూడిన నివేదికను ప్రవేశపెట్టడంపై బీజేపీకి అభ్యంతరం లేదని వ్యాఖ్యానించారు. తొలి విడత బడ్జెట్ సమావేశాలకు ముగింపు పలుకుతూ ఉభయసభలు వాయిదాపడ్డాయి. రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 10నుంచి ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి.

### హిందూ, ముస్లింల మధ్య పోరుగా చూడొద్దు

ముస్లింల అభిప్రాయాలను వక్ఫ్‌ప్యానల్ పూర్తిగా విస్మరించిందని, వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదిస్తే, దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ) హెచ్చరించింది. వక్ఫ్ బిల్లుపై ముందుకు వెళ్లొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బిల్లుపై జేపీసీ నివేదికను ఉభయసభల్లో ప్రవేశపెట్టిన నేపథ్యంలో లా బోర్డు అధ్యక్షుడు ఖలీద్ సయిఫుల్లా రెహమానీ విలేకరులతో వక్ఫ్ సమస్యలనేవి హిందువులు, ముస్లిం మధ్య పోరు కాదని.. ఇది న్యాయం కోసం జరిగే పోరాటమని పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లును రూపకల్పనలో 'మతపరమైన వివక్ష' కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు.

## లోక్‌సభలో కొత్త ఆదాయ పన్ను బిల్లు

ఆదాయ పన్ను చట్టాన్ని సరళీకరిస్తూ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గురువారం లోక్‌సభలో కొత్త బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లును సెలక్ట్ కమిటీ పరిశీలనకు పంపాలని స్పీకర్ ఓం బిర్లాను అభ్యర్థించారు. అసలు బిల్లు ప్రవేశపెట్టడాన్నే విపక్షాలు వ్యతిరేకించాయి. అయితే, మూజువాణి ఓటుతోనే బిల్లు ప్రవేశపెట్టడానికి స్పీకర్ అనుమతి లభించింది. లోక్‌సభ సెలక్ట్ కమిటీ బిల్లును అధ్యయనం చేసి వచ్చే సమావేశాల తొలిరోజు తన నివేదికను సమర్పిస్తుంది. ప్రస్తుత చట్టంలో కన్నా కొత్త బిల్లులో ఎక్కువ సెక్షన్లు ఉన్నాయని కాంగ్రెస్ సభ్యులు మనీశ్ తివారీ, ప్రేమచంద్రన్ చేసిన వ్యాఖ్యలను నిర్మల ఖండించారు. ప్రస్తుత చట్టంలో 819 సెక్షన్లు ఉండగా.. కొత్త బిల్లులో కేవలం 536 సెక్షన్లు ఉన్నాయని గుర్తు చేశారు. కొత్త చట్టాన్ని 2026 ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తామన్నారు.

## బుల్లెట్ నడిపాడని చేతులు నరికారు

(మొదటి పేజీ తరువాయి)

చేతులూ నరికేశారు. తమిళనాడులోని శివగంగ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. అంటరానితనం నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు. ముగ్గురిని అరెస్టు చేశారు. శివగంగ జిల్లా మేల్‌పిడవూరు గ్రామానికి చెందిన దళితవర్గానికి చెందిన అయ్యాసామి, శివగంగలోని ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల అతడు తనకిష్టమైన బుల్లెట్ బండి కొన్నాడు. రోజూ దానిపై కాలేజీకి వెళ్తుండడం పట్ల గ్రామంలోని కొందరు అగ్రవర్ణాలు ఆగ్రహంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో అయ్యాసామి బుధవారం కళాశాలకు బుల్లెట్‌పై వెళ్తుండగా అతడిని ముగ్గురు అగ్రవర్ణాల యువకులు అడ్డుకున్నారు. 'కులం తక్కువోడివి..! నువ్వు మా ముందే బండెక్కుతావా?.. నీకు బుల్లెట్ కావాల్సివచ్చిందా?' అంటూ దాడి చేశారు. కత్తులతో ఆ యువకుడి రెండు చేతులూ నరికేశారు. చుట్టుపక్కల వారు అయ్యాస్వామిని మదురై రాజాజీ ఆస్పత్రికి తరలించారు. అతడి చేతులు అతికించేందుకు వైద్యులు శస్త్రచికిత్స చేపట్టారు. అయ్యాసావి ు కుటుంబ సభ్యులు ఆస్పత్రికి వెళ్లిన సమయంలో దాడిచేసిన దుండగులు అతడి ఇంట్లోకి వెళ్లి వస్తువులను ధ్వంసం చేశారు.

# సివిల్స్ దరఖాస్తు ప్రక్రియలో మార్పులు

» కొన్ని ఎంట్రీలను 'ఎడిట్' చేసుకొనే అవకాశం కల్పించిన యూపీఎస్సీ
» పేరు, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ మార్పునకు నో చాన్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: సివిల్ సర్వీసెస్ అభ్యర్థుల ఫిర్యాదుల నేపథ్యంలో ఈ ఏడాది ప్రిలిమ్స్ పరీక్ష ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో యూపీఎస్సీ పలు మార్పులు చేసింది. దరఖాస్తు సమయంలో సాంకేతిక లోపాలు ఎదురవుతున్నాయని అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈమేరకు నిర్ణయం తీసుకుంది. మార్పులకు సంబంధించి కమిషన్ అధికారిక నోటీస్ విడుదల చేసింది. వన్-టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్)లో కొన్ని ఎంట్రీలను 'ఎడిట్' చేసుకొనే అవకాశం కల్పించినట్లు తెలిపింది. సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష-2025 దరఖాస్తు గడువును ఈనెల 18 వరకు పొడిగించగా.. తుది దరఖాస్తు సమర్పణ తర్వాత ఏవైనా మార్పులు/సవరణలు ఉంటే 19 నుంచి 25వ తేదీ వరకు అవకాశం ఉంటుందని పేర్కొంది. దరఖాస్తు తుది సమర్పణ వరకు, ఆ తర్వాత మైనారిటీ స్థితి, 10 తరగతి రోల్ నంబర్ వంటి వాటిల్లో తప్పులు ఉంటే మార్చుకోవచ్చని యూపీఎస్సీ తెలిపింది. అయితే ఓటీఆర్ ప్రొఫైల్‌లోని పేరు, పుట్టినతేదీ, తల్లిదండ్రుల పేర్లు, మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడీ కాలమ్స్‌లో మార్పులకు అవకాశం ఉండదని పేర్కొంది. పేరు మార్చుకున్నా లేదా మెట్రిక్యులేషన్/ఉన్నత విద్య సర్టిఫికెట్‌లోని పేరులో దోషం ఉన్న సందర్భాల్లో గెజిట్ నోటిఫికేషన్ సమర్పించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి లేకుంటే.. ప్రిలిమ్స్ ఫలితాల తర్వాత ఆన్‌లైన్‌లో సమర్పించొచ్చని పేర్కొంది. అభ్యర్థి తన రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ లేదా ఈమెయిల్ ఐడీ యాక్సెస్ ను కోల్పోతే.. ఒకదాని ఆధారంగా మరో దాన్ని మార్చుకోవచ్చని తెలిపింది. రెండింటి యాక్సెస్ కోల్పోతే అవసరమైన మార్పుల కోసం కమిషన్‌కు అభ్యర్థన పెట్టుకోవాలని సూచించింది.

### 47 పోస్టులతో ఐఈఎస్ నోటిఫికేషన్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 47 పోస్టులతో ఇండియన్ ఎకనమిక్ సర్వీస్(ఐఈఎస్), ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్(ఐఎస్ఎస్) ఎగ్జామ్ 2025కి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 4వ తేదీ లోపు యూపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ upsc.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల వయస్సు 2025 ఆగస్టు 2 నాటికి 21 నుంచి 30 ఏళ్లలోపు వయస్సు ఉండాలి. పూర్తి వివరాలకు యూపీఎస్సీ నోటిఫికేషన్ చూడవచ్చు.

# వల్లభనేని వంశీ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

వల్లభనేని వంశీ పన్నిన పథకం తిరిగి ఆయన మెడకే చిక్కుకుంది. కిడ్నాప్, బెదిరింపులు, ఎస్సీ, ఎస్టీ కేసులో వంశీని గురువారం ఉదయం విజయవాడ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదు వాపస్ తీసుకునేలా తన సోదరుడు ముదునూరి సత్యవర్ధన్‌ను బెదిరించి, భయపెట్టారని... కిడ్నాప్ కూడా చేశారని కిరణ్ అనే యువకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. టీడీపీకి చెందిన బీసీ, మైనారిటీ, దళిత నాయకులు రమాదేవి, సురేశ్ బాబు, ఫణికుమార్, షేక్ జానీ ఇదే అంశంపై చేసిన ఫిర్యాదుపై ఇంకో కేసు పెట్టారు. ఈ రెండు కేసుల్లో పోలీసులు వల్లభనేని వంశీని ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు. ఆయన ప్రధాన అనుచరులు కొమ్మా కోట్లు, రామకృష్ణ, నీరజ్ తదితరులను నిందితులుగా చేర్చారు.



వైద్య పరీక్షల కోసం విజయవాడలోని ప్రభుత్వ ఆస్పత్రికి వల్లభనేని వంశీని తరలిస్తున్న పోలీసులు

బెదిరింపులు, కిడ్నాప్ కేసులో వంశీ అరెస్టు కోసం అదనపు డీసీపీ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విజయవాడ నుంచి బుధవారం రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లింది. వీరు గురువారం ఉదయం 6.30 గంటలకు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. గచ్చిబౌలి మైహోం భుజాలో నివసిస్తున్న వంశీని అరెస్టు చేయాల్సి ఉందని, తమకు ఎస్కార్ట్ ఇవ్వాలని కోరారు. దీంతో... రాయదుర్గం ఠాణా నుంచి ఒక ఎస్ఐతోపాటు మరో ఐదుగురు పోలీసులు విజయవాడ పోలీసులకు తోడుగా వచ్చారు. నేరుగా... మైహోమ్ భుజాలోని వంశీ ఫ్లాట్ వద్దకు చేరుకున్నారు. "సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించారనే ఆరోపణలతో మీపై పటమట పోలీసు స్టేషన్‌లో భారత న్యాయ సంహిత లోని సెక్షన్లు 140 (1), 308, 351(3), రెడ్‌విత్3(5)తో పాటు సెక్షన్ 3(2) ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదైంది. క్రైమ్ నంబర్ 86/2025 కేసులో మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం" అంటూ వంశీకి నోటీసు ఇచ్చారు. తర్వాత పోలీసులతో వంశీ కొద్దిసేపు వాదనకు దిగారు. ఆ తర్వాత పోలీసుల వెంట వచ్చేందుకు అంగీకరించారు. గురువారం ఉదయం 7 గంటలకల్లా వంశీ అరెస్టు ప్రక్రియ ముగిసింది. పటమట పోలీసులు ఉదయం 7.15 గంటలకు వంశీతోపాటు రోడ్డు మార్గంలో విజయవాడకు బయలుదేరారు. మధ్యాహ్నం 12.40 గంటలకు భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ వంశీని మరో వాహనంలోకి మార్చారు. వంశీని మధ్యాహ్నం 1.10 గంటలకు కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు.

### తెలియదు... తెలియదు...

కృష్ణలంక పోలీసు స్టేషన్‌లో వంశీని నలుగురు అధికారులు 8 గంటలపాటు సుదీర్ఘంగా విచారించారు. "సత్యవర్ధన్ జోలికి ఎందుకు వెళ్లారు? అతడిని ఎలా ట్రాప్ చేశారు? ఎవరెవరి సహకారం తీసుకున్నారు?"... అంటూ ప్రశ్నలు సంధించారు. వాటన్నింటికీ 'తెలియదు' అని ఆయన సమాధానం ఇచ్చినట్టుగా తెలుస్తోంది. అదే సమయంలో... మధ్యాహ్నం 2 గంటలకు వంశీ సతీమణి పంకజశ్రీ పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు. న్యాయవాదుల సమక్షంలో ఆమెకు వంశీతో కొద్దిసేపు మాట్లాడే అవకాశం కల్పించారు. అనంతరం రాత్రి 9.15 గంటలకు వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు ముగిసిన అనంతరం రాత్రి 10.15గంటల సమయంలో ఆయనను 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచారు. ఇదే కేసులో అరెస్టు చేసిన ఏ7, ఏ8 ఏలినేని శివరామకృష్ణ ప్రసాద్, నిమ్మ లక్ష్మీపతిలను కూడా కోర్టుకు తీసుకొచ్చారు. మరో నిందితుడు, వంశీ వ్యక్తిగత సహాయకుడు వీర్రాజు కోర్టుకు వచ్చి స్వయంగా లొంగిపోయారు. వంశీని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించాలని పోలీసులు, బెయిలు ఇవ్వాలని వంశీ తరపు న్యాయవాదులు కోర్టును కోరారు. వంశీ రిమాండ్‌పై అర్ధరాత్రి దాకా వాదనలు కొనసాగుతూనే ఉన్నాయి.

### కిరణ్ ఫిర్యాదులో ఏముందంటే...

సత్యవర్ధన్ సోదరుడు కిరణ్ ఈనెల 12వ తేదీన పటమట పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ఇది...

"నా తమ్ముడు సత్యవర్ధన్ 2022 అక్టోబరులో గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా చేరాడు. 2023 ఫిబ్రవరి 20వ తేదీన పార్టీ ఆఫీసుపై వైసీపీ నేతలు, కార్యకర్తలు దాడి చేశారు. ఆ సమయంలో సత్యవర్ధన్ అక్కడే విధుల్లో ఉన్నాడు. వైసీపీ కార్యకర్తలు నా తమ్ముడిని కూడా కులం పేరుతో దూషించారు. పార్టీ ఆఫీసుకు, అక్కడ ఉన్న వాహనాలకు నిప్పంటించారు. గన్నవరం పోలీసు స్టేషన్‌లో నా తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసిన కేసులో వల్లభనేని వంశీ, ఆయన అనుచరులు ముద్దాయిలుగా ఉన్నారు. ఈ కేసులో రాజీకి రావాలని, లేదంటే చంపేస్తామని అప్పటి నుంచే నా తమ్ముడిని నన్ను, నా తల్లిదండ్రులను కూడా బెదిరించారు. నా తమ్ముడికి ప్రాణభయం ఉండటంతో ఏడాదిన్నర కిందట అతడిని హైదరాబాద్‌లోని మా పిన్ని ఇంటికి పంపించాం. ఈనెల 7వ తేదీన నా తమ్ముడు కుటుంబ పనిమీద విజయవాడకు వచ్చాడు. 10వ తేదీన అతనికి ఎవరో వరుసగా ఫోన్లు చేశారు. 'భయంగా ఉంది... నాకు ఇంట్రెస్ట్ లేదు' అని అతను చెబుతూ వచ్చాడు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు సత్యవర్ధన్ ఇంటి నుంచి బయటికి వెళ్లి... తిరిగి రాలేదు. అతడి కోసం వెతుకుతుండగా... వంశీ అనుచరులైన కొమ్మా కోట్లు, భీమవరపు రామకృష్ణ, గంటా వీర్రాజు, మరికొందరు నా తమ్ముడిని బలవంతంగా కారులో తీసుకెళ్లినట్లు స్థానికంగా ఉండే ఫణి, జానీ చెప్పారు. ఆ రోజు మధ్యాహ్నం నా తమ్ముడిని కారులో కోర్టుకు తీసుకెళ్లి... గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనపై తెలుగుదేశం నేతలు బలవంతంగా తప్పుడు కేసు పెట్టించారని చెప్పించినట్లు తెలిసింది. ప్రాణభయంతోనే నా తమ్ముడు ఇలా చెప్పి ఉంటాడు. కోర్టులో తప్పుడు సాక్ష్యం చెప్పించి, చంపి వేయాలనే ఉద్దేశంతోనే సత్యవర్ధన్‌ను తీసుకెళ్లారని నా అనుమానం. వంశీ, కొమ్మా కోట్లు, భీమవరపు రామకృష్ణ, గంటా వీర్రాజు తదితరులపై చట్టపరమైన చర్యలు తీసుకుని... నా తమ్ముడిని రక్షించాలని కోరుతున్నాను."

## 'గన్నవరం' కేసులో నిందితులకు షాక్

- 36 మందికి ముందస్తు బెయిల్ నిరాకరణ
- ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పు

గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో నిందితులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టు తిరస్కరించింది. 36మంది నిందితులు దాఖలు చేసి ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టు న్యాయాధికారి హిమబిందు గురువారం తీర్పును వెలువరించారు. రిమాండ్‌లో ఉన్న వింతా ఆదినారాయణరెడ్డి, చిట్టిబొమ్మల కమలాకరరావు, గద్దె సుధీర్, పుట్టి శివకోటేశ్వరరావు, సంగుర్తి నాగదీప్, సంగుర్తి దుర్గారావు, కలపాల అబిరామ్‌లకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. అనారోగ్య కారణాల రీత్యా బయట ఉన్న మన్నే సుందరరావుకు ముందస్తు బెయిల్ ఇచ్చారు.

## మలుపు మీద మలుపు...

వైసీపీ అధికారంలో ఉండగా... 2023 ఫిబ్రవరిలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీ కార్యకర్తలు మూకదాడికి దిగారు. విధ్వంసం సృష్టించారు. వాహనాలు తగలబెట్టారు. ఈ కేసులో అప్పటి పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కూటమి సర్కారు వచ్చిన తర్వాత... పార్టీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు చర్యలు మొదలయ్యాయి. మొత్తం 88మందిపై కేసు పెట్టగా వంశీని ఏ71గా చేర్చారు. అయితే... ఈనెల 10వ తేదీన విషయం కీలక మలుపు తిరిగింది. 'నాకేం తెలియదు. ఆ కేసుతో నాకు సంబంధంలేదు. ఫిర్యాదు వాపసు తీసుకుంటున్నా' అంటూ సత్యవర్ధన్ నేరుగా కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ వాంగ్మూలాన్ని వీడియో రికార్డింగ్ చేసి పెన్‌డ్రైవ్‌లో న్యాయాధికారికి ఇచ్చాడు. ఈ పరిణామంతో అటు పోలీసులు, ఇటు టీడీపీ నేతలు కంగు తిన్నారు. అసలేం జరిగిందని ఆరా తీశారు. వల్లభనేని వంశీ అనుచరుడి కారులోనే సత్యవర్ధన్‌ను కోర్టుకు తరలించినట్లు గుర్తించారు. అదే సమయంలో ఆయన సోదరుడు కిరణ్ కూడా వంశీపై ఫిర్యాదు చేశారు.

## వంశీ నొటోరియస్ క్రిమినల్!

### చట్టం అంటే లెక్కేలేదు.. రిమాండ్ రిపోర్టులో పోలీసులు

"వల్లభనేని వంశీ నొటోరియస్ క్రిమినల్. ఆయనకు చాలా నేర చరిత్ర ఉంది. చట్టం, న్యాయం అంటే లెక్కే లేదు. ఆయనపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయి".. అని పోలీసులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. "గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనపై సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు వంశీ తదితరులపై కేసు నమోదైంది. ఫిర్యాదు వాపస్ తీసుకోవాల్సిందిగా అప్పటి నుంచే ఆయనపై ఒత్తిళ్లు వస్తున్నాయని సత్యవర్ధన్ సోదరుడు కిరణ్ స్పష్టం చేశారు. పెద్దవాళ్లతో ఎందుకు పెట్టుకుంటారు' అని వజ్ర కుమార్ అనే వ్యక్తి పరోక్షంగా హెచ్చరించారని... కొమ్మా కోటి, రామకృష్ణ, వీర్రాజు తదితరులు తన సోదరుడిని, తల్లిదండ్రులనూ బెదిరించారని కిరణ్ తెలిపారు. ఈనెల 10వ తేదీన తన సోదరుడిని బలవంతంగా కారులో తీసుకెళ్లారని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు మొదలుపెట్టాం. 13న ఏ1 వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేశాం. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఫిర్యాదుకు సంబంధించి పొట్టి రాము (ఏ9)ను కలవాల్సిందిగా వంశీ తనపై ఒత్తిడి తెచ్చారని సత్యవర్ధన్ వాంగ్మూలం ఇచ్చారు. "మాజీ ఎమ్మెల్యేగా, బాగా పలుకుబడి ఉన్న వ్యక్తిగా వంశీ ఏమైనా చేయగలరు. ఆయన ఆదేశాల మేరకు పొట్టి రాము నన్ను హనుమాన్ జంక్షన్‌కు తీసుకెళ్లారు. కేసు వాపసు తీసుకుంటున్నట్లు రాసిన వాంగ్మూలంపై బెదిరించి సంతకం చేయించారు." అని సత్యవర్ధన్ తెలిపారు. 10వ తేదీ అర్ధరాత్రి సత్యవర్ధన్‌ను హైదరాబాద్‌లోని మైహోం భుజాలో ఉన్న వల్లభనేని వంశీ వద్దకు తీసుకెళ్లారు. మేజిస్ట్రేట్‌కు ఇచ్చిన వాంగ్మూలానికి కట్టుబడి ఉండాలని మళ్లీ బెదిరించారు. తీవ్రంగా హింసించారు. తేడా వస్తే కుటుంబ సభ్యులనూ చంపేస్తామన్నారు. మరుసటి రోజున... వంశీ ఆదేశాల మేరకు నలుగురు నిందితులు సత్యవర్ధన్‌ను కారులో విశాఖ పట్నం తీసుకెళ్లారు. సత్యవర్ధన్ విశాఖలో ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లాం. దేవ దుర్గ శివ రామకృష్ణ, నిమ్మల లక్ష్మీపతి అనే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని... సత్యవర్ధన్‌ను రక్షించాం." అని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

## తెలంగాణలో బీసీలంతా కలిపి 56.33%

- త్వరలోనే సీఎం రేవంత్ నేతృత్వంలో 17 మంది ఎంపీలం ప్రధానిని కలుస్తాం
- ఢిల్లీలో మీడియాతో కాంగ్రెస్ ఎంపీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీసీలు మొత్తం 56.33 శాతం ఉన్నారని.. వీరిలో హిందువుల్లో 46.25 శాతముంటే ముస్లింలలో 10.08 శాతం ఉన్నారని కాంగ్రెస్ ఎంపీలు స్పష్టం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో తెలంగాణ ఎంపీల కన్వీనర్ మల్లు రవి నేతృత్వంలో ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, సురేశ్ షెట్కార్ మీడియాతో మాట్లాడారు. కులగణన ఎంతో శాస్త్రీయంగా జరిగిందని.. కాంగ్రెస్ సర్కారు 50 రోజుల పాటు సమగ్రంగా సర్వే చేసిందని వివరించారు. ఒకవేళ.. ఎవరైనా సర్వేలో పాల్గొనలేకపోతే మరోసారి అవకాశం కల్పించాలని నిర్ణయించినట్టు తెలిపారు. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో పాస్ చేస్తామన్నారు. పార్లమెంట్‌లో చట్టం చేయడానికి కృషి చేస్తామన్నారు. త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రానికి చెందిన 17 మంది ఎంపీలందరం ప్రధాని నరేంద్రమోదీని కలుస్తామని తెలిపారు. ఆ తర్వాత మీడియా అడిగిన పలు ప్రశ్నలకు మల్లు రవి సమాధానమిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సీఎం రేవంత్‌కు సమయం ఇవ్వడం లేదనడంలో వాస్తవం లేదన్నారు. ఆ ఇద్దరి మధ్య మంచి సత్సంబంధాలున్నాయని.. కావాలనే.. విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని చెప్పారు. బీసీ గణన చేస్తున్నారు సరే.. మరి బీసీ ముఖ్యమంత్రి ఎప్పుడు? అని అడిగిన ప్రశ్నకు.. బీసీకి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తులో బీసీ ముఖ్యమంత్రి కూడా వస్తే రావచ్చని తెలిపారు.

## టీడీపీలోకి ఆళ్లనాని

- కండువాకప్పి ఆహ్వానించిన చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని గురువారం టీడీపీలో చేరారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఆళ్ల నానికి టీడీపీ కండువా కప్పిన సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కె.పార్థసారథి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, సీనియర్ టీడీపీ నేత సుజయ్ కృష్ణ రంగారావు తదితరులు పాల్గొన్నారు. ఆళ్ల నాని మూడుసార్లు ఎమ్మెల్యేగా చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా చేశారు. ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న ఆయన మూడు నెలల క్రితమే వైసీపీకి రాజీనామా చేశారు.


**దక్షిణ మధ్య రైల్వే**

మమ్మల్ని అనుసరించండి X @SCRailwayindia. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

**No. Y/C. E-Auction/HYB/14/2024**
**తేది: 13.02.2025**

PUB0161

కమర్షియల్ ఎర్నింగ్ కాంట్రాక్టుల కొరకు హైదరాబాద్ డివిజన్ ఇ-వేలం అమలు చేసింది. ఇ-వేలం షెడ్యూలు దిగువ పొందుపరచబడినది:

| క్ర. సం. | కేటగిరీ | కేటలాగ్ సం. | వివరాలు | వేలం తేది | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | పార్సిల్ | HYB-Parcels-08 | Train No. 1) 17652 (FSLR-1) 2) 17653 (FSLR-1) 3)16353 (FSLR-1, FSLR-2 & RSLR-1) 4) 22715 (FSLR-1) 5)17028 (FSLR-1 & FSLR-2) | 28.02.25 | 15.00 | 16.40 |
| 2 | Advertising Advt-HYb-SFX-OH-124-25-1 (అడ్వర్టైజింగ్ అవుట్ ఆఫ్ హోమ్) | HYB-ADVT-33 | సఫిల్‌గూడ, దయానంద్ నగర్ & రామకృష్ణాపురం వద్ద అవుట్ ఆఫ్ హోమ్ కేటగిరీ క్రింద ప్రకటన హక్కులు | 28.02.25 | 11.00 | 11.30 |
| 3 | Advertising Advt-HYb-TMX-OSN-123-25-1 (అడ్వర్టైజింగ్-ఆన్ స్టేషన్) | HYB-ADVT-33 | తిమ్మాపూర్, షాద్‌నగర్ & జడ్చర్ల రైల్వే స్టేషన్ వద్ద ప్రకటన హక్కులు | 28.02.25 | 11.10 | 11.40 |

A0207 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్


# కోళ్లకు మరణశాసనం!

## వ్యాక్సిన్ లేని వైరస్ బర్డ్ ఫ్లూ.. వలస పక్షులతోనే వ్యాధి వ్యాప్తి

- ఇది మనుషులకు సోకదు
- జీవ భద్రతా చర్యలతో నివారణ
- పశువైద్య నిపుణుల సూచన
- గోదావరి జిల్లాల్లో వ్యాప్తిపై ఆందోళన
- అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం
- నియంత్రణకు కఠిన చర్యలు

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)



బర్డ్ ఫ్లూ.. వైరస్ కోళ్లు, బాతుల పాలిట మరణశాసనంగా మారింది. ఇది వలస పక్షుల నుంచి కోళ్లు, బాతులకు మాత్రమే సోకుతుందని పశువైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది ఆస్ట్రేలియా నుంచి వలస పక్షులు కొల్లేరు, సిలికాన్ సరస్సులతో పాటు ఇతర జలాశయాలకు ఎక్కువగా వచ్చాయి. కానీ.. ఆ పక్షుల్లో ఈ వ్యాధి కనబడదు. దీనివల్ల వలస పక్షులు, కొంగలు చనిపోవు. కేవలం క్యారియర్లుగానే ఉంటాయి. అవి విసర్జించే రెట్టల ద్వారా వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. వాటి ముక్కు నుంచి వచ్చే ద్రవం నీటిలో చుక్క పడినా వైరస్ ప్రభావం చూపుతుంది. సాధారణంగా శీతాకాలంలో బర్డ్‌ఫ్లూ వైరస్ ఉనికిలో ఉంటుంది. ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ అంతరిస్తుంది. సహజంగా జలాశయాల వద్ద వలస పక్షులతో పాటు దేశీయ కొంగలు కూడా సంచరిస్తాయి. ఆ కొంగలు కోళ్ల ఫారాల వద్దకి రావడం వల్ల వైరస్ అంతర బదిలీ అవుతుందని పశు వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుత సీజన్‌లో సహజంగా కోళ్ల మరణాలు 3.5 శాతంగా ఉంటుంది. మరణాలు సహజమే కానీ.. కోళ్లు అత్యధికంగా మృతి చెందితే దానికి వైరస్‌లే కారణం. ప్రస్తుతం కోళ్ల మరణాలకు కారణమైన బర్డ్‌ఫ్లూ నివారణకు ప్రత్యేకంగా వ్యాక్సిన్ లేదని పశు సంవర్థక శాఖ తెలిపింది. కోళ్ల ఫారాల వద్ద పరిశుభ్రతతోపాటు ఇతర జీవ భద్రతా ప్రమాణాలు పాటించడమే దీనికి నివారణ అని పేర్కొంది.

### ఈ వైరస్ మనుషులకు సోకదు..

బర్డ్‌ఫ్లూ కారణంగా ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు, తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారంలో 5.42 లక్షల కోళ్లు మృతి చెందాయి. పక్షి జాతుల్లో వచ్చే వైరస్‌లను నిర్ధారించే ప్రయోగశాల నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్ మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లోనే ఉంది. గోదావరి జిల్లాల్లో చనిపోయిన కోళ్ల నమూనాలను ఈ ల్యాబ్‌కే పంపగా.. బర్డ్‌ఫ్లూగా నిర్ధారణ అయింది. దీని శాస్త్రీయ నామం ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా (హెచ్5ఎన్1). కాగా, పశ్చిమగోదావరి జిల్లాలో ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకినట్లు రాష్ట్రంలో ప్రచారం జరుగుతోంది. పశుసంవర్థక శాఖ అధికారులు మాత్రం దీన్ని కొట్టిపారేశారు. భోపాల్‌లోని ల్యాబ్‌కు మాత్రమే ఈ వ్యాధిని నిర్ధారించే అధికారం ఉందని చెప్పారు. ఈ వైరస్ కోళ్ల నుంచి మనుషులకు వచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. కాగా, బర్డ్‌ఫ్లూ నియంత్రణకు రాష్ట్రవ్యాప్తంగా 721 ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ (ఆర్ఆర్‌టీ)లు ఏర్పాటు చేశామని, దీనిపై ఆందోళన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

## బర్డ్‌ఫ్లూపై అసత్య ప్రచారం వద్దు

- తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ కార్యదర్శి పాతూరి

షాద్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కోళ్లకు బర్డ్‌ఫ్లూ వచ్చిందని ప్రజలు భయపడొద్దని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసి జనాన్ని భయపెట్టవద్దని తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పాతూరి వెంకటరావు కోరారు. గురువారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. ఏపీలోని తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని కొన్ని పౌల్ట్రీ ఫారాల్లో కోళ్లకు బర్డ్‌ఫ్లూ వచ్చిందని, దాని ప్రభావంతో తెలంగాణలోని సత్తుపల్లి, బాన్సువాడ ప్రాంతాల్లో లక్షణాలు కనిపించాయని తెలిపారు. కోళ్లకు ముందస్తు వ్యాక్సిన్ ఇచ్చిన ఏ ఒక్క ప్రాంతంలో బర్డ్‌ఫ్లూ వైరస్ రాలేదన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రాంతంలో బర్డ్‌ఫ్లూ రాలేదని.. ప్రజలు, పౌల్ట్రీ రైతులు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. కోళ్లకు వచ్చే బర్డ్‌ఫ్లూ మనుషులకు రాదని తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ వైరస్ ఎక్కడ లేదని తెలిపారు.



### కాళేశ్వరం బ్యారేజీల వైఫల్యానికి

## డిజైన్ లోపాలే ప్రధాన కారణం!

- ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ నివేదిక
- జలశక్తి శాఖ, ఎన్డీఎస్ఏకు అందజేత

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల సీపేజీలకు డిజైన్ లోపాలే ప్రధాన కారణమని జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ తేల్చింది. వాటితో పాటు 'కార్యకలాపాలు, నిర్వహణ (ఓఅండ్ఎం)' లోపాలు కూడా కారణమని గుర్తించింది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖకు, ఎన్డీఎస్ఏ చైర్మన్‌కు నివేదిక అందించింది. బ్యారేజీల నిర్మాణ ప్రదేశాల్లో జియో ఫిజికల్, జియో టెక్నికల్ పరీక్షలు సరిగ్గా చేయలేదని, పరీక్షలు చేయడానికి ముందే డిజైన్లు/డ్రాయింగ్‌లు సిద్ధం చేశారని గుర్తించింది. డిజైన్‌కు తగ్గట్లుగా నిర్మాణం చేయకపోవడం, క్వాలిటీ కంట్రోల్‌తో పాటు ఓఅండ్ఎం లోపాలూ కారణమని గుర్తు చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ, మరమ్మతులు చేపట్టడానికి వీలుగా వాటి నిర్మాణం, లోపాలపై అధ్యయనం చేయాలని కోరుతూ గతేడాది ఫిబ్రవరి 13న ఎన్డీఎస్ఏ చైర్మన్‌కు లేఖ రాయగా.. మార్చి 2న కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ జె.చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో ఆరుగురు నిపుణులతో ఎన్డీఎస్ఏ కమిటీ వేసింది. సుదీర్ఘ ఉత్తరప్రత్యుత్తరాల అనంతరం నివేదికకు తుదిరూపు అందించి, నిపుణుల కమిటీ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఎన్డీఎస్ఏ చైర్మన్‌కు అందించింది. ఈ నివేదిక కోసం కూడా కాళేశ్వరం విచారణ కమిషన్ ఎదురు చూస్తోంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు 2019లో పూర్తికాగా.. ఆ ఏడాది నవంబరులో వరదల అనంతరం గేట్లు మూయడంతో సిమెంట్ కాంక్రీట్ బ్లాకులు చెల్లాచెదురయ్యాయని, అప్రాన్లు దెబ్బతిన్నాయని, మేడిగడ్డలో ఐదేళ్లపాటు ఓఅండ్ఎం పనులు జరగలేదని కమిటీ తేల్చింది. మేడిగడ్డ కుంగుబాటుకు ఇది కూడా కారణమని పేర్కొంది. అన్నారం, సుందిళ్లలో కూడా డిజైన్లతో పాటు నిర్వహణ పనులు సరిగ్గా చేయలేదని తేల్చింది. కాగా, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్ల నిర్వహణలో స్టాండింగ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ పాటించలేదని నిపుణుల కమిటీ గుర్తు చేసింది.

పేదలకు అందించే ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వ్యతిరేక భావన వ్యక్తపరచడం దురదృష్టకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పీఎస్ బోస్ అన్నారు. ఉచితాల మూలంగా పేదవారు సోమరిపోతులు అవుతున్నారని, వ్యవసాయ పనులతోపాటు ఇతర పనులకు రావడం లేదని అనటం బాధాకరమని పేర్కొన్నారు. పేదల ఉచితాలపై వ్యతిరేక భావన పెరిగితే సామాజిక విప్లవం రాక తప్పదని బోస్ హెచ్చరించారు.

- హైదరాబాద్


**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నం:6
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన
సంక్షిప్త టెండరు NIT No. 36/EE-6/CRZ/GHMC/2024-25, తేది:12.02.2025
పని స్వభావం: సిసి రోడ్లు, జిమ్ పరికరాలు & నిర్వహణ పనులు సరఫరా. అంచనా మొత్తం: 67.70 లక్షలు, బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/ఆఖరి తేది & సమయం:- డౌన్‌లోడ్ ప్రారంభ తేది:14.02.2025న సా.04.00 గం.లకు. బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది:18.02.2025న మ.02.00 గం.లకు అధికారి పేరు మరియు చిరునామా, సెల్ నం: శ్రీ ఎమ్ బీరప్పింగ్, EE, డివిజన్-6, CRZ, GHMC, హైదరాబాద్, ఫోన్ నం:9154960551, తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in వద్ద చూడగలరు. గమనిక: టెండరు ప్రకటన తేది తరువాత 1% బయానాను పొందగలరు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నం.6, చార్మినార్ జోన్, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
DIPR RO NO.10233-PP/CL/ADVT/1/2024-25, తేది:13.02.2025

**మేడ్చల్ పురపాలక సంఘ కార్యాలయం**
**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా**
ఇ.నం. 2-244, హౌజింగ్ బోర్డ్ కాలనీ, మేడ్చల్, ఇమెయిల్: mcmedchal@gmail.com
ప్రకటన - కోరబడిన షెడ్యూలు దిగువ ఇవ్వబడినది
NIT No. E1/15th NIT/MCM/2024-25, తేది: 12.02.2025. వివరణ: మేడ్చల్ పురపాలక సంఘంలో కొన్ని నిర్వహణా పనులు చేపట్టుట. అంచనామొత్తం: రూ. 127.50 లక్షలు. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/ఆఖరి తేది & సమయం:- డౌన్‌లోడ్ ప్రారంభ తేది : 15.02.2025న మ.02.30 గం.లకు. బిడ్లు/రేట్లు స్వీకరణకు ఆఖరి తేది & సమయం: 24.02.2025న మ.02.30 గం.లకు. పేరు & కార్యాలయ చిరునామా, ఫోన్.నం.: జి.విజయ లక్ష్మి, Dy.EE. ఫోన్.నం. 6301912039. గమనిక తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం అనగా https://tender.telangana.gov.in లేదా మేడ్చల్ పురపాలక సంఘ కార్యాలయంను సంప్రదించండి.
సం/- కమిషనర్, మేడ్చల్ పురపాలక సంఘం
DIPR RO.No.10218-PP/CL/ADVT/2024-25, Dt: 13.02.2025

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
54-15-1, Venkateswara Nagar, Near Yalamanchili Complex, Sonovision Building, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008. CIN Number: U93000AP2015SGC105535
NIT No. 211/ADCL/IPD/2025 Dated: 13-02-2025
Request for Proposal for WORLD BANK and ADB financed **Amaravati Capital City Development Program** related to Appointment of Consultant for Preparation of Detailed **Project Report (DPR)** for Flood Mitigation Works outside Amaravati Capital City (Phase 2), Andhra Pradesh. The RFP can be downloaded on AP e-procurement portal from **14.02.2025 to 10.03.2025 up to 15.30 Hrs.** The due date for submission of the Bid is **10.03.2025 up to 16.00 Hrs**, Technical Bid opening is on **10.03.2025 @16.30 Hrs.**
For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.adcl.in**
Sd/- Chairperson and Managing Director, ADCL, Vijayawada

**దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్**
**ఆపరేషన్ డివిజన్: మహబూబ్‌నగర్**
టెండరు ప్రకటన
టెండరు ప్రకటన సం.06/2024-25. మహబూబ్‌నగర్, ఆపరేషన్ డివిజన్‌లో వివిధ విద్యుత్ పనులను నిర్వహిస్తున్న అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. జారీకి చివరి తేది: 20.02.2025న 17.00 గం.ల వరకు. దాఖలుకు చివరి తేది: 21.02.2025న 16.00 గం.ల వరకు. మొత్తం సమాచారాన్ని వెబ్‌సైట్ www.tgsouthernpower.org నుండి పొందవచ్చు. ఫ్యాక్స్ నం.: 08542-272798, ఫోన్ నం.:08542-272924, 273138
సం/- డివిజనల్ ఇంజనీర్ ఎలక్ట్రికల్, ఆపరేషన్: మహబూబ్‌నగర్.
DIPR RO No.10227-PP/CL/ADVT/1/2024-25, Dt.13.02.2025

**TAMILNADU NEWSPRINT AND PAPERS LIMITED**
Mondipatti, Manapparai Tk, Trichy Dist. - - 621 306
Phone: 04324-277001. (10 Lines). Email: purchase.wood@tnpl.co.in
NOTICE INVITING TENDER

| Tender No. | Description of work | Due date |
|---|---|---|
| 242523 003863 | Procurement of Debarked Eucalyptus pulpwood from open market sources of Andhra Pradesh to TNPL Unit - II at Mondipatti. | 27.02.2025 |

Corrigendum if any will be issued in TNPL Website only. Detailed Terms & conditions, tender fee, EMD etc., are available in the tender document which can be downloaded from website : www.tnpl.com
DIPR/557/Tender/2025 *TNPL - Maker of bagasse based eco-friendly Paper*

**నార్సింగి పురపాలక సంఘ కార్యాలయం**
రంగారెడ్డి జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణ (EOI)
E1/MCN/ENGG/14/2025 తేది: 13.02.2025
దిగువ పనుల కొరకు వ్యక్తిగత కన్సల్టెంట్లు/ఏజెన్సీలు/సంస్థల నుండి ప్రతిపాదనల కొరకు ఆసక్తి వ్యక్తీకరణను నార్సింగి పురపాలక సంఘం వారు కోరుతున్నారు. 1) పారిశుద్ధ్య (GFC) కార్యక్రమాల యొక్క ఏర్పాట్లు. ఆసక్తి కలిగిన పార్టీలు టెండరు ప్రతిపాదన కొరకు అర్హత పొందుటకు విడి ఎన్వలప్‌లలో 1. కవరింగ్ లెటర్, 2. పాన్ కార్డ్, జీఎస్టీని దాఖలు చేయవలెను. కన్సల్టెంట్లు/సంస్థలు 19.02.2025న లేదా అలోగా ఉ.11.00 గం.లకు మునిసిపల్ కమిషనర్, నార్సింగి పురపాలక సంఘం పేరున తీసిన DD రూపంలో విడిగా ప్రతి పనికి రూ.10000/- (పది వేల రూపాయలు మాత్రమే) బయానాతో పాటు సంబంధిత అనుభవం గల డాక్యుమెంట్లు మరియు అన్ని ఇతర డాక్యుమెంట్లు దాఖలు చేయవలసి ఉంటుంది. అవి అదే రోజు ఉ.11.30 గం.లకు తెరవబడతాయి.
నిర్దేశిత నిబంధనలు & ఆర్థిక బిడ్ నమూనా వివరాలు అభ్యర్థనపై ఆసక్తి గల పార్టీలకు ఇవ్వబడతాయి. తదుపరి వివరాలకు ఇంజనీరింగ్ శాఖను లేదా 7995007425ను కార్యాలయ పనివేళల్లో సంప్రదించగలరు.
ప్రదేశం: నార్సింగి సం/- కమిషనర్, నార్సింగి పురపాలక సంఘం
DIPR RO.No 10205-PP/CL/ADVT/1/2024-25 తేది.13.02.2025

GOVERNMENT OF ANDHRA PRADESH
**MA & UD DEPARTMENT**
**Swachha Andhra Corporation**
**E-PROCUREMENT TENDER NOTICE**
NIT No.03/SAC/SBM (U)/CE/SWM/2024-25 and NIT No.04/SAC/CE/SWM/MRF/Kandukur/2024-25, Dated: 14.02.2025. (2 Works)
**Name of Work** : Legacy Waste Land Reclamation through Bioremediation and Bio-mining in Kandukur Municipality and Material Recovery Facility at Compost Yard including Operation and Maintenance for 10 years in Kandukur Municipalilty in the State of Andhra Pradesh.
The bid can be downloaded on **www.apeprocurement.gov.in** portal from 19-02-2025, 04.00 PM to 28-02-2025, 5:00 PM. and due date of submission of Bid is on 28-02-2025 up to 5.00 PM. Tender opening on 28-02-2025 at 5.30 PM.
Sd/- Managing Director, SAC, Vijayawada
DIPR RO No.3529PP/CL/ADVT/1/1/2021-22, Dt. 13/02/2025

**International Institute for Population Sciences**
(Deemed-to-be-University)
Govandi Station Road, Deonar, Mumbai – 400 088.
**Walk-in Interview – Mapper, Lister, Field Investigator and Field Supervisor**
Applications are invited for Walk-in Interview for **Mappers (male – 4nos) and Listers (female – 4nos), Field Investigator (female - 8nos) and Field Supervisor (2nos)** in SAHELI Project. Interviews will be conducted during 17-18 February in TGIRD, Hyderabad. For essential qualification, salary and venue details, please visit https://www.iipsindia.ac.in or contact SAHELI@iipsindia.ac.in.
NO TA/DA will be paid for attending the interview
**Assistant Registrar (Admin)**
**IIPS, Mumbai**

अखिल भारतीय आयुर्विज्ञान संस्थान, बीबीनगर
**ALL INDIA INSTITUTE OF MEDICAL SCIENCES, BIBINAGAR**
हैदराबाद मेट्रोपोलिटन क्षेत्र (एच एम आर), तेलंगाना – 508126, भारत
Hyderabad Metropolitan Region (HMR), Telangana-508126, India
File No. AIIMS/BBN/EXAMCELL/SR/2025/3020 Date : 13.02.2025
**RECRUITMENT NOTICE**
All India Institute of Medical Sciences, Bibinagar, Hyderabad, invites applications from Indian citizens for the following posts of Senior Residents (Non –Academic) under Govt. of India, Residency Scheme, 1992 for a Tenure Period of 03 years.

| RECRUITMENT OF SENIOR RESIDENTS (NON-ACADEMIC)-2025 | |
|---|---|
| Senior Residents (Level - 11) | 75(UR-13,OBC-30, SC-20,ST-09,EWS-03) |

**NOTE:** For further details of advertisement including educational qualifications, age, experience, other eligibility criteria etc., please visit Institute's website i.e., http://www.aiimsbibinagar.edu.in.
Sd/-
Dean (Examination), AIIMS, Bibinagar, Hyderabad

**KENDRIYA VIDYALAYA SIRCILLA (T.S)**
**WALK-IN INTERVIEW FOR THE PART TIME CONTRACTUAL TEACHERS FOR THE ACADEMIC SESSION 2025-26.**
Walk-in-Interview for Preparing a Panel of Part Time Contractual Teachers/Staff on purely temporary basis to work in Kendriya Vidyalaya Sircilla for the Academic Session 2025-2026 will be conducted as per details given below: -

| S.NO | POST | DATE OF INTERVIEW | VENUE |
|---|---|---|---|
| 1 | PRIMARY TEACHER (PRT) | 17.02.2025 Document submission and certification | C/O MPP SCHOOL, KENDRIYA VIDYALAYA SIRCILLA, SUBHASH NAGAR, RAJANNA SIRCILLA -505301 |
| 2 | TGT (ENGLISH, SANSKRIT,) SST, HINDI, SCIENCE) | | |
| 3 | COMPUTER INSTRUCTOR | | |
| | | 19.02.2025 Interview | DistrictCollectorate Office, Rajanna Sircilla |

For TGTs Degree in the subject applied for with 50% marks & B.Ed. from a recognised university mandatory.
For PRTS +2 / Senior Secondary with 02-year Diploma in Elementary Education.
For Computer Instructor B. Tech (Computer Science/IT)/ B.E./ M.Sc.(C.S)/ MCA/ B.Sc.(CS)
Certificate submission and verification will be done in Kendriya Vidyalaya Sircilla on 17.02.2025.
Interview of the shortlisted candidates will be done at Collectorate Office on 19.02.2025 (9:30am).
Eligible Candidates may walk in with their Application and one set of Xerox copies & Originals of all qualifications by 9.00 am on the day of Interview.
*CTET is compulsory for teaching post.
*For more details like Eligibility, Application Form etc.
please visit our website: https://sircilla.kvs.ac.in
PRINCIPAL
KV SIRCILLA

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

# ఇదేనా న్యాయం?

ఒకరి మరణానికి మరొకరి చర్యలు కారణమైనట్టుగా రుజువైతే చాలు, భారతదేశ చట్టాల ప్రకారం సదరు వ్యక్తికి పదేళ్ళనుంచి యావజ్జీవం వరకూ శిక్షపడుతుంది. కేసు తీవ్రత, ఇమిడివున్న హింస ఇత్యాదివి న్యాయమూర్తుల మనసును తాకితే శిక్షల స్థాయిలో తేడాలుంటాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్ హైకోర్టు న్యాయమూర్తి ఒక భయానకమైన కేసులో చెప్పిన తీర్పు ఆగ్రహాశ్చర్యాలను కలిగించింది, తీవ్ర చర్చకు దారితీసింది. భార్య నిరాకరిస్తున్నా అసహజ శృంగారం చేసి అంతిమంగా ఆమె చావుకు కారకుడైన ఓ నలభైయేళ్ళ వ్యక్తిని జస్టిస్ నరేంద్రకుమార్ వ్యాస్ నిర్దోషిగా ప్రకటించి, జైలు నుంచి వదిలేయాల్సిందిగా ఆదేశించారు. తన చావుకు భర్త కారకుడని, తాను తిరస్కరిస్తున్నా అతడు అసహజమైన రీతుల్లో అఘాయిత్యానికి పాల్పడ్డాడని మేజిస్ట్రేట్ సమక్షంలో భార్య ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా, ఇప్పటికే జగదల్‌పూర్ అదనపు సెషన్స్ న్యాయమూర్తి అతడికి పదేళ్ళ కఠిన కారాగార శిక్ష విధించింది. ఆ తీర్పును ఇప్పుడు రద్దుచేస్తూ, భార్య వయసు పదిహేనేళ్ళు దాటినపక్షంలో, 'సమ్మతి' అన్నమాటకు విలువే ఉండదని న్యాయమూర్తి అన్నారు. వైవాహిక బంధంలో అత్యాచారాలు, అఘాయిత్యాలు అన్న మాటలకు ఈ దేశచట్టాలు తావివ్వవు కనుక, 'మారిటల్ రేప్'కు పాల్పడినందుకు మగవాడిని అరెస్టుచేయడానికి ఇక్కడ వీల్లేదు కనుక దిగువకోర్టు శోధించి విధించిన సెక్షన్లన్నింటినీ హైకోర్టు న్యాయమూర్తి పక్కకు నెట్టి సదరు భర్తను నిర్దోషి అని తేల్చేశారు. ఐపీసీ సెక్షన్ 375లో భర్తలకు దఖలుపడిన మినహాయింపుల కారణంగా, అత్యాచారం, అసహజ శృంగారం, దోషపూరిత నరహత్య ఇత్యాదివన్నీ ఈ కేసులో కొరగాకుండా పోయాయి. అన్యాయమైన చట్టాలున్నప్పుడు తీర్పులు కూడా అన్యాయంగానే ఉంటాయి. కానీ, ఈ కేసులో దిగువకోర్టులో బాధితురాలికి దక్కిన ఆ కాస్త మరణానంతర న్యాయం కూడా పెద్దకోర్టులో లభించకపోవడం విషాదం.

ఆమె మరణానికీ, వాంగ్మూలానికీ విలువే లేకపోయింది. 2013లో ఐపీసీ సెక్షన్ 375కు చేసిన సవరణ కారణంగా వైవాహిక బంధంలో భార్య అనుమతి, సమ్మతికి తావు లేకపోయింది. భర్తచేసే లైంగికచర్య ఎటువంటిదైనా అత్యాచారం కాకుండా పోయింది. అఘాయిత్యాలకు కూడా అధికారిక అనుమతి దక్కింది. నిర్దిష్ట వయోపరిమితి దాటితే చాలు, ఆమె అభీష్టంతో నిమిత్తం లేకుండా శృంగారానికి తెగబడవచ్చు. అతడి అసహజ శృంగారం కారణంగానే ఆమె శరీర అంతర్భాగాలు ఛిద్రమై మరణించిందని పోస్టుమార్టమ్ నివేదిక నిర్ధారించింది. వైవాహిక బంధంలో అత్యాచారం అన్నదానికి గుర్తింపు లేనందున, ఆమె ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా శృంగారం చేయడానికే కాదు, అసహజరీతిలో వ్యవహరించి ప్రాణాలనే ప్రమాదంలో పడవేయవచ్చునని ఈ తీర్పు చెబుతోంది. వైవాహిక స్థితితో నిమిత్తం లేకుండా ప్రతీ వ్యక్తి హక్కునూ, గౌరవాన్ని పరిరక్షించాల్సిన చట్టాలు కేవలం పెళ్ళయిన కారణంగా సమ్మతికి స్థానం లేకుండా చేసి, మరొకరికి బలిపెట్టే రీతిలో తయారుకావడం సరికాదు.

ఎనిమిదేళ్ళనాటి ఈ కేసు భారత న్యాయసంహితలోనూ పకడ్బందీగా కొనసాగుతున్న నిబంధలను సరిదిద్దుకోవాల్సిన కర్తవ్యాన్ని గుర్తుచేస్తోంది. కేవలం వివాహం అయిన కారణంగా ఆమె మరణానికి కారకుడైన వ్యక్తికి సెక్షన్ 304, 376, 377 వంటివి వర్తించకుండాపోవడం, భార్య మరణ వాంగ్మూలానికీ, పోస్టుమార్టమ్ నివేదికకూ వీసమెత్తు విలువలేకపోవడం, ఆమె మరణానికి కారకుడైనప్పటికీ భర్త అయినందున చట్టం అతడిని వదిలెయ్యడం సరికాదు.

వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించలేమనీ, ఇది చట్టబద్ధమైన అంశాన్ని మించిన సామాజిక సమస్య అని కేంద్రం వాదిస్తోంది. వివాహం చేసుకున్నంత మాత్రాన సమ్మతి తొలగిపోయినట్లు కాదనీ, దానిని రక్షించే నిబంధనలున్నాయని మరోపక్క హామీ ఇస్తోంది. కానీ, ఈ తీర్పు అనంతరం అనేక కొత్త ప్రశ్నలు, సవాళ్ళు తలెత్తాయి. సుప్రీంకోర్టు తక్షణ జోక్యంతో ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ఆదేశాలను నిలువరించి, సమాజానికి తప్పుడు సందేశాలు పోకుండా జాగ్రత్తపడాలి. ఆమోదం లేని శృంగారానికీ, పెళ్ళి ముసుగులో జరిగే అఘాయిత్యాలకు ఎటువంటి రక్షణలూ దక్కకుండా దేశ సర్వోన్నత న్యాయస్థానం, కేంద్రప్రభుత్వం కలసికట్టుగా కృషిచేయాలి.

# 'లీగల్ సపోర్ట్ సెల్' నిబంధనలు పునః పరిశీలించాలి

రాష్ట్రంలో భూ చట్టాలలో సవరణలకు సంబంధించిన డ్రాఫ్ట్ అమెండ్‌మెంట్స్ రూపకల్పనకు, ఫిర్యాదులు పరిష్కరించి మెరుగైన ప్రమాణాలు సూచించడానికి, కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న డిఐఎల్ఆర్ఎంపి ద్వారా భూ రికార్డుల కంప్యూటరీకరణను అధ్యయనం చేయడానికి, అలాగే సిసిఎల్ఏ ఆదేశాల మేరకు ఇతర పనులు చేయడానికి ఒక లీగల్ సపోర్ట్ సెల్‌ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 29న జీవో 8 జారీ చేసింది. ముగ్గురు సభ్యులతో పనిచేసే ఈ బృందంలో చీఫ్ అడ్వైజర్‌కు లా డిగ్రీతో పాటు భూ చట్టాల మీద, సమస్యలపైన సుమారు 20 సంవత్సరాల అనుభవం ఉండాలి. దేశ, విదేశాల్లోని భూ సంబంధాల విషయమై అవగాహన కలిగివుండాలి. అలాగే సలహాదారులకు కూడా లా డిగ్రీతో పాటు భూసంబంధ విషయాలు, సమస్యలపై 10 సంవత్సరాల అనుభవం ఉండాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

18 రాష్ట్రాల భూ చట్టాలను అధ్యయనం చేసి, ఇటీవల 'భూభారతి' చట్టాన్ని రూపకల్పన చేసిన న్యాయనిపుణుడిని దృష్టిలో ఉంచుకొని ప్రధాన సలహాదారుకు ఈ నిబంధనలను రూపొందించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అయితే ఆ న్యాయ నిపుణుడికి చట్టాల పట్ల అవగాహన ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పనిచేసిన అనుభవం మాత్రం అనుమానాస్పదమే. గతంలో రాష్ట్ర రెవెన్యూ విభాగంలో క్షేత్రస్థాయిలో పనిచేసి, అన్ని భూ చట్టాల పట్ల అపార అవగాహన, అనుభవం ఉండి, పదవీ విరమణ పొందిన అనేక మంది అధికారులకు లా డిగ్రీ లేకపోవడంతో వారు సలహాదారు పదవులకు ఎంపికయ్యే అవకాశం లేదు. అలాగే గతంలో ఏర్పాటు చేసిన ధరణి అధ్యయన కమిటీలో క్షేత్రస్థాయిలో పనిచేసిన అపార అనుభవం గల రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని, రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను మెంబర్లుగా తీసుకున్నప్పటికీ వారు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోలేదన్న వార్తలు వస్తున్నాయి. కేవలం ఒక న్యాయనిపుణుడైన వ్యక్తి 'భూభారతి' చట్టాన్ని రూపొందించడం, ప్రభుత్వ పాలనలో ఒక కొత్త ఒరవడిని సృష్టించడం అనేక సందేహాలకు తావిస్తోంది.

రాష్ట్రంలో అనేక భూ చట్టాలు, వాటి నిబంధనలను అనుభవం గల రెవెన్యూ అధికారులు, న్యాయ విభాగం సలహాలతో గతంలో రూపొందించారు. ఆర్ఓఆర్ చట్టం–1971, దానికి అనుబంధంగా 1989లో రూపొందించిన నియమ నిబంధనలు, వివరమైన పలు క్లారిఫికేషన్‌లను జారీ చేసిన ఐఏఎస్ అధికారి ఆనందరావును ఇప్పటికీ రెవెన్యూ ఉద్యోగి ప్రశంసిస్తూనే ఉంటారు. కాబట్టి జీవో నెం.8లో లా డిగ్రీ ఉండాలన్న నిబంధనతో పాటు, ఇతర నిబంధనలను మరోసారి పరిశీలించి, అపార అనుభవం ఉన్న అధికారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వారిని న్యాయ సలహాదారులుగా నియమిస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. అంతేకాని కొంతమంది వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని నియమ నిబంధనలను రూపొందించడం సరికాదు. దానివల్ల భూ రికార్డులు, భూ చట్టాలు మరింత అధ్వానానికి గురి అవుతాయి. దాంతో భూ సమస్యలకు సరి అయిన పరిష్కారం లభించక, భూ యజమానులు అనేక ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉంది.

**– సురేష్ పొద్దార్**
విశ్రాంత జాయింట్ కలెక్టర్

# 1931–2025: గమ్యం చేరని కుల లెక్కల బండి!

ప్రతి దేశానికి కొండగుర్తుల్లా కొన్ని ఏడాదులు ఉంటాయి. సమాజ జీవితాన్ని కీలక మలుపు తిప్పిన ఆ సంవత్సరాలకు ప్రాధాన్యం ఇవ్వటం అన్ని దేశాల్లోనూ ఉంటుంది. పరాయి పాలకుల నుంచి స్వాతంత్ర్యం పొందిన ఏడాదికున్న ప్రాముఖ్యత మరోదానికి ఉండదు. వలస పాలకులపై జరిపిన సమరాల్లో ముఖ్యమైన వాటినీ అలాగే గుర్తు పెట్టుకుంటాం. బ్రిటిషు పాలకులపై దేశవ్యాప్తంగా పోరాటం పెల్లుబికిన 1857నీ అలాగే స్మరించుకుంటాం. వీటికి భిన్నమైనవీ కొన్ని ఉంటాయి. అలాంటి వాటిల్లో 1931 ఒకటి. నిజానికది ఏ ప్రజాపోరాటాలకు సంబంధించిన ఏడాది కాదు. కులాల ఆధారంగా జనాభా లెక్కలను చివరిసారిగా సేకరించిన ఏడాదిగా మాత్రమే దానికి ప్రాధాన్యత ఉంది. కులాల సరిహద్దులను దాటలేని సామాజిక పరిస్థితుల్లో మనమింకా జీవిస్తున్నామనటానికి ఇప్పటికీ ఆ ఏడాదికి లభిస్తున్న ప్రాధాన్యతే నిదర్శనం. ఉద్యోగాలు, పదవులు, ఆస్తుల్లో వివిధ కులాలకున్న



■ రాహుల్ కుమార్

ప్రాబల్యం గురించి చర్చలు ఇటీవల బాగా ఊపందుకున్నాయి. తెలంగాణలో కులగణన వివరాలను వెల్లడించటంతో వివాదాలూ తీవ్రంగా ముసురుకుంటున్నాయి. భవిష్యత్తులో కులగణన చేపట్టే ఏ రాష్ట్రంలోనైనా ఇదే పరిస్థితి తలెత్తవచ్చు!

కులాల లెక్కలపై ఏకాభిప్రాయం రావటం చాలా అరుదు. ఫలానా కులం జనాభాని తక్కువచేసి చూపించారనీ అధికార పార్టీకి దగ్గరగా ఉన్న మరో కులం జనాభాని అధికంగా చూపించారనీ విమర్శలు ఇప్పటికే మొదలయ్యాయి. ఈ విమర్శల్లో ప్రధానమైనవి రెండే. సర్వేను సమగ్రంగా జరపకుండా బీసీల సంఖ్యను తక్కువగా చూపారన్నది మొదటి విమర్శగా చెప్పుకోవచ్చు. ముస్లింల్లో వెనుకబడిన తరగతులుగా కొందరిని గుర్తించి వారిని బీసీల్లో కలపటం ఏమిటని ప్రశ్నించటాన్ని రెండో విమర్శగా పరిగణించొచ్చు. బీజేపీ నేతలు రెండో విమర్శను ఎక్కువగా చేస్తున్నారు. ఈ రెండు విమర్శలకూ బీజాలు ఇప్పటివి కావు. వీటికి చాలా చరిత్ర ఉంది.

మొదటి విమర్శ చేసే వాళ్ల వాదనకు... మండల్ కమిషన్ బీసీల విషయంలో వేసిన అంచనాల లోతుల్లోకి వెళ్లకపోవటమే ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో కులాల లెక్కలు వచ్చినా వాటిని బయట పెట్టలేదు. వాటి వెల్లడికి ఎన్ని డిమాండులు వచ్చినా ఖాతరూ చేయలేదు. తెలంగాణ ప్రభుత్వం కులగణన వివరాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాల వారీగా అసెంబ్లీలో వెల్లడిస్తున్న సందర్భంలో రాజకీయ ఎదురుదాడి కోసం 2014 నాటి సమగ్ర కుటుంబ సర్వే విశేషాల్లో కొన్నిటిని బీఆర్ఎస్ పార్టీ వెలుగులోకి తెచ్చింది. ఆనాటి సర్వేలో బీసీలు 51 శాతంగా ఉన్నట్లు తేలిందనీ పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం జరిపిన సర్వేలో ఆ శాతం ఎలా తగ్గుతుందనీ ప్రశ్నించింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే హిందూ బీసీలు 46.25 శాతం ఉన్నట్లు మాత్రమే నిర్ధారించింది. మరోవైపు రాష్ట్రంలోని మొత్తం ముస్లిం జనాభాని 12.56 శాతంగా పేర్కొని అందులో 10.8 శాతాన్ని వెనుకబడిన తరగతులుగా నిర్ధారించింది. ఈ 10.8 శాతాన్ని హిందూ బీసీలతో కలిపేసి బీసీలు మొత్తంగా 56.33 శాతంగా ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది.

హిందూ, ముస్లింల్లోని బీసీలను కలిపి లెక్కించటం కొత్త కాకపోయినా బహిరంగ విమర్శలూ అంతర్గత అసంతృప్తులూ ఆగటం లేదు. కొన్ని లక్షల కుటుంబాలు (3,56,323) సర్వేలో పాల్గొనలేదని ప్రభుత్వం వెల్లడించటమూ విమర్శలకు కారణమైంది. సర్వేలో పాల్గొనని వారి కోసం మళ్లీ కుల గణనను చేపడతామని ప్రభుత్వం ప్రకటించాల్సి వచ్చింది. హిందువులు, ముస్లింల్లోని వెనుకబడిన తరగతులను కలిపి లెక్కించి మొత్తంగా ఈ వర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు ఉండాలని మండల్ కమిషన్ స్పష్టమైన సిఫార్సులు చేసింది. హిందూ కులాల్లో వెనుకబడిన తరగతులను నిర్ధారించటానికి ఏ ప్రమాణాలను అనుసరించిందో వాటినే ముస్లింలకూ వర్తింపచేసింది. కమిషన్ సిఫార్సులను సుప్రీంకోర్టూ ఆమోదించింది. కులాలవారీ జనాభాలెక్కలు మండల్ కమిషన్‌కు ఆనాడు అందుబాటులో లేవు. 1980లో చేసిన సిఫార్సులకు 1931 నాటి జనాభా లెక్కలపైనే ఆధారపడింది. 1951, 1961, 1971ల్లో చేపట్టిన జనాభా లెక్కలను పరిశీలించి ప్రతి దశాబ్దానికి నమోదైన జనాభా పెరుగుదల రేటుపై కమిషన్ ఒక అంచనాకు వచ్చింది. ఆ జనాభా రేటుని 1931 నాటి లెక్కలకు అన్వయించి బీసీల శాతాన్ని స్థూలంగా నిర్ధారించింది.

హిందువుల్లో బీసీలు 50 శాతానికి పైగా ఉంటారని మండల్ కమిషన్ చెప్పలేదు. హిందూ బీసీలను 43.70 శాతంగానే పేర్కొంది. ఇతర మతాల్లోని (ప్రధానంగా ముస్లింల్లోని) వెనుకబడిన తరగతులను 8.40శాతంగా నిర్ధారించింది. అలా మొత్తంగా బీసీలను 52 శాతంగా లెక్కగట్టి 27శాతం రిజర్వేషన్లను ప్రతిపాదించింది. మండల్ కమిషన్ నివేదికలో బీసీలుగా పేర్కొన్న ముస్లింలు అప్పటి నుంచి కేంద్రంలో ఓబీసీ జాబితాలో ఉన్నారు. ఆ తర్వాత కూడా ముస్లింల్లోని వెనుకబడిన తరగతులను కేంద్ర జాబితాలో చేర్చారు. అయితే మండల్ కమిషన్ ముస్లింల్లో 52శాతం జనాభాని మాత్రమే బీసీలుగా పరిగణించవచ్చని పేర్కొంది. తెలంగాణలో మాత్రం 89శాతం ముస్లింలను బీసీలుగా నిర్ధారించారు. బీసీ–ఈ కింద ముస్లింలకు ప్రస్తుతం రిజర్వేషన్లను అమలుచేస్తున్నారు. బీసీ–ఈలో చేర్చిన ముస్లిం వర్గాల జనాభా ఇంత అధికంగా ఉండటానికి సహేతుక కారణాలను ప్రభుత్వం చూపించాల్సి ఉంటుంది. కులగణన సర్వేలో ముస్లింలకు సంబంధించి లభ్యమైన సమస్త సమాచారాన్ని ప్రజల ముందు పెడితే కొంత స్పష్టత వచ్చే అవకాశం ఉంటుంది.

**1931 నాటి ప్రధాన కులాల జనాభా**

| | | | |
|---|---|---|---|
| 1. బలిజ | 39,300 | 33. పార్ధీ | 6,009 |
| 2. బోయ | 2,214 | 34. పెరిక | 51,504 |
| 3. భట్రాజు | 12,491 | 35. పిచ్చకుంట్ల | 8,957 |
| 4. బెత్స | 1,27,182 | 36. రంగారి (రంగ్రేజ్) | 8,343 |
| 5. భోగం | 17,046 | | |
| 6. బ్రాహ్మణ | 1,26,449 | 37. సాతాని | 50,627 |
| 7. మేదరి | 22,381 | 38. ఔసుల-కంసాల | 89,617 |
| 8. దర్జీ | 40,870 | | |
| 9. చాకలి | 2,12,709 | 39. సుతార్ | 80,272 |
| 10. గోశాయి | 1,003 | 40. తెలగ (మున్నూరు, ముత్రాసీ) | 8,59,874 |
| 11. గుర్జర్ | 962 | | |
| 12. గురవ్ | 7,585 | 41. తేలి (గాండ్ల) | 25,375 |
| 13. మంగలి | 96,915 | 42. ఉప్పర | 29,284 |
| 14. హత్కర్ | 4,991 | 43. వెలమ | 48,988 |
| 15. దేవాంగ్ (సాలె) | 3,06,844 | 44. వీరముష్టి | 6,225 |
| | | 45. వడ్డెర | 93,946 |
| 16. ఈడిగ (గౌండ్ల) | 3,73,341 | 46. వంజరి | 40,740 |
| | | 47. యాదవ | 5,10,576 |
| 17. కాపు | 7,94,043 | **గిరిజన తెగలు** | |
| 18. రెడ్డి | 1,64,372 | 1. చెంచు | 2,264 |
| 19. కటిక | 65,561 | 2. ఎరకల | 37,727 |
| 20. కంచరి | 16,392 | 3. గోండ్ | 1,09,830 |
| 21. కుమ్మర | 85,904 | 4. కోయ | 33,638 |
| 22. కోలి | 12,291 | 5. లంబాడీ | 2,02,423 |
| 23. కోమటి | 2,25,160 | 6. పార్ధీ | 5,608 |
| 24. క్షత్రియ (రాజ్‌పుత్) | 29,673 | 7. వర్గీకరించని గిరిజనులు | 4,228 |
| 25. కురుమ | 1,70,015 | 8. గిసాడి | 2,171 |
| 26. లింగాయత్ (జంగం) | 72,826 | **ఆది హిందూ కులాలు** | |
| | | 1. దౌర్ (మాల, మహర్) | 4,81,722 |
| 27. లోధ | 4,780 | | |
| 28. కమ్మరి | 62,025 | 2. మాదిగ (మోచీ,మాంగ్) | 7,72,680 |
| 29. మాలి | 4,166 | | |
| 30. మరాఠా | 70,516 | **ఇతర మతాలు** | |
| 31. మార్వారి | 12,253 | 1. ముస్లిం | 6,79,322 |
| 32. పాంచాల్ | 1,087 | 2. క్రైస్తవులు | 1,20,518 |

**నాటి తెలంగాణ జనాభా 75,54,598**





బీసీల శాతానికి సంబంధించి నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీసు (ఎన్ఎస్ఎస్ఒ) 2011–2012లో వేసిన అంచనాలు కూడా భిన్నంగానే ఉన్నాయి. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఎంపిక చేసుకున్న గ్రామాలు, పట్టణ–నగర ప్రాంతాలను అధ్యయనం చేసి ఎంతో విలువైన సమాచారాన్ని ఎన్ఎస్ఎస్ఒ అయిదేళ్లకు ఒకసారి అందిస్తుంది. దేశ జనాభాలో ఎస్టీలు (8.8శాతం), ఎస్సీలు ((18.7శాతం), ఓబీసీలు (43.1 శాతం) ఉన్నట్లు ఎన్ఎస్ఎస్ఒ అంచనా వేసింది. 2004–2005 నాటి సర్వేతో పోల్చితే ఓబీసీ జనాభా 3శాతం పెరిగినట్లు కూడా పేర్కొంది. ఒకటి మాత్రం స్పష్టం. రాష్ట్ర ప్రభుత్వాలు చేసే సర్వేలకంటే ఎన్ఎస్ఎస్ఒ సర్వేలు చాలా ప్రామాణికంగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం 2024 మే నెలలో ప్రచురించిన 'సోషల్ వెల్ఫేర్ స్టాటిస్టిక్స్' పుస్తకంలో కూడా ఓబీసీ శాతాలను రాష్ట్రాల వారీగా పేర్కొంటూ ఎన్ఎస్ఎస్ఒ గణాంకాలనే ఉదహరించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఓబీసీలు 50.4శాతం ఉన్నట్లు పేర్కొంది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు 35 ఉంటే 10 చోట్ల మాత్రమే ఓబీసీల జనాభా 50 శాతం దాటింది. దేశవ్యాప్త సగటు 44శాతం మాత్రమేనని పేర్కొంది.

తెలంగాణలో బీసీల లెక్కలు 1931లో ఎలా ఉన్నాయో తెలుసుకోవటం కూడా ఆసక్తిగా ఉంటుంది. ఇప్పుడు బీసీలుగా పరిగణిస్తున్న కులాల జనాభాని లెక్కించి చూస్తే అప్పుడు కూడా బీసీలు 46–47 శాతం మధ్యలో ఉన్నట్లే కనపడుతుంది. పక్కన ఇచ్చిన పట్టికలో పేర్కొన్న కాపులు, లింగాయత్, మరాఠీలను బీసీల్లో కలపకుండా లెక్కిస్తే ఈ శాతం వచ్చింది. మరాఠీల్లో బ్రాహ్మణేతరులు మాత్రమే ప్రస్తుతం తెలంగాణ బీసీ జాబితాలో ఉన్నారు. కులగణన పత్రంలో లింగాయత్‌లను ఓసీల జాబితాలో ఉన్నట్టు చూపించారు. మరాఠీలతో పాటు 5000 లోపున్న చిన్న కులాల జనాభాను కలిపితే (పట్టికలో వీటి వివరాలు ఇవ్వలేదు) బీసీల శాతంలో చాలా స్వల్పంగా మార్పు ఉండొచ్చు. ఇక తెలంగాణలో రెడ్లను ప్రత్యేక కులంగా గణించటం 1931తోనే మొదలైంది. అప్పటి వరకూ రెడ్లు తమని కాపులుగానే చెప్పుకునేవారు. 1931 నాటి జనాభా లెక్కల సేకరణ నాటికి రెడ్లుగా నమోదు చేయించుకున్న వారు తక్కువేనని చెప్పాలి. ఆనాటి కోమట్ల సంఖ్య (2,25,160)తో పోల్చితే జనాభాలో రెడ్లుగా నమోదైన వారు 1,64,372 మాత్రం ఉండటమే దీనికి నిదర్శనం. కాపులను కూడా కలిపి చూస్తే తెలంగాణలో ఓసీల జనాభా 19.12శాతం తేలుతుంది. లింగాయత్, బ్రాహ్మణ మరాఠీలను జాబితాలో కలిపితే ఇందులో కొంత తేడా రావచ్చు. తాజా సర్వేలో తెలంగాణలో హిందూ ఓసీలు 13.31శాతం మాత్రమే ఉన్నారు. ముస్లిం ఓసీలను కలిపితే అది 15.79శాతం అయింది.

> పరిమిత వనరులు, పరిమిత ఉద్యోగాలు, పెరిగే జనాభాకు అనుగుణంగా వేగమెక్కని ఆర్థికాభివృద్ధి, విపరీతంగా పెరిగే అసమానత్వం సామాజిక సమూహాల మధ్య తీవ్ర పోటీకీ వైషమ్యాలకూ దారితీస్తుంది. ఆ పోటీ సంఖ్యాధిక్యతల మార్పుపై విముఖతను వ్యక్తం చేస్తుంది. అందుకే కులాల లెక్కలను కదిలించటం తేలిక! ఆమోదాన్ని సాధించటం కష్టం!

అయిదు అధికారిక సర్వేలూ–అంచనాల్లోనే కులాల శాతాలకు సంబంధించి ఇన్ని తేడాలు ఉన్నాయి. కులాల లెక్కల్లో దిగిరావటం ఉండదు. పెంచుకోటానికే ప్రయత్నాలన్నీ ఉంటాయి. కుల చైతన్యం ఎంతగా విజృంభిస్తే అంతగా మన సామాజిక జీవితం సంక్లిష్టమూ సమస్యాత్మకమూ అవుతుంది. పరిమిత వనరులు, పరిమిత ఉద్యోగాలు, పెరిగే జనాభాకు అనుగుణంగా వేగమెక్కని ఆర్థికాభివృద్ధి, విపరీతంగా పెరిగే అసమానత్వం సామాజిక సమూహాల మధ్య తీవ్ర పోటీకీ వైషమ్యాలకూ దారితీస్తుంది. ఆ పోటీ సంఖ్యాధిక్యతల మార్పుపై విముఖతను వ్యక్తం చేస్తుంది. అందుకే కులాల లెక్కలను కదిలించటం తేలిక! ఆమోదాన్ని సాధించటం కష్టం!

(ఆంధ్రజ్యోతి ఎడిటర్)

# కృత్రిమ మేధో విప్లవం.. సన్నద్ధత ముఖ్యం

రానున్న కాలం కృత్రిమ మేధదే. అది ప్రపంచాన్ని పాలించబోతోంది. తగ్గ సన్నద్ధత చూపని దేశం వెనకబడక తప్పదు. కృత్రిమ మేధను విశ్వమానవ శ్రేయస్సుకి ఉపయోగపడేలా జాగ్రత్త వహించాలి. అందులో భాగంగా ఏభైకి పైగా దేశాలు కలిసి ఒక సదస్సు ఫ్రాన్స్‌లో నిర్వహించాయి. భారత్ కూడా ముఖ్య భూమిక తీసుకుంది. రెండో సమావేశం భారత్‌లో జరపబోతున్నట్లు ప్రకటించింది. ఎందుకీ సన్నద్ధత అంటే కృత్రిమ మేధ సంబంధిత విజ్ఞానం ఏ ఒక్కరి దగ్గరో పోగుపడి వారి స్వార్థానికే ఉపయోగపడేలా కాకుండా అందరికీ అందడానికి. మేలైన పరిశోధనలు జరిగి, ఆ ఫలాలు ఉమ్మడిగా పొందడానికి.

ఇంతవరకూ కృత్రిమ మేధ పరిశోధనల్లో అమెరికా ముందుంది. చాట్‌జీపీటీ ద్వారా ప్రపంచానికి ఆ విజ్ఞాన ఫలాన్ని పరిచయం చేసినా, పరిశోధన కొనసాగేందుకు వీలైన సమాచారాన్ని, సాంకేతికతను మిగతా దేశాలకు దూరంగా ఉంచింది, లేదా బాగా ఖరీదైన వ్యవహారంగా ఉంచింది. ఎప్పుడైతే చాట్‌జీపీటీకి పోటీగా చైనా అతి చౌకగా డీప్‌సీక్ తెచ్చి, అదే స్థాయిని సాధించడమే కాకుండా, సాంకేతిక సమాచారాన్ని అందరికీ అందుబాటులో ఉంచిందో, అమెరికా పెత్తనం చేజారింది. ఇప్పుడు భారత్ సహా మిగతా దేశాలన్నీ కోరుతున్నది ఇదే. పరిశోధనకు అవసరమైన విజ్ఞానం అన్ని దేశాలకు లభ్యం కావాలి. పేద దేశమైనా ఆ రంగంలో ప్రగతి సాధించగలగాలి. ప్రయోజనాలు అధికంగా, ఉమ్మడిగా పొందడానికి అవకాశం ఉండాలి తప్ప, ఏ ఒక్కరి చేతిలోనో బందీ కారాదు.

ఇక కృత్రిమ మేధ వల్ల ఉద్యోగాలు పోతాయన్నది. నిజమే చాలా వరకూ పోతాయి. అదే సమయంలో కొత్త ఉద్యోగాలు వస్తాయి. కొత్త నైపుణ్యాల్ని అందిపుచ్చుకోవాల్సి ఉంటుంది. పవర్ లూమ్ వచ్చాక చరఖాలు మూలపడినట్లు చాలా రంగాల్లో మార్పులు వస్తాయి. వాటికి తగ్గట్టుగా మారాల్సిందే. అదే సమయంలో యంత్రం దానికి ఇచ్చిన ఫీడ్ బట్టే ఫలితాన్ని ఇస్తుంది. తప్పుడుగా ఇస్తే, తప్పుడు ఫలితాలొస్తాయి. తప్పులు లేని వ్యవస్థ, అందుకు తగ్గ ఉమ్మడి నియమాలు, నియంత్రణ ఏర్పరుచుకోవాలని ప్రధాని మోదీ పిలుపిచ్చారు. దీనికి అమెరికా, బ్రిటన్ సరే అనలేదు. పెత్తనం పోతుందని బాధేమో! భారత్‌తో సహా మిగతా దేశాలు తత్సంబంధిత పరిశోధనలకు పెద్దపీట వెయ్యడమే కాకుండా, కలిసి ముందుకు సాగాలి.

**– డి.వి.జి శంకరరావు,** మాజీ ఎంపీ

# ఢిల్లీ: మూడో కన్ను తెరిచిన మధ్యతరగతి



■ రాజ్‌దీప్ సర్దేశాయి

**దీపశిఖ**

> అరవింద్ కేజ్రీవాల్ ఒక ప్రజా నాయకుడుగా తనను తాను పునరావిష్కరించుకోగలరా? తన రాజకీయ పునరాగమనాన్ని సుసాధ్యం చేసే సానుకూలతలను సృష్టించుకోగలరా? నైతిక విలువలకు నిబద్ధమైన నాయకుడు అనే యశస్సు తుడిచిపెట్టుకుపోయినందున కోల్పోయిన వైభవాన్ని పునః సాధించుకునేందుకు కష్టసుఖాల నెదుర్కొంటూ ఆయన పోరాడవలసి ఉంటుంది.

నా స్నేహితురాలు ఒకరు పది సంవత్సరాల క్రితం (ఫిబ్రవరి 2015) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి ఓటు వేశారు. ఆమె మొదటి నుంచీ కాంగ్రెస్ పార్టీకి గట్టి మద్దతుదారు. 2014 సార్వత్రిక ఎన్నికలలో ప్రప్రథమంగా భారతీయ జనతా పార్టీకి ఆమె ఓటు వేశారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వ పాలన నానా కుంభకోణాలకు తావివ్వడం పట్ల ఆగ్రహంతో ఆమె బీజేపీ వైపు మొగ్గారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఆమె ఆప్‌కు ఓటు వేశారు. ఎందుకని? ఆమె ఇలా సమాధానమిచ్చారు: 'మోదీ, కేజ్రీవాల్ ఇరువురినీ నేను ఇష్టపడతాను. ఇరువురూ స్వయం కృషితో ఉన్నతస్థానాలకు ఎదిగిన నాయకులు. మార్పు తీసుకువస్తామని నమ్మకంగా హామీ ఇస్తున్నారు'.

సరే, ఆ ఫిబ్రవరి నుంచి ఈ ఫిబ్రవరికి వద్దాం. ఈ సారి బీజేపీకి ఆమె ఓటు వేశారు గత పదేళ్లుగా 'ఢిల్లీ ఫార్ములా' (ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రీవాల్) ప్రకారం ఆమె ఓటు వేస్తూ వచ్చారు: కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్న ఆలోచన ఆమెకు లేనే లేదు. గెలిచే అవకాశాలు ఏ మాత్రం లేవు గనుక కాంగ్రెస్‌కు వేసే ఓటు పూర్తిగా వ్యర్థమయ్యే ఓటే అన్నది ఆమె అభిప్రాయం. మరి ఈసారి ఆప్‌కు ఓటు వేయకూడదని ఎందుకు నిర్ణయించుకున్నారు? 'ఆప్ పాలన నాకు తీవ్ర ఆశాభంగం కలిగించింది. నేనూ ఒకప్పుడు ఆప్ వలంటీర్‌గా పని చేశాను. ఇప్పుడు ఆప్ ఏమీ భిన్నమైన పార్టీ కాదని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను. కేజ్రీవాల్ మరొక రాజకీయవేత్త మాత్రమే' అని ఆమె సమాధానమిచ్చారు.

ఢిల్లీ సంపన్న మధ్య తరగతి వర్గానికి ప్రతినిధి నా స్నేహితురాలు. ఆమె వోటింగ్ ప్రాధాన్యాలలో, 2025 ఎన్నికలల్లో ఆప్, అరవింద్ కేజ్రీవాల్ ఎందుకు ఓడిపోయారన్న దానికి కీలక కారణమున్నదని మీరు గ్రహించి ఉంటారు. ఢిల్లీ ఉజ్వల రాజకీయ తారగా కేజ్రీవాల్ మొట్టమొదట మెరిసినప్పుడు సంప్రదాయ రాజకీయవేత్తకు ఆయన పూర్తిగా భిన్నమైనవాడు అనే భావన ప్రజల మనసుల్లో నాటుకుపోయింది. ఐఐటి పట్టభద్రుడు, సమాచార హక్కు కార్యకర్త, మెగాసెసే పురస్కార గ్రహీత, ఇండియా అగెనెస్ట్ కరప్షన్ సంస్థాపక సభ్యుడు అయిన కేజ్రీవాల్ అన్నిటికీ మించి 'ఆశాభావ' రాజకీయాలకు ప్రతినిధి అని దేశ ప్రజలు భావించారు, గౌరవించారు. నరేంద్ర మోదీ 'అచ్ఛే దిన్' (మంచి రోజు) తీసుకువస్తానని హామీ ఇవ్వగా ప్రజా జీవితంలో అవకాశవాద, అవినీతికర, జవాబుదారీతనం తూకుండా వ్యవహరిస్తున్న రాజకీయవేత్తలకు ప్రజా జీవితంలో స్థానం లేకుండా చేస్తానని కేజ్రీవాల్ వాగ్దానం చేశారు. బీజేపీ హిందుత్వ 'మతతత్వ' పార్టీగా, కాంగ్రెస్ కుటుంబ–కేంద్రిత, ప్రజలతో సన్నిహిత సంబంధాలు లేని కులీనుల ప్రాబల్యమున్న పార్టీగా ప్రజలు భావిస్తున్న కాలంలో అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీని ఏర్పాటు చేశారు. సరికొత్త, ఎటువంటి చరిత్ర భారం లేని పార్టీగా ఆప్ ప్రజల దృష్టికి వచ్చింది. మధ్య తరగతి విద్యావంతులు ఆప్ పట్ల ఆకర్షితులయ్యారు. దేశ పరిస్థితులను సమూలంగా మార్చివేసేందుకు ఆ పార్టీ తమకు సరైన మార్గదర్శకత్వం ఇవ్వగలదని ఆశించారు. స్వల్పకాలంలోనే ప్రజల సంపూర్ణ మద్దతుతో ఆప్ అధికారానికి వచ్చింది.



అయితే ఆప్ 'భిన్నమైన రాజకీయ పార్టీ' అన్న నమ్మకం గత పదేళ్లుగా క్రమంగా సడలిపోయింది. తొలుత ఆప్ పట్ల ఆకర్షితులయిన మధ్య తరగతి వారే ఇప్పుడు ఆ పార్టీని అధికారం నుంచి తొలగించారు. ఢిల్లీలో ఎల్లెడలా చెత్త కొండలు, రోడ్ల మీద పారుతున్న మురికి నీరు మొదలైన సమస్యలకు పరిష్కారం లభించగలదనే ఆశాభావంతోనే వారు ఆప్‌కు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారు. 2025 ఎన్నికల తీర్పును మధ్యతరగతి ప్రజల ఆగ్రహ 'ప్రభంజనం'కు అంతిమ దృష్టాంతంగా చెప్పవచ్చు.

ఇప్పుడు ఒక ప్రధాన ప్రశ్నను తరచి చూద్దాం: అరవింద్ కేజ్రీవాల్ ఒక ప్రజా నాయకుడుగా తనను తాను పునరావిష్కరించుకోగలరా? తన రాజకీయ పునరాగమనాన్ని సుసాధ్యం చేసే సానుకూలతలను సృష్టించుకోగలరా? నైతిక విలువలకు నిబద్ధమైన నాయకుడు అనే యశస్సు తుడిచిపెట్టుకుపోయినందున కోల్పోయిన వైభవాన్ని పునః సాధించుకునేందుకు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ పోరాడవలసి ఉంటుంది, తప్పదు.

రాజకీయ సమస్యలు, సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు బీజేపీ, కాంగ్రెస్‌కు ఉన్నట్టుగా ఆప్‌కు పటిష్ఠ సంస్థాగత నిర్మాణం లేదు అధికారాన్ని ఆశించి మాత్రమే ఆప్‌లో చేరినవారు పార్టీ ఫిరాయించేందుకు వెనుకాడరు. వచ్చే కొద్ది నెలల్లో చీలికలు, ఫిరాయింపులతో ఆప్ బలహీనపడే అవకాశం ఎంతైనా ఉన్నది. అసలు కేజ్రీవాల్ నాయకత్వానికే సవాళ్లు ఎదురవ్వవచ్చు.

సందేహం లేదు, ఆప్ అధినేతకు పరిస్థితులు అన్నీ ప్రతికూలంగా ఉన్నాయి. అయినప్పటికీ 54 ఏళ్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం సమాప్తమయిందని ఎవరైనా భావిస్తే అది తొందరపాటే అవుతుంది. పూర్తిగా పొరపడడమే కాగలదు. ఢిల్లీ ప్రజా తీర్పు, బ్రాండ్ కేజ్రీవాల్‌ను మధ్యతరగతి ప్రజలు తిరస్కరించిన వాస్తవాన్ని పూర్తిగా ప్రతిబింబించి ఉండవచ్చు గానీ, కిందిస్థాయి అల్పాదాయ వర్గాలవారు ఆయన పాలనను, రాజకీయ శైలిని సంపూర్ణంగా సమర్థించారని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఆప్ 'చీపురుకట్ట' ఒక నిర్దిష్ట వర్గ అస్తిత్వానికి ఒక రాజకీయ చిహ్నంగా భాసిల్లింది, ఇక ముందూ తప్పక భాసిల్లుతుంది. కాకపోతే ఓటమిలో సైతం ఆప్‌కు 44 శాతం ఓట్లు ఎలా వస్తాయి? ఢిల్లీ ఓటర్లలో కేజ్రీవాల్‌కు మద్దతు ఇంకా గణనీయంగా ఉన్నదనేది కొట్టివేయలేని వాస్తవం ఓటుహక్కును వినియోగించడంలో కాసుల లబ్ధికి తొలి, మలి, తుది ప్రాధాన్యమిస్తున్న బేరసారాల ధోరణి ఓటర్లలో అంతకంతకూ పెరిగిపోతోన్న ప్రస్తుత రాజకీయ వాతావరణంలో పేదలకు మౌలిక వసతులు సమకూర్చేందుకు కేజ్రీవాల్ చేసిన ప్రయత్నాలు అంత తేలిగ్గా విస్మరణకు గురవుతాయా? ఉచిత విద్యుత్, ఉచిత నీరు, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం ఇత్యాదులను సామాన్య ప్రజలు తేలిగ్గా విస్మరించరు.

ఈ వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని ఇక నుంచీ కేజ్రీవాల్‌తో బీజేపీ చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉన్నది. ఆయన్ని అణచివేయడమే లక్ష్యంగా పెట్టుకుంటే దానివల్ల నష్టపోయేది తామేనన్న విషయాన్ని బీజేపీ నాయకులు గుర్తించాలి. కక్ష సాధింపు చర్యలు కేజ్రీవాల్ మళ్లీ వీధుల్లోకి వచ్చే అవకాశాన్ని కల్పిస్తాయి. 2024లో ఢిల్లీ మద్యం కుంభకోణంలో మొదటిసారి అరెస్టయి జైలుకు వెళ్లిన సందర్భంలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయకుండా పదవిలో కొనసాగడం ద్వారా కేజ్రీవాల్ పెద్ద తప్పుచేశారు. అధికారాన్ని త్యజించి ప్రజా న్యాయస్థానంలో తీర్పుకు ప్రయత్నించి ఉంటే ఆయనకు చాలా సమస్యలు తప్పిపోయి ఉండేవి. సుప్రీంకోర్టు తీర్పు నొకదాన్ని తోసిపుచ్చేందుకు కేంద్రం ఒక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చి, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి అధికారాలను తగ్గించేందుకు కేంద్రం ప్రయత్నించినప్పుడైనా కేజ్రీవాల్ ఎన్నికలకు వెళ్లి ఉండవలసింది. గత అక్టోబర్‌లో తన జూనియర్ సహచరురాలు ఆతిషికి అధికారాన్ని అప్పగించే నాటికి సమయం మించిపోయింది, ఆప్ పట్ల అభిమానం, కేజ్రీవాల్ పట్ల సానుభూతి ప్రజల్లో దాదాపుగా అంతరించిపోయాయి.

సామాన్య ప్రజలతో మళ్లీ ఆత్మీయానుబంధాన్ని నెలకొల్పుకుని, తన విశ్వసనీయతను పెంపొందించుకునేందుకు కేజ్రీవాల్ సంవత్సరాల క్రితం తాను ఎక్కడ ప్రారంభమయ్యారో తిరిగి అక్కడకే వెళ్లి తీరాలి. అసాధారణ పోరాటకారుడు కేజ్రీవాల్. ప్రజా సమస్యలను శాసన సభలోను, వెలుపల నిలకడగా నమ్మకంగా లేవనెత్తి వాటి పరిష్కారానికి పోరాడే సామర్థ్యమున్న నేతగా అరవింద్ కేజ్రీవాల్ అద్వితీయుడు. భారత రాజకీయాలలో ఇటువంటి సమర్థ నేతలకు ఇంకా స్థానమున్నది. వ్యూహాత్మక మేధ, ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉన్న కేజ్రీవాల్ అవసరం బాగా ఉన్నది. ఎన్నో ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఆయన ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. దేశ రాజకీయాలపై తనదైన ముద్ర వేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆప్ ఓటమి కేజ్రీవాల్‌కు అవసరమైన ఒక మేలుకొలుపు.

తాజా కలం: బీజేపీకి ఓటు వేసిన నా మిత్రురాలు ఆప్ పట్ల ఇంకా పూర్తిగా విముఖం కాలేదు. 'బీజేపీ తన హామీలు అన్నిటినీ నెరవేరిస్తే, మంచిదే. లేనిపక్షంలో ఐదు సంవత్సరాల తరువాత నేను మళ్లీ నా నిర్ణయాన్ని మార్చుకుంటాను' అని ఆమె అన్నారు. భారత దేశ రాజకీయాలలో ఏదీ స్థిరంగా ఉండదు. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజల నిర్ణయాలు చాలా చంచలంగా ఉంటాయి.

(వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్)

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
హైదరాబాద్ నగర వార్తలు
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025

గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 35.2 కనిష్ఠం 19.9



నిర్మానుష్యం..

ఎండమావులు ఆవిష్కృతం



నగరంలో అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. సూరీడు భగ్గుమంటుండడంతో నగరవాసులు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. అత్యవసర పనులున్నవారు ముఖాలకు మాస్కులు వేసుకుని, గొడుగులతో వెళుతున్నారు. గురువారం మధ్యాహ్నం జనాలు లేక ట్యాంక్‌బండ్ రహదారి ఓపక్క ఇలా నిర్మానుష్యంగా కనిపించింది. మరో పక్క వేడికి ఇలా ఎండమావులు ఆవిష్కృతమయ్యాయి.






జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు రంగాల్లో సత్తా చాటిన 33 మంది మహిళలకు భారత్ కే అన్‌మోల్ పేరిట గురువారం నగరంలో అవార్డులను ప్రదానం చేశారు. ముఖ్యఅతిథులుగా విచ్చేసిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సినీనటి, బీజేపీ మహిళా నాయకురాలు కుష్బూ ఇలా ఒకరికొకరు అభివాదం చేసుకున్నారు. 8

# పెళ్లి ఇంట్లో భారీ చోరీ..

● బంగారు నగలు, డైమండ్స్, సొత్తుతో పనివాళ్లు పరారీ
● జీఆర్పీ సహకారంతో రైలులో గుర్తింపు
● నిందితులను వెంటాడి పట్టుకున్న పోలీసులు
● రూ. 5 కోట్ల విలువైన నగలు, నగదు స్వాధీనం
● ఓ హత్య కేసులో నిందితుడిగా గుర్తింపు



రికవరీ చేసిన నగలు, నగదును పరిశీలిస్తున్న సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పెళ్లికి సహకరించాలని, పిలిచిన యజమాని ఇంటికే కన్నం వేశారు.. ఇంట్లో యజమాని లేని సమయాన్ని ఆసరాగా చేసుకుని భారీగా నగలు, నగదు దోచుకెళ్లారు. ఈ కేసులో ముఠాకు చెందిన ముగ్గురు నేరస్థులను నగర పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ఒకడు గత ఏడాది జరిగిన వృద్ధురాలి హత్య, దోపిడీ కేసులో నిందితుడిగా ఉన్నట్లు గుర్తించారు. కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో నగర సీపీ సీవీ ఆనంద్ వివరాలు వెల్లడించారు.

హిమాయత్‌నగర్‌లో వ్యాపారి రోహిత్ కేడియా కుటుంబం ఉంటోంది. ఆయన కుమార్తె వివాహం సందర్భంగా వీరి వద్ద గతంలో వంటవాడిగా పనిచేసి మానేసిన బిహార్‌కు చెందిన సుశీల్ ముఖియాను పిలిపించాడు. పెళ్లి సందర్భంగా పనులు ఎక్కువగా ఉండటంతో సుశీల్ తన సహాయం కోసం అంటూ వెస్ట్‌బెంగాల్‌కు చెందిన బసంతి ఆర్తీని, ఢిల్లీలో ఉంటున్న మోహబ్లా ముఖియాను

మిగతా 8వ పేజీలో..

గ్రేటర్ హైదరాబాద్‌లో నీటి డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు వాటర్‌బోర్డు సమాయత్తమవుతోంది. ముఖ్యంగా వేసవిలో ట్యాంకర్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడనున్న నేపథ్యంలో వాటి సంఖ్యను పెంచేందుకు ముందస్తు చర్యలు చేపట్టింది. ఇప్పటికే రోజుకు నాలుగు వేలకు పైగా బుక్ అవుతున్నా కానీ, ఏ రోజుకు ఆ రోజే డెలివరీ జరిగేలా వాటర్‌బోర్డు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. నీటి డిమాండ్ అధికమవుతున్న నేపథ్యంలో మార్చి నెల మొదటి వారానికి ట్యాంకర్ల సంఖ్యను వెయ్యికి పెంచి నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# డెలివరీ లేకుండా..

## ఏరోజుకారోజే నీటి ట్యాంకర్ల సరఫరాకు చర్యలు

● వేసవిలో నీటి ఎద్దడి ఎదుర్కొనేందుకు బోర్డు సన్నద్ధం
● ఇప్పటికే 900 ట్యాంకర్ల ఏర్పాటు
● ఫిల్లింగ్ స్టేషన్లు, పాయింట్ల పెంపు
● ప్రాంతాల వారీగా వాటర్‌బోర్డు సూక్ష్మ ప్రణాళికలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ పరిధిలో గతేడాది తాగునీటి సరఫరాతో పాటు డిమాండ్‌కు అనుగుణంగా ట్యాంకర్ల సరఫరాలో వాటర్ బోర్డు విఫలమైంది. వేసవి రాకముందే ట్యాంకర్ల డిమాండ్ పెరిగినప్పటికీ మార్చి నెల వచ్చేసరికి ముందస్తు ప్రణాళికలను అప్పట్లో రూపొందించలేకపోయింది. వాటర్‌బోర్డులోని 24డివిజన్లలో ప్రధానంగా ఆరు డివిజన్లలో నీటి ట్యాంకర్లకు డిమాండ్ గతేడాది గణనీయంగా పెరిగింది. ప్రధానంగా హఫీజ్‌పేట, పటాన్ చెరు, శేరిలింగంపల్లి, ఎస్.ఆర్.నగర్, కూకట్‌పల్లి, మణికొండ, నిజాంపేట్ డివిజన్లలో ట్యాంకర్ల బుకింగ్‌లు పెరిగాయి. రోజుకు 6వేల నుంచి 8వేల వరకు బుకింగ్ చేయడం.. నాలుగు రోజులైనా డెలివరీ గాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతేడాది పరిస్థితులను బేరీజు వేసుకున్న వాటర్‌బోర్డు వేసవిముందే సమాయత్తమైంది. ట్యాంకర్లకు డిమాండ్ అధికంగా వచ్చే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే సూక్ష్మ ప్రణాళికలను రూపొందించారు.

### ట్యాంకర్ ఉంటే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు..

నగరంలో రోజురోజుకు ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో అందుకనుగుణంగా డెలివరీ చేసేందుకు అవసరమైన ట్యాంకర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం వాటర్‌బోర్డులో 900 ట్యాంకర్లు అద్దె ప్రతిపాదికన నడిపిస్తున్నారు. వేసవి నేపథ్యంలో కనీసం వెయ్యి ట్యాంకర్ల ద్వారా నీటిని డెలీవరీ చేయాలని వాటర్‌బోర్డు అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. 5వేల లీటర్ల ట్యాంకర్ నుంచి 10వేల లీటర్ల ట్యాంకర్ వరకు అందుబాటులో ఉంటే ఎవ్వరైనా వాటర్‌బోర్డులో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

### ఫిల్లింగ్ స్టేషన్లు, ఫిల్లింగ్ పాయింట్లను పెంపు

ప్రస్తుతం వాటర్‌బోర్డు పరిధిలో 78 ఫిల్లింగ్ స్టేషన్లు ఉండగా.. దాదాపు 110 ఫిల్లింగ్ పాయింట్ల ద్వారా ట్యాంకర్లను నింపుతున్నారు. వచ్చే వేసవి నేపథ్యంలో వీటికి అదనంగా మరో 20 నుంచి 22 వరకు ఫిల్లింగ్‌స్టేషన్లను పెంచేందుకు అధికారులు పరిశీలిస్తున్నారు. గతేడాది 89ఫిల్లింగ్ స్టేషన్ల నుంచి 160ఫిల్లింగ్ పాయింట్ల ద్వారా ఆపరేటింగ్ చేశారు. వచ్చే వేసవికి కనీసం 100 ఫిల్లింగ్ స్టేషన్ల నుంచి 175ఫిల్లింగ్ పాయింట్ల ద్వారా ఆపరేటింగ్ చేసేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

| | ప్రస్తుతం | వేసవి డిమాండ్ |
|---|---|---|
| ట్యాంకర్లు | 900 | 1,000కి పైగా |
| ఫిల్లింగ్ స్టేషన్లు | 78 | 100 వరకు |
| ఫిల్లింగ్ పాయింట్లు | 110 | 175 |

### ఫిల్లింగ్ సమయం తగ్గేందుకు చర్యలు

వాటర్‌బోర్డుకు చెందిన వివిధ ఫిల్లింగ్ స్టేషన్లలో ఒక ట్యాంకర్ లోపలికి వచ్చి.. నీటిని నింపుకొని బయటికి వెళ్లేందుకు దాదాపు 8-10 నిమిషాలు పడుతుందని అంచనా వేశారు. ఈ సమయాన్ని 5 నిమిషాలకు తగ్గిస్తే ఒకరోజులో రెట్టింపు ట్రిప్పులను డెలివరీ చేసే అవకాశముందని, అందుకనుగుణంగా అన్ని ఫిల్లింగ్ స్టేషన్ల పరిసరాల్లో మార్పులు చేస్తున్నారు. ప్రస్తుతమున్న గతుకుల మట్టి రోడ్డు బదులు.. సీసీ రోడ్లను వేయనున్నారు. ఫిల్లింగ్ బే సరిగ్గా ఉండేందుకు కాంక్రీట్ వేసేందుకు కసరత్తు చేస్తున్నారు. లైటింగ్ సౌకర్యం, డ్రైవర్ల కోసం వెయిటింగ్ రూమ్‌లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రతి ఫిల్లింగ్ స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. ఖైరతాబాద్‌లోని వాటర్‌బోర్డు ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నారు. ప్రతి కదలికను పర్యవేక్షించేందుకు కార్యాచరణ చేపట్టారు.

# చెత్తను పీల్చే.. జటాయు

● గ్రేటర్‌లో వినియోగానికి జీహెచ్‌ఎంసీ నిర్ణయం
● ఆసక్తి ఉన్న ఏజెన్సీలు సంప్రదించాలని నోటిఫికేషన్ జారీ




జటాయు వాహనం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రోడ్ల పక్కన చెత్త తొలగింపునకు ప్రత్యేక వాహనాలను వినియోగించాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చిన చెత్తను పీల్చే యంత్రం 'జటాయు' పనితీరు మెరుగ్గా ఉండడంతో అద్దె ప్రాతిపదికన వాటిని వినియోగించాలని భావిస్తున్నారు. ఖైరతాబాద్ జోన్‌లో యేడాది కాలవ్యవధికి యంత్రం (వెహికిల్ మౌంటెడ్ లిట్టర్ పిక్కర్ మాచైన్) వినియోగం కోసం ఆసక్తి కలిగిన ఏజెన్సీలు సంప్రదించాలని కోరుతూ గురువారం బల్దియా నోటిఫికేషన్ జారీ చేసింది. నగరంలో బిన్‌లు అందుబాటులో లేకపోవడంతో రోడ్ల పక్కన పౌరులు ఇష్టారాజ్యంగా చెత్త వేస్తున్నారు. ఇది వాహనదారులు, పాదచారులకు ఇబ్బందికరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాల్లో చెత్తను తొలగించేందుకు ఈ యంత్రాలు వినియోగించాలని నిర్ణయించారు. శానిటైజేషన్ చేసేలా 10 లీటర్ల సామర్థ్యంతో కూడిన డబ్బా, మరో యంత్రమూ ఉండాలని జీహెచ్‌ఎంసీ పేర్కొంది. చిన్న రోడ్లలోనూ పని చేసే యంత్రాలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఇతర జోన్లలోనూ ఈ తరహా యంత్రాలను వినియోగిస్తామని ఓ అధికారి తెలిపారు.

### పనిచేసే విధానం..

వాహనంపై ఉండే యంత్రం చెత్తను లోనికి పీలుస్తుంది. ఆకులు, చెత్త, ప్లాస్టిక్, పేపర్లు, దుమ్ము, ఇసుక, సీసాలు, క్యాన్లు, కొబ్బరి బోండాలు తదితరాలు పైపు ద్వారా యంత్రంలో ఉండే ప్రత్యేక డబ్బాలోకి వెళ్తాయి.

# అన్నానగర్‌లో కుళ్లిన చికెన్ అమ్మకాలు

స్వాధీనం చేసుకున్న అధికారులు కేసు నమోదు



సికింద్రాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బర్డ్ ఫ్లూ వణికిస్తున్న నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు యంత్రాంగం అప్రమత్తమైంది. అన్నానగర్‌లోని ఓ చికెన్ దుకాణంపై ఫిర్యాదు అందగా వెంటనే ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి కంటోన్మెంట్ అధికారులు దాడులు జరిపారు. దాదాపు రెండు క్వింటాళ్ల వరకు పాడైన చికెన్‌ను గుర్తించారు. దుకాణం నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. కాగా గతంలో కూడా ఇదే దుకాణంపై ఫిర్యాదు రాగా, కంటోన్మెంట్ అధికారులు దాడి చేసి సీజ్ చేశారు. అయితే నిర్వాహకులు చాలా తెలివిగా

మిగతా 8వ పేజీలో..

# పోలీస్ కస్టడీకి మస్తాన్‌సాయి



మస్తాన్ సాయిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొస్తున్న దృశ్యాలు

నార్సింగ్/సైపాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న మస్తాన్ సాయిని నార్సింగ్ పోలీసులు గురువారం కస్టడీకి తీసుకున్నారు. సైబర్ క్రైం, లైంగిక దాడి, బ్లాక్‌మెయిలింగ్ వంటి కేసులో మస్తాన్‌సాయిని పోలీసులు ఈనెల 3న అరెస్ట్ చేసిన విషయం విదితమే. చంచల్‌గూడ జైలు నుంచి సాయంత్రం 4గంటల ప్రాంతంలో నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చిన మస్తాన్‌సాయిని మూడు రోజులు పాటు విచారించనున్నారు. పోలీసులు మస్తాన్‌సాయికి చెందిన హార్డ్‌డిస్క్‌ను ఓపెన్ చేసి, అందులో వివరాలు సేకరించనున్నారు. హార్డ్‌డిస్క్‌లో ఏముంది.. లావణ్య చెప్పినట్లు అశ్లీల రికార్డింగులు ఉన్నాయా? మొత్తం ఎన్ని వీడియోలు ఉన్నాయి? అన్న విషయంపై పోలీసులు ఆరా తీయనున్నారు. అయితే మస్తాన్‌సాయి పోలీసులతో సానుకూలంగానే ఉన్నట్లు, అన్ని వివరాలను వెల్లడించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. విచారణ అనంతరం నివేదికను కోర్టుకు సమర్పిస్తామని నార్సింగ్ పోలీసులు తెలిపారు.

### కోర్టులో తేల్చుకుంటా: లావణ్య



లావణ్య

పోలీసులు మస్తాన్‌సాయిని కస్టడీలోకి తీసుకున్న తర్వాత లావణ్య కోకాపేట్‌లోని తన నివాసంలో కొంత మంది మీడియా ప్రతినిధులతో ప్రెస్‌మీట్ నిర్వహించారు. పోలీసుల విచారణలో చాలా విషయాలు వెలుగు చూస్తాయన్నారు. ఆ తర్వాత అయా విషయాలపై తాను కోర్టుకు వెళ్లి తేల్చుకుంటానని చెప్పారు. రాజ్‌తరుణ్ కుటుంబానికి ఆమె ఈ సందర్భంగా క్షమాపణ తెలిపారు. తాను ఇంకోసారి మీడియా ముందుకు రానని, ఏ విషయమైనా కోర్టులో తేల్చుకుంటానని అన్నారు. సెప్టెంబర్‌లో డీఐతో ఓ కేసు విషయం మాట్లాడాలని.. అయితే, ఈ డీఐ అంశంలో తన అనుమతిలేకుండా చాలామంది వీడియోలు, వాయిస్ రికార్డులు ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు.

జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో ఇక కొత్త నిబంధనలు రానున్నాయి. పౌరులకు పారదర్శక సేవలు అందేలా, అక్రమాలకు తావు లేకుండా జీహెచ్‌ఎంసీ పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇళ్లు, ఆస్పత్రుల్లో జననాల నమోదుకు సంబంధించి రెండంచెల తనిఖీలను నిర్వహించనున్నారు. ఆస్పత్రుల్లో జనన మరణాల నమోదుపై ఇకనుంచి ఆడిట్ నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ప్రతి హోం బర్త్ సర్టిఫికెట్ జారీకి ఓటీపీని తప్పని సరి చేయనున్నారు.




# 'హోం బర్త్'లకు ఓటీపీ.. ఆస్పత్రుల్లో ఆడిట్..!

● జనన, మరణాల నమోదుకు రెండంచెల పరిశీలన
● రెసిడెంట్ డాక్టర్ ఆమోదంతో ఆన్‌లైన్‌లో వివరాలు
● ఆస్పత్రుల్లో నూతన విధానం అమలు
● జీహెచ్‌ఎంసీ హెల్త్ విభాగంలో సంస్కరణలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక మార్పులు చేసినా నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ ఆగకపోవడంతో జీహెచ్‌ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కమిషనర్ ఇలంబరిది తాజాగా ఆదేశాలు జారీ చేశారు. రెండంచెల పద్ధతిలో తనిఖీలను ముమ్మరం చేయాలని, ఆస్పత్రుల్లో జనన, మరణాల ఎంట్రీపై ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు.

హోం బర్త్(ఇంట్లో పుట్టిన) సర్టిఫికెట్ల జారీలో జరిగిన అక్రమాలకు చెక్ పెట్టేలా చర్యలు

మిగతా 8వ పేజీలో..

అత్యధిక జనన సర్టిఫికెట్లు జారీ అయిన టాప్-5 సర్కిళ్లు..

| సర్కిల్ | ఆస్పత్రిలో జనన సర్టిఫికెట్లు | హోం బర్త్ |
|---|---|---|
| మెహిదీపట్నం | 14475 | 6 |
| గోషామహల్ | 10120 | 1 |
| చార్మినార్ | 8786 | 1 |
| బేగంపేట | 8211 | 2 |
| గాజులరామారం | 6929 | 2 |
| అత్యల్పంగా సర్టిఫికెట్లు జారీ అయిన సర్కిళ్లు.. | | |
| ముషీరాబాద్ | 498 | 1 |
| అల్వాల్ | 629 | 2 |
| సికింద్రాబాద్ | 1161 | 0 |
| ఆర్‌సీ పురం, పటాన్‌చెరు | 1303 | 0 |
| యూసుఫ్‌గూడ | 1472 | 39 |
| అత్యధిక మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ అయిన సర్కిళ్లు.. | | |
| బేగంపేట | 8178 | 577 |
| ఖైరతాబాద్ | 4298 | 571 |
| గోషామహల్ | 4027 | 526 |

పారిశ్రామిక వేత్త హత్య కేసు

# నిందితుడు కూడా..

పంజాగుట్ట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పారిశ్రామిక వేత్త అయిన వెలమాటి చంద్రశేఖర జనార్దన్‌రావును దారుణంగా హత్య చేసిన ఘటనలో చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న నిందితుడు కీర్తి తేజను(29)ను పంజాగుట్ట పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. నగరంలో ఇటీవల సంచలనం సృష్టించిన పారిశ్రామిక వేత్త హత్య కేసులో నిందితుడు

మిగతా 8వ పేజీలో..

## 17న నగరానికి గోదావరి జలాలు బంద్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): నగర దాహార్తి తీర్చడంలో కీలకమైన గోదావరి జలాల సరఫరా ఈ నెల 17వ తేదీన నిలిచిపోనుంది. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ ఫేజ్-1లోని కొండపాక పంపింగ్ స్టేషన్ వద్దనున్న మరమ్మతులు జరగనున్న దృష్ట్యా 17న ఉదయం ఆరు గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు నీటి సరఫరా నిలిచిపోతుందని వాటర్‌బోర్డు అధికారులు ప్రకటించారు.


వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30


విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.45,11.30,2.30,5.00,10.30
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.20,1.00,4.05,7.10,10.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.40,4.30,7.40,10.20
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.10,2.00,4.40,7.30,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,1.50,5.00,7.50,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,7.50,10.45
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.20,2.10,8.00,10.50
సినిమాస్ - బాలానగర్ 11.20,2.10,8.00,10.50
సినిమాస్ - చందానగర్ 11.20,2.10,8.00,10.50

ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.00,5.05,7.40,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.20,1.10,5.10,8.00,10.50
ఎం.పి మాల్ - కాచిగూడ 10.35,1.55,4.45,7.30,10.20
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,12.45,4.50,7.40,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.35,7.30,10.25
ఏషియన్ రాధిక - కాప్రా 1.30,4.30,10.15
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.20,4.35,7.40,10.25
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.40,4.35,7.30,10.25
షా షహెన్‌షా - చింతల్ 11.00,2.00,7.00
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.45,2.15,5.15,8.00,11.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.35,4.30,7.25,10.20
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00,2.00,5.00,8.00,11.00

| | | |
|---|---|---|
| వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30 | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00 |
| లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 9.45pm | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00 | సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15 |
| శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30 | శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15 | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00 |
| మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30 | ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00 | శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్ 11.00,2.00,6.00,9.00 |
| అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00 | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.15 |
| తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00 |
| సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15 | లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00 |

విజయవంతమైన 2వ వారం




రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.15,6.30,9.15

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.45pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.20am
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.20pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.40pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 12.50pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.10am
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.50pm
సినిమాస్ - బాలానగర్ 4.50pm
సినిమాస్ - చందానగర్ 1.50pm
PVR ఎస్ 2 సినిమాస్ - వరంగల్ 4.40pm
PVR వేణు మాల్ - నిజామాబాద్ 7.55pm
PVR సినిమాస్ - ఆర్మూర్ 7.40pm
మీరజ్ సినిమాస్ - రాయచూర్ 4.50pm
KPS ఆదిత్య 70 - ఖమ్మం | వెంకటేశ్వర 70 - కరీంనగర్ | ప్రియా 35 - కామారెడ్డి
SRI LAKSHMI PICTURES 9885291789 / 9701690444

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో
నేడే విడుదల




దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.00 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30 | తాట్కూరి 70 - ఇసిఐఎల్ 11.15,6.15

ఏషియన్ సత్యం - అమీర్‌పేట 4.30,10.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.10,8.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.30,4.25
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.00,7.50
ఎం.పి మాల్ - కాచిగూడ 4.15pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40,4.40,7.40
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.50,7.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.20,10.40
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 1.05pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05,7.45,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.50pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.50,7.50
PVR గలేరియా - పంజాగుట్ట 4.50,10.50
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.50,7.50
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.45,7.15
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.40pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.45pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 7.10pm
సినిమాస్ - బాలానగర్ 7.20pm
సినిమాస్ - చందానగర్ 7.10pm
సినీటౌన్ - మియాపూర్ 1.30pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30pm
మూవీటైమ్ - అమీర్‌పేట 1.30pm
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 5.00pm
స్కైమాల్ - సనత్‌నగర్ 1.00pm
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 5.15pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.35pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.40pm
మంత్రామాల్ - అత్తాపూర్ 1.10,8.10
సుధా - శాలిబండ 5.00pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.00,11.05
టివోలి - సికింద్రాబాద్ 4.50pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30,10.25
సినీ ప్లానెట్ - కొంపల్లి 7.30pm
సినీస్క్వేర్ - ఉప్పల్ 10.25,7.20
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 7.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25pm
లక్ష్మీకళ - మూసాపేట 11.00,4.25
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35,7.20
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.45pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 11.00,2.00,5.00
GEETHA FILM DISTRIBUTORS

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల




సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ 70 - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am
PVR గలేరియా - పంజాగుట్ట 2.25pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.00am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.35pm
Cinepolis టి.ఎస్.ఆర్ మాల్ - కొంపల్లి 2.00pm
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00am
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 1.40pm
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.10am

| | | | |
|---|---|---|---|
| PVR ఎస్ 2 - వరంగల్ | సినిమాస్ - ఆర్మూర్ | శివసాయి 70ఎంఎం - బిజా | వెంకటేశ్వర థియేటర్ - కోదాడ |
| శ్రీదేవి - హన్మకొండ | తిరుమల - మహబూబ్‌నగర్ | రాఘవేంద్ర 70 - మక్తల్ | వెంకటేశ్వర థియేటర్ - బొమ్మనాద |
| శ్రీనివాస - కరీంనగర్ | వెంకటేశ్వర 70 - వనపర్తి | జయ డీలక్స్ - పరకాల | శ్రీనివాస 70 - చొప్పదండి |
| గీతా - నిజామాబాద్ | భవాని 70 - కొత్తకోట | తిరుమల థియేటర్ - గజ్వేల్ | తార్ 70 ఎ/సి - పాల్వంచ |
| వేణుమాల్ - నిజామాబాద్ | హరిహర క.మం - జమ్మికుంట | శాంతి థియేటర్ - మట్రిపెద | అంజిరెడ్డి 70 - చౌటుప్పల్ |
| GHR కాంప్లెక్స్ - కోదాడ | వెంకటేశ్వర 70 - తిరుమలగిరి | తిరుమల థియేటర్ - ములుగు | DEEPA ARTS |

విజయవంతమైన 2వ వారం




సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

| | | |
|---|---|---|
| భ్రమరాంబ - కూకట్‌పల్లి | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | జగదాంబ 70 - ఘట్‌కేసర్ |
| అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి | ఈశ్వర్ - అత్తాపూర్ | వర్తకి 70 ఎ/సి - అల్వాల్ |
| కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ | రంగ 70ఎంఎం - జీడిమెట్ల | సెన్సేషన్ సుప్రీమ్ - ఖైరతాబాద్ |
| ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ | సంగీత - ఆర్.సి.పురం | స్వప్న 70ఎంఎం - కాటేదాన్ |
| శ్రీలక్ష్మి 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ | శ్రీరమణ 70 - అంబర్‌పేట్ | శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ |
| సంపూర్ణ 70 - వనస్థలిపురం | తాట్కూరి 70 - ఇసిఐఎల్ | ముకుంద్ 70 - మేడ్చల్ |
| విమల్ - బాలానగర్ | వైజయంతి 70 - నాచారం | సాయిపూజ 70 - సూరారం |
| శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి | శివశక్తి 70 - కాప్రా | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ |
| రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | శ్రీదేవి 70 - చిలకలగూడ | శెట్టి సినిమాస్ - నారపల్లి |
| BR హైటెక్ - మాదాపూర్ | | వెంకటేశ్వర - గుమ్మడిదల |

ఏషియన్ సత్యం - అమీర్‌పేట | PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి | బిఎస్ఆర్ మాల్ - కొంపల్లి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | PVR అట్రియమ్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
GEETHA FILM DISTRIBUTORS

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.25pm
జె.పి. సినిమాస్ - చందానగర్ 4.25pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,2.25,5.05
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 1.05pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.40pm
Cinepolis టి.ఎస్.ఆర్ మాల్ - కొంపల్లి 2.20pm
Cinepolis శాలినీ శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.50pm
Cinepolis మీరజ్ సినిమాస్ - చందానగర్ 1.50pm

PVR ఎస్2 - వరంగల్ | శ్రీనివాస - కరీంనగర్ | PVR వేణుమాల్ - నిజామాబాద్ | PVR సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | AVD తిరుమల - మహబూబ్‌నగర్
SRI LAKSHMI JYOTHI CREATIONS THRO RAJA RAJESHWARI FILMS 7702777715/9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45am
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.35pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.35pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.40pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45pm
ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.20pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm
మూవీటైమ్ - అమీర్‌పేట 2.00pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.20am
టివోలి - సికింద్రాబాద్ 1.50pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 8.15pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 11.00am
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.10pm
GLOBAL CINEMAS RELEASE




MUKTA A2 RAMAKRISHNA 35MM ABIDS | ASIAN MUKTA A2 SENSATION KHAIRATABAD
AMB CINEMAS GACHHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS | APARNA CINEMAS NALLAGANDLA
PVR-INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | PRISM MALL- GACHIBOWLI | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MADINAGUDA | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI
Cinepolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL | TNR MALL - KOMPALI
MIRAJ: SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI
ASIAN: CINE PLANET - KOMPALLY | CINE SQUARE - UPPAL | SIVA GANGA - DSKN | CINEPRIDE SHASHIKALA - MOOSAPET | SHA SHAENSHA - CHINTAL | M CUBE MALL - ATTAPUR | RADHIKA - KAPRA | MUKTA CINEMA A2 MJR CINEMAS | SWAPNA - KATEDAN |
GACHHIBOWLI | AMEERPET | SKY MALL-SANATHNAGAR | AAA CINEMAS AMEERPET
TIVOLI SECUNDERABAD | MOVIE MAX AMR MALL - MOULALI
INDRA VENKATARAMANA COMPLEX - KACHIGUDA | J PRASAD MADINAGUDA | SAI PUJA SURARAM
PVR S2 (Warangal) | ASIAN SRIDEVI MULTIPLEX (Hanamkonda, Warangal) | ASIAN USHA PRASAD (Nizamabad) | PVR VENU MALL (Nizamabad) | NATRAJ THEATRE (Nizamabad) | AVD MULTIPLEX (Mahaboobnagar) | AVD MULTIPLEX (Mahaboobnagar) | VITROSS (Miryalaguda) | ASIAN SAI RAM (Khammam) | MAHESHWARI THEATRE (Adilabad) | SVC GEMINI Manchiriyal) | MUKTA A2 CINEMAS SRINIVASA (Karimnagar) | PVR CINEMAS (Armoor) | SHETTY MULTIPLEX (Gulbarga) | INOX ORCHID MALL (Gulbarga) | INDRA CINEMAS SAPNA MALL (Bidar) | MIRAJ CINEMAS (Raichur) | YADAGIRI THEATRE (Santosh Nagar).

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | నెక్లెస్ సత్వ - కవాడిగూడ | సినిమాస్ - బాలానగర్ |
| ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినిమాస్ - చందానగర్ |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మంజీరామాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్ |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట |
| PVR గలేరియా - పంజాగుట్ట | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | టి.ఎస్.ఆర్ - కొంపల్లి | స్కైమాల్ - సనత్‌నగర్ |
| PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | టివోలి - సికింద్రాబాద్ |
| PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| PVR అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్ |
| PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| ఎం.పి మాల్ - కాచిగూడ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| జిఎస్ఎమ్ - మదీనగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |


GLOBAL CINEMAS RELEASE మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 5వ వారం




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm | తాట్కూరి - ఇసిఐఎల్ 2.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.40,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.20,7.15
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.20pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.30,7.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 1.50,7.50
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 7.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.50,10.50
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.15pm
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.40pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.40pm
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 1.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.00pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.15pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 4.50pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.20pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.50pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.40pm
మంత్రామాల్ - అత్తాపూర్ 10.55pm
టి.ఎస్.ఆర్ - కొంపల్లి 4.35,10.35
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 8.05pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.40pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.40,7.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm
సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30,10.20
ఏషియన్ రాధిక - కాప్రా 4.15pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.20pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00pm
సినిమాస్ - బాలానగర్ 4.20pm
సినిమాస్ - చందానగర్ 5.00pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.45pm
మూవీటైమ్ - అమీర్‌పేట 7.30pm
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.30pm
టివోలి - సికింద్రాబాద్ 7.40pm
లక్ష్మీకళ - మూసాపేట 11.15,2.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 1.30,7.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30,10.20
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.55,4.55,7.55




INDRA VENKATARAMANA PADMAVATHI - KACHIGUDA
MUKTA A2 RAMAKRISHNA 70MM - ABIDS
TARAKARAMA CINEPLEX - KACHIGUDA
MAHALAXMI - KOTHAPET | SREERAMANA DIGITAL - AMBERPET | PRASADS MULTIPLEX - NTR GARDENS | AMB CINEMAS - GACHIBOWLI | **PVR - INOX CINEMAS: -** NEXUS MALL - KUKATPALLY | IRRUM MANZIL - KHAIRTABAD|INORBIT MALL - MADHAPUR | PRESTON PRIME - GACHIBOWLI | ICON - HITECH CITY | R.K.COMPLEX - BANJARAHILLS | PLAY HOUSE HYDERABAD NEXT GALLERIA - PUNJAGUTTA | HYDERABAD NEXT GALLERIA - MOOSRAMBAGH | CENTRAL MALL - PUNJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | ATRIUM MALL- GACHIBOWLI | GVK MALL - BANJARAHILLS | MAHESHWARI PARMESHWARI MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | **MIRAJ CINEMAS :** SHALINI SHIVANI - DILSUKHNAGAR | CENTRAL MALL - BALANAGAR | RAGHAVENDRA - MALKAJGIRI | CINETOWN - MIYAPUR | JP CINEMAS - CHANDANAGAR | **CINEPOLIS:** MANTRA MALL - ATTAPUR | LULU MALL - KUKATPALLY | DSL MALL - UPPAL | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | TNR NORTH CITY - KOMPALLY | **ASIAN CINEMAS:** CINESQUARE - UPPAL | RADHIKA - KAPRA | M CUBE MALL - ATTAPUR | MJR SQUARE - NARAPALLY | SHIVAGANGA - DILSUKHNAGAR | CINEPLANET - KOMPALLY | GPR - KUKATPALLY | LAXMIKALA CINEPRIDE - MOOSAPET | SHA SHEHANSHA - HMT ROAD CHINTAL | MUKTA A2 SENSATION - KHAIRTABAD | SWAPNA - KATEDAN | CINEMART - R.C.PURAM | CINETOWN INDRA / NAGENDRA - KARMANGHAT | J PRASAD MULTIPLEX - MADANIGUDA | TIVOLI CINEMAS - SEC'BAD | APARNA CINEMAS - NALLAGANDLA | AAA CINEMAS - AMEERPET | PLATINUM MOVIE TIME - GACHIBOWLI | PLATINUM MOVIE TIME - AMEERPET | MOVIEMAX AMR MALL - SECUNDERABAD | MOVIE TIME CINEMAS SKYMALL - ERRAGADDA X ROADS

# రేపటి నుంచి పహాడిషరీఫ్‌లో ఉర్సు ఉత్సవాలు


పహాడిషరీఫ్ గుట్టపై దర్గా

పహాడిషరీఫ్ ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) దక్షనది రాష్ట్ర లోనే ప్రాఖ్యాతి గాంచిన పహాడిషరీఫ్‌లోని హజరత్ సయ్యద్ బాబా షర్ఫుద్దీన్ సాహెబ్ ఖిబలా సాహెర్ వరి ఉర్సు ఉత్సవాలు ఈ నెల 15 నుంచి మార్చి 21 వరకు కొన సాగుతాయని మూతవల్లి పిర్జాదా ఫరీదుద్దీన్ సాహెర్వరి ఖాద్రి తెలిపారు. ఈ నెల 15న దర్గాను శుద్ధి చేస్తారని అదే రోజు రాత్రి 12 గంటలకు బాలాపూర్‌లో బాబా షర్ఫుద్దీన్ నివాసం ఉన్న ప్రాంతం నుంచి సండల్ ఊరేగింపు బయలు దేరి కొత్తపేట్, వెంకటాపూర్, బిస్మిల్లా కాలనీ, షాహీన్ నగర్,వాదీ ఏ హుదా, జల్ పల్లీ గేట్,గుండా 16 న ఉదయం పహాడిషరీఫ్ దర్గాకు సండల్ ఊరేగింపు చేరుకుంటుంద న్నారు. సండల్ దర్గాకు సమర్పణ అనంతరం అన్నదానం, సాయంత్రం డిపారాధన (చిరాగన్ )ఉంటాయన్నారు. 17న ఖురాన్ పఠనం, 18న నిజాం ట్రస్ట్ ఆధ్వర్యంలో పంజెష నుంచి పహాడిషరీఫ్ దర్గాకు సండల్, 19న ఉదయం నిజాం ట్రస్ట్ సండల్ సమర్పణ సాయంత్రం ఖాసీదా బుర్ద షరీఫ్ పఠనం ఉంటుందన్నారు. 21న దీపారాధన పహాడిషరీఫ్ పోలీసుస్టేషన్ నుంచి సర్కారీ సండల్ సమర్పిస్తారు. ఖురాన్ పఠనంతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయి.

**ఉర్సుకు అన్ని ఏర్పాట్లు...**

ఉర్సుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబందులు కలుగకుండా మున్సిపాలిటి తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్రామ్ తెలిపారు. ఆర్టీసీ, వాటర్ వర్క్స్, విద్యుత్, హెల్త్, అగ్నిమాపక. పోలీస్ శాఖ, అధికారులతో సమావేశం నిర్వహించి ఏర్పాట్లు చేశామని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న సంపూర్ణానంద అవధూత

## నేటి నుంచి యోగా శిక్షణా తరగతులు

బర్కత్‌పుర, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఆనందమార్గ ప్రచార సంఘం ఆధ్వర్యంలో యోగాపై 14, 15, 16వ తేదీలలో మూడు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆనందమార్గ ప్రచార సంఘం ప్రతినిధులు ఆచార్య సంపూర్ణానంద అవధూత. ఆచార్య రాజేష్ ఆనంద్ అవధూత, ఆచార్య దివ్యేస్మీ సానంద్ అవధూత, ఏ.హన్మంత్‌లు తెలిపారు. సైదాబాద్ లక్ష్మీనగర్ కాలనీలోని ఆనందమార్గ ఆశ్రమంలో ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణా తరగతులలో పాల్గొనదలచిన వారు 8944934974 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని వారు కోరారు.

## అర్హులైన వారు రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి


రేషన్‌కార్డు ఫారాలను అందజేస్తున్న శైలేష్ కురుమ

గోషామహల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని గోషామహల్ నియోజకవర్గం బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి శైలేష్ కురుమ అన్నారు. గురువారం ఆయన డివిజన్ పరిధిలో ఇంటింటికి తిరిగి రేషన్‌కార్డు ఫారాలను అందజేశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు ప్రామాణికం కాబట్టి ప్రతి ఒక్కరూ కార్డు పొందాలన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో వ్యక్తికి 10 రోజుల జైలు

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్‌లో నాలుగు సార్లు పట్టుబడిన ఓ వ్యక్తికి న్యాయస్థానం పది రోజుల జైలుశిక్ష, రూ.3,300 జరిమానా విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చాంద్రాయణగుట్ట బాబానగర్‌కు చెందిన గులామ్ ఖలీల్ కుమారుడు మహ్మద్ అష్రఫ్(45) డ్రైవర్. ఇతను వరుసగా నాలుగుసార్లు మద్యం మత్తులో వాహనాలు తాగుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. ఫలక్‌నుమా, అసిఫ్‌నగర్, చాంద్రాయణగుట్ట, గోషామహల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లలో ఇతనిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదై ఉన్నాయి. ఈ నెల 12న నాంపల్లి మనోరంజన్ కాంప్లెక్స్‌లోని న్యాయస్థానంలో హాజరుపర్చగా న్యాయమూర్తి అతనికి 10 రోజుల జైలు, రూ.3,300 జరిమానా విధించారు.

## సంప్రదాయాలకు విరుద్ధమైన వాలంటైన్స్‌డే వద్దు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు

మంగళ్‌హాట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి 14 అంటే కేవలం వాలంటైన్స్ డే మాత్రమే కాదు... దేశ రక్షణలో వీరమరణం పొందిన పుల్వామా అమరవీరుల సంస్మరణ దినం అని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు పేర్కొన్నారు. గురువారం కోఠిలోని వీహెచ్‌పీ కార్యాలయంలో ఫిబ్రవరి 14న అమరువీరుల సంస్మరణ దినం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని క్యాండిల్ ర్యాలీలు నిర్వహించి అమరవీరులను సంస్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రేమ ముసుగులో వికృత చేష్టలకు పాల్పడుతున్న యువత కళ్లు తెరచి బుద్ధితో వ్యవహరించాలన్నారు. సమావేశంలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు కళ్లెం రాజేందర్‌రెడ్డి, గిరిధర్, అఖిల్, మోహన్, ఎర్ర రాఘవేందర్, సుధాకర్, రాజేందర్‌రెడ్డి, రాము నాయుడు, రాహుల్, రాజేందర్, పవన్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్‌కు ఘన నివాళి


రవిదాస్ మహారాజ్‌కు నివాళులర్పిస్తున్న మోచీ సంఘం నాయకులు

మదీన, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బహదూర్‌పురా తాడ్‌బన్‌లోని మోచీ కాలనీలో మోచీ సంఘం ఆధ్వర్యంలో గురువారం మోచీల కుల గురువు సంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సింది స్వామి, సెక్రెటరీ పెంటయ్య, భైరి వినోద్ నాయక్, ఆర్.ధన్‌రాజ్, భైరి మురళీ, భైరి రాజ్‌కుమార్, సింది సుభాష్, వి.మోహన్, ఆర్.సుధాకర్, ఎస్.రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షల భయం పోగొట్టాలి


ఇంటర్ బోర్డు అధికారికి వినతిపత్రం ఇస్తున్న లింగంగౌడ్

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మార్చి 5 నుంచి ఇంటర్మీడియేట్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థుల్లో ఆందోళనను పోగొట్టేందుకు మానసిక నిపుణుల చేత కౌన్సిలింగ్ ఇప్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. గురువారం ఆయన నాంపల్లిలోని ఇంటర్మీడియేట్ బోర్డు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ జయప్రదను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్, ఓయూ జేఏసీ ప్రెసిడెంట్ బండి నరేశ్, మాల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రమోహన్ రాయ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు గోదా రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన విజయ్‌కుమార్‌కు సన్మానం


విజయ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

గోషామహల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్వామి దయానంద్ నగర్ బస్తీ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన విజయ్ కుమార్‌ను బుధవారం జాంబాగ్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు అనిల్‌కుమార్, శ్రీ నివాస్ గౌడ్, సాయి, రాములు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఆయన విజయ్‌కుమార్ మాట్లాడుతూ, బస్తీలోని సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.


మహాకుంభమేళాలో పవిత్ర స్నానం ఆచరించిన మల్కాజ్‌గిరి ఎంపీలు ఈటల రాజేందర్, బీబీ పాటిల్‌కు స్వాగతం పలుకుతున్న నమో వందేగోమాతరం ఆల్ ఇండియా ప్రెసిడెంట్ పెరిక సురేశ్. కమలేశ్ ఆచార్య స్వామిజీ. చిత్రంలో నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, గిరివర్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రావు, నందకిశోర్, బద్దం మహిపాల్‌రెడ్డి తదితరులు

- అఫ్జల్‌గంజ్, ఆంధ్రజ్యోతి

# దోపిడీ కేసులో పాత నేరస్థులు అరెస్ట్

- బెదిరించి డబ్బు, ఫోన్ లాక్కున్న వైనం
- అరెస్ట్ చేసిన డబీర్‌పురా పోలీసులు


కేసు వివరాలు వెల్లడిస్తున్న మలక్‌పేట ఏసీపీ జి శ్యామ్‌సుందర్

హైదరాబాద్ సిటీ/చార్మినార్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాత్రి సమయంలో ఒంటరిగా ఉన్న ర్యాపిడో డ్రైవర్‌ను కొట్టి, డబ్బు, మొబైల్ కాజేసిన కేసులో నలుగురు పాత నేరస్థులతోపాటు మైనర్‌ను అరెస్ట్ చేశారు. డబీర్‌పురా పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మలక్‌పేట ఏసీపీ శ్యామ్‌సుందర్ కేసు వివరాలు వెల్లడించారు. యాకుత్‌పురాకు చెందిన మహ్మద్ అబ్దుల్లా (22)పై చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడు కేసులున్నాయి. సంతోష్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఆయూబ్ (29)పై 9 కేసులతోపాటు చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది. రెయిన్‌బజార్‌కు చెందిన సోహిల్ ఖాన్(23)పై జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తలాబ్‌కట్టకు చెందిన సయ్యద్ ఒబిర్ (25)పై 3 కేసులున్నాయి, వీరితోపాటు బార్కస్ చెందిన ఫరీద్, యాకుత్‌పురాకు చెందిన విశాల్‌తోపాటు బాలుడు జట్టుకట్టారు. ఒంటరిగా ఉన్న వారిని బెదిరించి, కొట్టి దోపిడీలు చేస్తున్నారు. ఈనెల 11న ఈదీబజార్‌కు చెందిన ఓలా బైక్ రైడర్ మహ్మద్ వహీదుద్దీన్(22) డబీర్‌పురా ప్రాంతంలో ఒంటరిగా కనిపించాడు. వెంటనే అతడిని చుట్టుముట్టిన నిందితులు భయపెట్టి, కొట్టి అతడి వద్ద ఉన్న రూ.5 వేలు తీసుకున్నారు. ఏటీఎం పిన్ నెంబర్ తీసుకొని ఖాతాలో ఉన్న రూ. 3 వేలు విత్‌డ్రా చేసుకున్నారు. చివరగా ఫోన్ తీసుకొని కొట్టి పంపారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న డబీర్‌పురా పోలీసులు అబ్దుల్లా, అయూబ్, సోహిల్ ఖాన్, ఒబిర్‌తోపాటు మైనర్‌ను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు ఫరీద్, విశాల్‌లు పరారీలో ఉన్నారని ఏసీపీ తెలిపారు. నిందితుల నుంచి 7 మొబైల్‌ఫోన్లు, దోపిడీకి వినియోగించిన యాక్టీవా, రూ. 3 వేలు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా యాక్టీవా వాహనాన్ని చోరీ చేసిన కేసులో లాల్‌కట్ట జీరోగల్లీకి చెందిన పాతనేరస్థుడు సయ్యద్ ఒబిర్‌తోపాటు అతడికి సహకరించిన షరీఫ్ ఉస్మాన్ యమానీలను పోలీసులు అరెస్ట్ చేశారు. దోపిడీ కేసులో నిందితుడిగా ఉన్న సయ్యద్ ఒబిర్ బైక్ చోరీలకు కూడా పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు.


ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసిన రాజేంద్రనగర్ కాంగ్రెస్ నాయకులు

## శ్మశానవాటికలో బోరు వేయించండి

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ శ్మశానవాటికలో బోరు వేయించాలని కోరుతు గురువారం రాజేంద్రనగర్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను మైలార్‌దేవుపల్లిలోని ఆయన నివాసంలో కలసి విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ బస్తీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.శ్రీకాంత్ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు వర్రి లలిత్, రాపోలు సత్తయ్య, పత్యార రాజు, ఎం.ఎ నయీమ్, పత్యార నర్సింహ్మ, పంబాల రాజు, సి.రవి, రఫీక్, నిఖిల్, మనోహర్ తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు. శ్మశానవాటికలో బోరు లేకపోవడంతో రెండు సంవత్సరాలుగా ఎవరైన మరణించినపుడు నీటి ట్యాంకర్‌పై ఆధారపడాల్సి వస్తుందన్నారు. తదితర సమస్యలపై చర్చించారు. దానికి ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ సానుకూలంగా స్పందించారు. సాధ్యమైనంత త్వరగా రాజేంద్రనగర్‌లో అభివృద్ధి పనులు చేయిస్తానన్నారు.


బుద్వేల్ భాగవతిగూడలో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్

## భాగవతీగూడలో కార్పొరేటర్ పర్యటన

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ డివిజన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ తెలిపారు. బుద్వేల్ భాగవతిగూడలో గురువారం ఉదయం ఆమె పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు రాజ్‌కుమార్ యాదవ్, రాందాస్, సూర్యప్రకాశ్ రెడ్డి, శ్రీనివాస్, మధు, డి.ప్రవీణ్, పి.బాల్‌రెడ్డి, వెంకట్ తదితరులు తమ బస్తీలో విద్యుత్ స్తంబాలు చాలా వరకు రోడ్డు మధ్యలో ఉన్నాయని, కొన్ని ఒంగిపోయి ఉన్నాయని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని బాగు చేయించి వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ మాట్లాడుతూ భాగవతిగూడ లో రూ. 38 లక్షలతో సీసీ రోడ్డు పనులు మంజూరు అయ్యాయని, వాటిని త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. రాజేంద్రనగర్ డివిజన్‌లో కోట్లాది రూపాయల పనులు జరుగుతున్నాయన్నారు. చాలా బస్తీలలో డ్రైనేజీ సమస్యలు పూర్తయ్యాయని గుర్తు చేశారు. నిత్యం ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు.

## జాతీయ వాలీబాల్ పోటీలకు అత్తాపూర్ నివాసి

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 18 నుంచి చెన్నైలో జరుగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ వాలీబాల్ జాతీయ క్రీడల పోటీలలో అత్తాపూర్ లక్ష్మీరామ్ హరన్ అపార్ట్‌మెంటుకు చెందిన పుంజాల చంద్రదేవరాజ్ ఎంపికైనారు. సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కోఆర్డినేషన్ కమిటీ, రీజినల్ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో ఈ ఎంపిక జరిగింది. చంద్ర దేవరాజ్ ప్రస్తుతం ఆదాయ పన్ను శాఖలో టక్స్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్నారు.

## బడ్జెట్‌లో 15 శాతం విద్యకు కేటాయించాలి

పహాడిషరీఫ్ ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని బాలబాలికల ఉజ్వల భవిష్యత్ కోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బడ్జెట్లో 15 శాతం నిధులు విద్యకు కేటాయించాలని తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు బర్కత్ అలీ, సరిత డిమాండ్ చేశారు. గురువారం పహాడిషరీఫ్‌లో సమాఖ్య ఆధ్వర్యంలో బాలికలకు హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలలు, కళాశాలకు వెళ్లే బాలబాలికలకు ప్రభుత్వం ఉచిత రవాణా ఏర్పాటు చేయాలన్నారు. విద్యాహక్కును 18 సంవత్సరాల బాలబాలికలకు విస్తరిస్తూ ప్రభుత్వం చట్టం చేయాలని కోరారు. సదస్సులో సమాఖ్య ప్రతినిధులుపాలు పాఠశాల కళాశాల, విద్యార్థినిలు పాల్గొన్నారు.


గోధుమల లోడ్‌తో ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

## 20 క్వింటాళ్ల రేషన్ గోధుమలు సీజ్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ సర్కిల్ చింతల్‌మెట్‌లో 20 క్వింటాళ్ల రేషన్ గోధుమల లోడ్‌తో వెళుతున్న టాటా ఏస్ వాహనం (టీఎస్ 13 యుసీ 7966)ను రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు గురువారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. వాహనాల తనిఖీ చేస్తున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులకు గోధుమల లోడ్‌తో వెళ్తున్న వాహనం కనిపించగా డ్రైవర్ సయ్యద్ రషీద్ (46)ను ఆపి ప్రశ్నించారు. రేషన్ దుకాణాలలో ప్రజలు తీసుకున్న గోధుమలను ఎక్కువ ధరకు వారి నుంచి కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్‌లో మరింత ఎక్కువ ధరకు అమ్మడానికి తీసుకువెళుతున్నట్లు తెలిపాడు. గోధుమల లోడ్ ఆటోను సీజ్ చేసి అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు.


బాపూఘాట్ వద్ద మంజీరా పైప్‌లైన్ పగిలిన దృశ్యం

## మంజీరా పైప్‌లైన్ లీకేజీ

కార్వాన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): లంగర్‌హౌజ్ బాపూఘాట్ వద్ద రెండు నెలలుగా మంజీరా పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడింది. జలమండలి అధికారులు సకాలంలో స్పందించి మరమ్మతులు చేయకపోవడం శోచనీయం. అసలే వేసవికాలం, తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటుందన్న నేపథ్యంలో అధికారులు గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాల్సింది పోయి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో విలువైన తాగునీరు రోడ్డు పాలు అవుతుందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చొరవతీసుకొని మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్, గంజాయి, డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా

- డ్రగ్స్ డిస్పోజల్‌తోపాటు వాహనాలు వేలం వేయండి
- సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ దశరథ్


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి ఎక్సైజ్ కమిషనర్ దశరథ్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని అరికట్టినపుడే మద్యం అమ్మకాలు పెరగుతాయని, అందువల్ల అక్రమ మద్యంపై నిఘా పెట్టాలని రంగారెడ్డి ఎక్సైజ్ కమిషనర్ దశరథ్ అన్నారు. గంజాయి, డ్రగ్స్‌తోపాటు నాన్‌డ్యూటీ పెయిడ్ విక్రయాలపై కూడా గట్టి నిఘా పెట్టాలని సూచించారు. అబ్కారీ భవన్‌లో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎక్సైజ్ అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. గత నెలలో ఎక్సైజ్ అధికారుల పనితీరును పరిశీలించడంతోపాటు మరింత మెరుగ్గా పనిచేయాలని సూచించారు. డిస్పోజల్ కమిటీ అనుమతి తీసుకొని పలు స్టేషన్‌లలో నిల్వ ఉంచిన గంజాయి, డ్రగ్స్‌ను దహనం చేయడంతోపాటు సీజ్ చేసిన వాహనాలను వేలం వేయాలని సూచించారు. సమావేశంలో డీసీతో పాటు అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్, శంషాబాద్, సరూర్‌నగర్, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెంట్లు కృష్ణప్రియ, ఉజ్వల రెడ్డి, ఫయాజోద్దీన్, నవీన్, విజయ భాస్కర్ లతోపాటు ఏఈఎస్, ఎస్‌హెచ్‌ఓలు, ఎస్సైలు పాల్గొన్నారు.




మరిన్ని మెహిదీపట్నం జోన్ వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్‌ఎల్ https://ejyothy.com/iise7xbలో చదవండి.
**Note:** Andhrajyothi.com/editions/hyd/set-6 abids, mehadipatnam, charminarలో చూడగలరు.
**నోట్:** htpps://epaper.andhrajyothy .comలో లాగిన్ అయిన తరువాత క్యూఆర్‌కోడ్‌ని స్కాన్ చేయగలరు.


కాళిమాత దేవాలయ భూమి సందర్శించిన బీజేపీ నాయకులు

## ఆలయ భూములను కాపాడండి

- దేవాదాయ శాఖను కోరిన బీజేపీ నాయకులు

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): డంపింగ్ యార్డుగా మారిన ఉప్పుగూడ బయ్యలాల్ నగర్ కాళిమాత దేవాలయ భూమిని కాపాడాలని చాంద్రాయణగుట్ట నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఎడ్ల పండరినాథ్, లలితబాగ్ డివిజన్ అధ్యక్షుడు మధుసూదన్‌లు గురువారం దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ జ్యోతికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పండరీనాథ్ మాట్లాడుతూ బయ్యలాల్ నగర్ కాళిమాత దేవాలయనికి చెందిన సుమారు ఏడూ ఎకరాల భూమిలో కొన్ని నెలల నుంచి కొందరు వ్యక్తులు ప్లాస్టిక్ వేస్ట్, ఐరన్ వేస్ట్, మట్టి వంటివి డంపింగ్ చేసి స్థలం డంపింగ్ యార్డుగా మారిందని, దీంతో దేవాలయ భూమి కబ్జాకు గురయ్యే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ప్రహరీ నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బర్ల శ్రీనివాస్, నాయకులు రాజేందర్, మాణిక్ రావు, దేవేందర్, మల్లేష్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గోల్కొండ గోషామహల్ జిల్లా అధ్యక్షుడిగా ఉమామహేంద్ర

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లోని మరో జిల్లాకు అధ్యక్షుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను బీజేపీ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. గోల్కొండ గోషామహల్ జిల్లా అధ్యక్షుడిగా టి. ఉమామహేంద్ర పేరును పార్టీ వర్గాలు విడుదల చేశారు. కౌన్సిల్ సభ్యులుగా వై.అనిల్‌కుమార్ చారి, బి.యోగేష్ ముదిరాజ్, దినేష్‌కేడలను నియమించారు. ఈ జిల్లా పరిధిలో కార్వాన్, గోషామహల్, చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో ఇప్పటీ వరకు నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించారు. ఇప్పటీ వరకు మహంకాళి సికింద్రాబాద్, హైదరాబాద్ సెంట్రల్, మేడ్చల్ మల్కాజిగిరి రూరల్, గోల్కొండ గోషామహల్ జిల్లాలకు అధ్యక్షులను నియమించారు.


సమావేశంలో మాట్లాడుతున్న విశ్రాంత హోంగార్డులు

## విశ్రాంత హోంగార్డులను ప్రభుత్వం ఆదుకోవాలి

బర్కత్‌పుర, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత హోంగార్డులను ప్రభుత్వం ఆదుకోవాలని విశ్రాంత హోంగార్డులు రంగమ్మ, ఎస్.కె.జబ్బార్, ఎస్.కె. అఫ్జల్‌మియా, ఎస్.కె.మదహర్‌లు కోరారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 36 ఏళ్ల పోలీసు శాఖలో విధులు నిర్వహించి 2020లో పదవీ విరమణ చేశామని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న విశ్రాంత హోంగార్డులను ప్రభుత్వం విధుల్లోకి తీసుకోవాలని, ఆరోగ్యం సరిగ్గా లేని వారికి నెలకు రూ.10 వేల పింఛన్‌ను, రూ.10 లక్షల సహాయం అందించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని కోరారు. తమ ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.


పహాడి షరీఫ్ దర్గా కమిటీ సభ్యులకు లక్ష రూపాయలు అందజేస్తున్న కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి, తదితరులు

## ఉర్సు ఉత్సవాలకు కాంగ్రెస్ నాయకుల సహకారం

పహాడిషరీఫ్ ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఉర్సు ఉత్సవాలు కులమతాలకతీతంగా అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ యూసుఫ్ ఖాద్రీ, లు అన్నారు. గురువారం పహాడి షరీఫ్ దర్గా కమిటీ సభ్యులు ఉర్సు ఉత్సవాలో పాల్గొనాలని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించారు, దర్గా కమిటీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష రూపాయలు చందా ఇచ్చి, దర్గాకు వచ్చే భక్తులకు నీటి ఇబ్బంది కలుగకుండా ఇరువై వేల నీటి బాటిళ్లు పంపిణీ చేస్తామన్నారు.

## అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్‌గా నాగేశ్వర్‌రావు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్‌గా నాగేశ్వర్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వెంకట్రామిరెడ్డి హెచ్‌ఎండీఏ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో శంషాబాద్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్ట్ పోలీస్‌స్టేషన్‌లో డీఐగా పనిచేస్తున్న నాగేశ్వర్‌రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు.


షబ్-ఏ-భరత్ పర్వదినాన్ని పురస్కరించుకొని మక్కా మసీద్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

-చార్మినార్, ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
గోవిందరావు : 9703618721, రాజ్ కుమార్: 9985921389
కె. అనిల్ కుమార్: 99854 03628

# ఐకానిక్ భవనం.. ఇక మాయం

● సికింద్రాబాద్ స్టేషన్ భవనాలు నేలమట్టం
● ఆధునికీకరణ పనుల్లో భాగంగా..
● రూ.720 కోట్లతో సాగుతున్న అభివృద్ధి పనులు
● ఎయిర్‌పోర్టులా మారిపోనున్న స్టేషన్



1952లో నిర్మించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనం


నేలమట్టమైన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనం

హైదరాబాద్ సిటీ/సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): నగరానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనాలు నేలమట్టమయ్యాయి. ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. 1952లో కట్టిన సికింద్రాబాద్ స్టేషన్ ప్రధాన భవనాలను రైల్వే అధికారులు గురువారం కూల్చివేశారు. దీంతో అప్పటి కళలు, సంస్కృతి ఉట్టిపడేలా నిర్మించిన ఈ కట్టడం గత స్మృతిగా మిగిలింది. 1874లో అప్పటి నిజాం నవాబు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను నిర్మించారు. 1916వరకు నిజాం గ్యారెంటెడ్ స్టేట్ రైల్వే(ఎన్‌జీఎస్‌ఆర్)కు ఇదే ప్రధాన స్టేషన్‌గా ఉండేది. 1951లో ఎన్‌జీఎస్‌ఆర్‌ను జాతీయం చేయడంతో ఇండియన్ రైల్వేస్‌లో సికింద్రాబాద్ స్టేషన్ భాగమైంది. 1952లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రధాన భవనాన్ని అప్పటి ప్రభుత్వం నిర్మించింది. దీని పోర్టికో నిజాం ఆర్కిటెక్చర్‌కు అనుగుణంగా కోటను పోలి ఉంటుంది. మరో ఏడాదిలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎయిర్‌పోర్టును తలపించేలా మారనుంది. రూ.720 కోట్లతో చేపట్టిన స్టేషన్ ఆధునికీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

### అత్యాధునిక వసతుల కల్పన

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను కల్పించేలా అధికారులు మాస్టర్ ప్లాన్ రూపొందించారు. ఉత్తరం, దక్షిణం వైపున జీ+3 అంతస్తులతో ఐకానిక్ స్టేషన్ భవనాలను నిర్మిస్తున్నారు. వాటిలో రిటైల్ దుకాణాలు, ఆహార శాలలు, వినోద సౌకర్యాలు ఉండనున్నాయి. స్టేషన్‌కు ఇరువైలా రెండు ట్రావెలేటర్లతో పాటు రెండు నడక మార్గాలు, ప్రయాణికులు స్టేషన్‌లోకి వచ్చేందుకు 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, విశాలమైన రెండు ఫుట్ బ్రిడ్జిలు, ఒక స్కైవేను నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రోస్టేషన్‌ను స్కైవేతో అనుసంధానం చేయనున్నారు. ఉత్తరం వైపు నడకమార్గం, 5వేల కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

### పనుల పురోగతి ఇలా..

దక్షిణం వైపు బేస్‌మెంట్, సివిల్ స్ట్రక్చరల్, ప్లంబింగ్ వంటి పనులు దాదాపు 85శాతం పూర్తయ్యాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రయాణికుల పికప్, డ్రాప్ జోన్ పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. రోడ్లు, డ్రైన్లు ఇతర సివిల్ పనులు తుదిదశకు చేరాయి. ఉత్తరం వైపు గణేశ్ ఆలయ సమీపంలో 400 కార్లను నిలిపేలా మల్టీలెవల్ పార్కింగ్ పనులు చేస్తున్నారు. స్టేషన్ భవనంలో యుటిలిటీ షిఫ్టింగ్ 50శాతం పూర్తయింది. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ కార్యాలయ సమీపంలో 1.50 లక్షల లీటర్ల అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంకు, రైలు లైటింగ్ ఏరియా సమీపంలో మరో 2లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తయింది.

# పరిహారం.. పరిహాసం

● అట్రాసిటీ బాధితులకు నష్టపరిహారం చెల్లింపులో జాప్యం
● రెండేళ్లుగా నిలిచిపోయిన వైనం
● 300 మందికి రూ. 2.30 కోట్లకు పైగా పెండింగ్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు చేయూత కరువవుతోంది. హైదరాబాద్ జిల్లాలో గత ఏడాది 183 అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. వీటిలో 128 కేసులకు సంబంధించి పరిహారం కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించారు. కేసు నమోదైనప్పటి నుంచి కోర్టులో తీర్పు వెలువడే వరకు ప్రభుత్వం దశలవారీగా బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి. కేసు స్థాయిని బట్టి రూ. లక్ష నుంచి 8 లక్షల వరకు నష్టపరిహారం అందించాల్సి ఉంటుంది. హైదరాబాద్ జిల్లాలో రెండేళ్లుగా చాలా మందికి పరిహారం అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కోర్టులకు సొంత డబ్బులు పెట్టుకుని వెళ్తున్నారు. జిల్లాలో దాదాపు 300 మంది బాధితులకు దాదాపు రూ.2.30 కోట్లకు పైగా నష్ట పరిహారం ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రూ.45 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.

### బడ్జెట్‌లో కేటాయిస్తున్నా..

అట్రాసిటీ కేసులకు సంబంధించిన పరిహారం చెల్లింపుపై ప్రభుత్వం ఏటా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నా బాధితులకు సకాలంలో అందడం లేదు. వాస్తవంగా దళిత, గిరిజనులపై దాడి జరిగినప్పుడు పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా జిల్లా ఎస్సీ వెల్ఫేర్ కార్యాలయం ద్వారా కలెక్టర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక వెళ్తోంది. అనంతరం కేసుల విచారణ జరుగుతున్న క్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారుల ద్వారా దశలవారీగా బాధితుల ఖాతాల్లో నష్టపరిహారాన్ని జమ చేస్తుంటారు. హైదరాబాద్ జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ నుంచి బాధితులకు రావాల్సిన పరిహారం వివరాలను ప్రభుత్వానికి రెండేళ్లుగా పంపిస్తున్నప్పటికీ నిధులు విడుదల కాకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. 2016 నుంచి 2024 వరకు జిల్లాలో 1216 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా.. 130 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

## ఎస్సీ, ఎస్టీ కేసులను వేగవంతంగా పరిష్కరించాలి

● అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి అట్రాసిటీ కేసులపై అడిషనల్ కలెక్టర్ సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. విజిలెన్స్ కమిటీ సభ్యులు సూచించిన ప్రకారం నిందితులపై తక్షణమే చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలన్నారు. అట్రాసిటీ కేసులకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలు వారం రోజుల్లోగా మంజూరు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు బి. రాంప్రసాద్, ఇటిక గోపి, సుదర్శన్‌బాబు, కల్పన, వెంకటేశ్వరరావు, ఆర్డీవోలు సాయిరాం, రామకృష్ణ, అడిషనల్ డీసీపీ మనోహర్, ఎస్సీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కోటాజీ, ఏసీపీలు, అధికారులు పాల్గొన్నారు.


ప్రపంచ రేడియో దినోత్సవంలో పాల్గొన్న పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ చాప్టర్ ప్రతినిధులు

## రేడియో ప్రాముఖ్యత పెంపునకు చర్యలు తీసుకోవాలి

● ఆర్‌వీ చంద్రవదన్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో ప్రపంచ రేడియో దినోత్సవాన్ని గురువారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఏఎస్ విశ్రాంత అధికారి ఆర్‌వీ చంద్రవదన్ మాట్లాడుతూ.. రేడియో అన్ని వయస్సుల వారికి విశ్వసనీయమైన మిత్రుడిగా నిలిచిందని గుర్తుచేశారు. డిజిటల్ మీడియా, కృత్రిమ మేధస్సు (ఏఐ) పెరుగుదల కారణంగా రేడియో ప్రాధాన్యత తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రేడియో ప్రాముఖ్యతను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రేడియో నిపుణుడు ప్రొఫెసర్ వినోద్ పవరాల, ఆకాశవాణి హైదరాబాద్ అధిపతి రమేశ్ సుంకసరి, పీఆర్‌సీఐ ఉపాధ్యక్షుడు రవీంద్రన్, పీఆర్‌సీఐ దక్షిణ ప్రాంత అధిపతి టీవీఎస్ నారాయణ, పీఆర్‌సీఐ హైదరాబాద్ చాప్టర్ నాయకత్వ చైర్మన్ షకీల్ అహ్మద్, సెక్రటరీ ఫిలిప్ పాల్గొన్నారు.

అపార్ ఐడీ రూపకల్పనలో

## అంబేడ్కర్ వర్సిటీకి మొదటి స్థానం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): 2024-25 విద్యా సంవత్సరానికి యూజీసీ మార్గదర్శకాల ప్రకారం దేశంలో అన్ని వర్సిటీల్లో తెలంగాణ నుంచి జాతీయ స్థాయిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ 75 శాతం విద్యార్థులకు అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీ క్రియేట్ చేసిందని, ఇది రాష్ట్రానికి గర్వకారణమని రాష్ట్ర కళాశాల విద్య శాఖ సంచాలకురాలు ఎ. దేవసేన అన్నారు. రెండు రోజుల క్రితం జాతీయ స్థాయిలో నిర్వహించిన సమీక్షా కార్యక్రమంలో ఈ విషయాన్ని వెల్లడించారని, అంబేడ్కర్ వర్సిటీ మొదటి స్థానంలో ఉన్నట్లు పేర్కొనడం సంతోషాన్నిచ్చిందని తెలిపారు. అంబేడ్కర్ వర్సిటీలో అపార్ ఐడీపై ఇతర వర్సిటీల వీసీలు, రిజిస్ట్రార్లకు అవగాహన కల్పిస్తూ బుధవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వర్చువల్‌గా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర విద్యాశాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాఠి అంబేడ్కర్ వర్సిటీని అభినందించారు.

## అసత్య ప్రకటనలతో ఔషధాల విక్రయం

● ఓ సంస్థపై అధికారుల దాడి.. మందులు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): తప్పుడు ప్రకటనలు చేస్తూ ప్రజలను వ్యాధుల పేరిట మభ్యపెడుతున్న సంస్థలపై ఔషధ నియంత్రణ సంస్థ అధికారులు దాడిచేసి అక్రమంగా విక్రయిస్తున్న మందులను గుర్తించారు. 'కిడ్నీ స్టోన్స్' మూత్రపిండ కాలిక్యులి, యురేత్రల్ కాలిక్యులి, 'ఫీవర్' మందుల లేబుల్స్ పై తప్పుదోవ పట్టించి, అమ్మకాలు జరుపుతున్నట్లు నిర్ధారించారు. ఈ రకం ప్రచారం డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (అభ్యంతరకరమైన ప్రకటనలు) చట్టం, 1954 విరుద్ధంగా ఉన్నాయని ఔషధ నియంత్రణ సంస్థ డైరెక్టర్ జనరల్ కమాలాసన్‌రెడ్డి గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. దుండిగల్ మైసమ్మ వద్ద బుధవారం ఓ సంస్థపై దాడిచేసి మందులను స్వాధీనం చేసుకున్నారు. స్టోన్ నిల్ డీఎస్ సిరప్ కిడ్నీలో రాళ్లను తొలగించడం, మహా సుదర్శన్ కద మెడిసన్‌తో జ్వరం తగ్గుతుందని ప్రచారం చేస్తున్నట్లు గుర్తించారు. కేసు నమోదు చేశామని, ఆ మందులను విక్రయిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్యాంగ్‌స్టర్ నయీం అనుచరుడు శ్రీహరిపై కేసు

సైదాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఫ్లాట్ అమ్మకపోతే చంపేస్తామని బెదిరించిన గ్యాంగ్‌స్టర్ నయీం అనుచరుడు శ్రీహరిపై సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. సైదాబాద్ కరన్‌బాగ్‌లోని లక్ష్మీఅపార్ట్‌మెంట్స్ ఫ్లాట్ నంబరు-1లో జైప్రకాశ్ రెడ్డి, అనురాధ దంపతుల కుటుంబం 20 ఏళ్లుగా నివసిస్తున్నారు. నయీం అనుచరుడిగా చలామణి అవుతున్న పి. శ్రీహరి ఆ అపార్ట్‌మెంట్‌లో పెంట్‌హౌస్ అద్దెకు తీసుకున్నాడు. దానితోపాటు మరో నాలుగు ఫ్లాట్లను స్వాధీనం చేసుకున్నాడు. ఫ్లాట్‌ను విక్రయించాలని ప్రకాశ్‌రెడ్డిని రెండేళ్లుగా బెదిరిస్తున్నాడు. అమ్మబోనని ఆయన పలుమార్లు చెప్పాడు. దీంతో శ్రీహరి, భార్య మాధవి, అతడి కుమారుడు ప్రసాద్, కుమార్తె పింకి ఆదివారం రాత్రి ప్రకాశ్‌రెడ్డి కుటుంబ సభ్యులపై దాడిచేశారు. ప్రకాశ్‌రెడ్డి భార్య అనురాధ ఫిర్యాదు మేరకు పోలీసులు శ్రీహరి, అతడి కుటుంబసభ్యులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## ప్రాణాలు తీసిన అతివేగం

● వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి


చరణ్(ఫైల్)


పవన్(ఫైల్)

వనస్థలిపురం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): అతివేగం వారి ప్రాణాలను తీసింది. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు యువకులు మృతి చెందారు. మరో వ్యక్తి గాయపడ్డాడు. యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, జనగాం గ్రామానికి చెందిన ఏకమళ్ల చరణ్(25), వనపర్తి జిల్లా, ఖిల్లాగన్‌పూర్ మండలం, పర్వతపురం గ్రామానికి చెందిన కె.పవన్(24) వనస్థలిపురం సామనగర్‌లోని సిరి మోటార్స్ కార్ మెకానిక్ షెడ్‌లో మెకానిక్‌లుగా పనిచేస్తున్నారు. చరణ్ హయత్‌నగర్‌లో నివసిస్తున్నాడు. బుధవారం అర్ధరాత్రి విధులు ముగించుకున్న తర్వాత ఇద్దరూ బైక్‌పై టీ తాగటానికి వెళ్తున్నారు. వేగంగా వెళ్తున్న వీరు భాగ్యలత దాటిన తర్వాత భారత్ బెంజ్ షోరూ వద్ద రోడ్డుపై ఆపివున్న లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందారు. వనస్థలిపురం పోలీసులు మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### బస్సును ఓవర్‌టేక్ చేయబోయి..

అల్వాల్, ఫిబ్రవరి 13 (ఆంధజ్యోతి): బస్సును ఓవర్‌టేక్ చేయబోయి ఓ యువకుడు మృతి చెందాడు. మరొకరు గాయపడ్డారు. అల్వాల్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన శత్రుగన్ కుమార్‌శర్మ(30), అతడి స్నేహితుడు రాహుల్‌కుమార్ బాలాజీనగర్‌లో నివసిస్తూ కార్పెంటర్లుగా పనిచేస్తున్నారు. గురువారం రాత్రి 7 గంటల సమయంలో బాలాజీనగర్ నుంచి తూంకుటకు బైక్‌పై వేగంగా వెళ్తున్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ వద్ద ముందు వెళ్తున్న బస్సును శత్రుగన్ కుమార్‌శర్మ ఓవర్ టేక్ చేస్తుండగా బైక్ అదుపు రోడ్డుపై పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాహుల్‌కుమార్‌కు స్వల్పగాయాలయ్యాయి. హెల్మెట్ పెట్టుకోకపోవడంతోనే శత్రుగన్ కుమార్‌శర్మ చనిపోయాడని ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపారు. అల్వాల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

SBI STATE BANK OF INDIA
LOCAL HEAD OFFICE, HYDERABAD CIRCLE
ENGAGEMENT OF COUNSELLOR/PSYCHOLOGIST
(ON CONTRACT BASIS)
Applications are invited from counsellors/psychologists to work on hourly basis in SBI, Local Head Office, Koti, Hyderabad Circle.
Mandatory Eligibility :
● A Master's degree (M.A/M.sc) in Clinical Psychology. ● Minimum three (3) years of experience in professional counselling, preferably in a corporate environment or with employees in an organizational setting.● Additional certification in Employee Assistance Programs (EAP)
Desirable Qualifications : ● Professional certifications in counselling, psychotherapy, or behavioural sciences.● Additional certifications, such as a Diploma in Mental Health or Behavioural Science.
Terms & Conditions apply
Kindly send your application/bio data along with copies of required documents/certificates to the below address to reach us on or before 19.02.2025
The Assistant General Manager (HR), HR Department, State Bank of India, Local Head Office, Hyderabad Circle , Bank Street, Koti, Hyderabad - 500 095. Phone Number - 040-23466442, 040-23466432
Sd/- Authorized Officer


ఆకులు రాలే కాలం
నెక్లెస్‌రోడ్‌లో వరుసగా ఉన్న చెట్లు ఇవీ.. శిశిర రుతువు కావడంతో ఆకులు రాలినా అందంగానే సందర్శకులకు ఇలా కనువిందుచేస్తున్నాయి..

## పెళ్లి ఇంట్లో భారీ చోరీ..

(5వ పేజీ తరువాయి)

పనివాడిగా చేర్చుకున్నాడు. వీరు ముగ్గురూ చోరీకి పథకం వేశారు. కేడియా కుటుంబం పెళ్లి పనుల్లో భాగంగా దుబాయ్ వెళ్లడంతో.. ఈ నెల 10వ తేదీ అర్ధరాత్రి తర్వాత ముగ్గురు ఇంట్లో ఉన్న బంగారు, డైమండ్ నగలు, నగదు చోరీ చేసి పరారయ్యారు. ఈ విషయం గుర్తించిన కేడియా వద్ద పనిచేస్తున్న అభయ్ కేడియా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చోరీ కేసును సీరియస్‌గా తీసుకున్న సీపీ వెంటనే టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు.

### సీసీ ఫుటేజీల జల్లెడ..

వ్యాపారి రోహిత్ కేడియా ఇంట్లో 16 మంది వరకు పనివాళ్లు ఉన్నారు. సెక్యూరిటీతోపాటు నాలుగు కుక్కలు కూడా ఉన్నాయి. కొత్త వారు ఇంట్లోకి వచ్చే అవకాశం లేదు కాబట్టి ఇంట్లో పనిచేసేవారే చోరీకి పాల్పడ్డారని పోలీసులు అనుమానించారు. ముందస్తుగా కుక్కలను కట్టేసి ఉంటారని భావించారు. సీసీ ఫుటేజ్‌లను పరిశీలించగా ముగ్గురు పనివాళ్లు బ్యాగులు తీసుకొని వెళుతున్న దృశ్యాలను గుర్తించారు. అయితే, వారు తమవద్ద పనిచేస్తున్న పనివాళ్లని కేడియా చెప్పడంతో వారికోసం పోలీసులు వేట ప్రారంభించారు.

### జీఆర్‌పీ అధికారుల సాయంతో..

నిందితులు చోరీ సొత్తు తీసుకొని రైల్వే స్టేషన్‌కు వెళ్లి తెలంగాణ ఎక్స్‌ప్రెస్ ఎక్కినట్లు పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు మూడు పోలీస్ బృందాలు భోపాల్, నాగ్‌పూర్, పాట్నాకు చేరాయి. నిందితులు రైలులో ఉండటంతో జీఆర్‌పీ అధికారుల సాయంతో రైలు బోగీలను జల్లెడ పట్టారు. నాగపూర్ సమీపంలో ఓ బోగీలో ఉన్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ.5 కోట్ల విలువైన 710 గ్రాముల డైమండ్ నగలు, 1.420 కిలోల బంగారు నగలు, 215 గ్రాములు వెండి, రూ.19.36లక్షల నగదుతోపాటు విదేశీ కరెన్సీ కూడా స్వాధీనం చేసుకున్నారు. సమన్వయంతో పనిచేసి నిందితులను పట్టుకున్న సిబ్బందికి సీపీ రివార్డులు అందించారు.

### నిందితులు బిహార్ చెందినవారు..

నిందితులు బిహార్ ముధుబని జిల్లా బీరుల్ గ్రామానికి చెందిన వారు. నేపాల్ సరిహద్దులో ఉన్న ఈ గ్రామంలో వారంతా చోరీలు చేయడంలో సిద్ధహస్తులు. వీరు ధనవంతుల ఇళ్లలో పనివారిగా చేరి యజమాని నమ్మకం సంపాదిస్తారు. ఇంట్లో నగలు, డబ్బులు ఎక్కడ పెడతారో గుర్తిస్తారు. యజమానులు ఇంట్లో లేని సమయంలో పథకం ప్రకారం దోచేస్తారు. ఎవరైనా అడ్డుకుంటే వారిని చంపేందుకు కూడా వీరు వెనుకాడరు. గత ఏడాది దోమలగూడలో జరిగిన వృద్ధురాలి హత్య, దోపిడీ కేసులో ప్రస్తుతం పట్టుబడ్డ నిందితుడు మోహల్లా ముఖియా నిందితుడు. ఇతనిపై ఢిల్లీలో మరో రెండు చోరీ కేసుల్లో ఉన్నాయి. పోలీసులు టెక్నాలజీ వినియోగిస్తున్న సంగతి గుర్తించిన నేరగాళ్లు ఫోన్లు వాడకుండా ఉంటున్నారు. తప్పించుకొని తిరిగేందుకు నిందితుల్లో ఒకడు తన భార్యకు గత రెండేళ్లుగా ఫోన్‌కూడా చేయలేదు.
- సీవీ ఆనంద్, నగర సీపీ

### అన్నానగర్‌లో కుళ్లిన చికెన్ అమ్మకాలు..

(5వ పేజీ తరువాయి)

వ్యవహరించి, దానికి సమీపంలోనే మరో దుకాణం తెరిచి, చికెన్ విక్రయాలు జరుపుతుండడం గమనార్హం. లైసెన్స్ తీసుకోకుండా చికెన్ విక్రయాలు చేస్తున్నందుకు నోటీసు జారీ చేసి, దుకాణాన్ని కూడా సీజ్ చేస్తామని, నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని కంటోన్మెంట్ హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్ తెలిపారు.

## నేటితరం మహిళలకు ఇందిరాగాంధీ స్ఫూర్తి

● స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు రంగాల్లో సత్తా చాటిన మహిళలకు భారత్ కే అన్‌మోల్ పేరిట అవార్డులను అందించింది ఓ సంస్థ. బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో స్పీకర్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరోజినీనాయుడు జయంతిని పురస్కరించుకొని అవార్డులను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. నేటితరం మహిళలకు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తి అని అన్నారు. మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సినీ నటి కుష్బూ మాట్లాడుతూ.. ప్రతీరోజూ మహిళా దినోత్సవమేనన్నారు. ఓ మహిళగా పుట్టినందుకు సంతోషంగా ఉందన్నారు. ఆత్మవిశ్వాసంతో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మృగాడిగా మారిన మగాడికి రెండేళ్ల పాప అయినా 60 ఏళ్ల బామ్మ అయినా ఒకటేనన్నారు. 21 వ శతాబ్దంలో కూడా మహిళలపై అకృత్యాలు జరుగుతుండటం ఆందోళనకరమన్నారు. డాక్టర్ జి. పద్మజారెడ్డి, డాక్టర్ జరీనా బేగంకు జీవిత సాఫల్య, స్పీకర్ కుమార్తె అనన్యకు మహిళా సాధికారత, నటుడు మురళీమోహన్ కోడలు రూప మాగంటికి వ్యవస్థాపకత, ఐఏఎస్ విశ్రాంత అధికారి రత్నప్రభకు గుడ్ గవర్నెన్స్, వీణా శ్రీవాణికి సంగీతం విభాగాలలో అవార్డులను అందజేశారు. జాతీయ మానవహక్కుల సంఘం చైర్మన్ మహమ్మద్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్త హత్య కేసులో

### పోలీస్ కస్టడీకి నిందితుడు

(5వ పేజీ తరువాయి)

సొంత మనవడే అని తేల్చిన పోలీసులు కీర్తి తేజను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన సంగతి తెలిసిందే. అయితే, నిందితుడి నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు అతన్ని తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ పంజాగుట్ట పోలీసులు ఈనెల 14న నాంపల్లిలోని 10వ అదనపు చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట పిటిషన్ దాఖలు చేశారు. వారం రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు మేజిస్ట్రేట్‌ను కోరారు. నిందితుడిని ఐదురోజుల పాటు పంజాగుట్ట పోలీసుల కస్టడీకి ఇవ్వాలని ఆదేశిస్తూ మేజిస్ట్రేట్ ఉత్తర్వులిచ్చారు. చంచల్‌గూడ జైలు నుంచి నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## హోం బర్త్‌లకు ఓటీపీ.. ఆస్పత్రుల్లో ఆడిట్..!

(5వ పేజీ తరువాయి)

తీసుకుంటున్నారు. నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి ఆపరేటర్ల పనితీరే ప్రధాన కారణమన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో గత ఆరు నెలల్లో జారీ అయిన హోంబర్త్, ఇతర జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ బాధ్యతలను స్పెషల్ బ్రాంచ్‌కు అప్పగిస్తూ కమిషనర్ నిర్ణయం తీసుకున్నారు. 'ప్రతి హోం బర్త్ సర్టిఫికెట్ జారీకి.. రిజిస్ట్రార్‌గా వ్యవహరించే ఏఎంఓహెచ్‌ల మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని నమోదు చేసిన తరువాతే దరఖాస్తును ఆమోదించాలి. తద్వారా అధికారిని పూర్తిస్థాయిలో బాధ్యుడిని చేయవచ్చు' అని అధికారులు భావిస్తున్నారు.

### ఆర్‌ఎంఓ ఆమోదంతో..

ఆస్పత్రుల్లో జనన, మరణాల నమోదులోనూ మార్పులు చేశారు. ప్రస్తుతం ఆస్పత్రిలోని కంప్యూటర్ ఆపరేటర్ జననం/మరణానికి సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో ఎంటర్ చేస్తే జీహెచ్‌ఎంసీ సర్కిల్‌లోని సంబంధిత అధికారి లాగిన్‌లోకి వస్తున్నాయి. ఇందుకోసం ఒక్కో ఆస్పత్రికి ప్రత్యేక లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇచ్చారు. కొన్ని ఆస్పత్రుల్లోనూ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న అనుమానాలున్నాయి. దీనికి చెక్ పెట్టేందుకు ఆపరేటర్లు ఎంట్రీ చేసే వివరాలను.. ఆస్పత్రిలో ఉండే రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్(ఆర్‌ఎంఓ)/ఆస్పత్రిలో ఉండే కీలక వైద్యుడు ఆమోదించాల్సి ఉంటుంది. ఆ తరువాతే ఆన్‌లైన్‌లో వివరాలు నమోదై.. జీహెచ్‌ఎంసీ అధికారుల లాగిన్‌లోకి వస్తాయి. ఈ రెండంచెల విధానం ద్వారా అక్రమాలకు చెక్ పడే అవకాశముంది.

### ఆస్పత్రుల్లో ఆడిట్..

అవకతవకల నేపథ్యంలో ఆస్పత్రుల్లో ఆడిట్ నిర్వహించాలని కమిషనర్ ఏఎంఓహెచ్/డీఈఈలను ఆదేశించారు. గ్రేటర్‌లో 1600 ప్రసూతి ఆస్పత్రులు ఉన్నట్టు జీహెచ్‌ఎంసీ వర్గాలు చెబుతున్నాయి. ప్రతి ఆస్పత్రిని సందర్శించి సగటున నెలకు ఎన్ని ప్రసవాలు, జననాలు నమోదయ్యాయి..? పరిమితికి మించి నమోదు చేశారా..? తదితర వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఇప్పటికే పలు సర్కిళ్లలో ఆస్పత్రుల్లో ఆడిట్ మొదలైంది. వారం, పది రోజుల్లో ప్రాథమిక నివేదిక వస్తుందని బల్దియా వర్గాలు చెబుతున్నాయి.

### సగటున నిత్యం 611 జనన సర్టిఫికెట్లు..

గత ఆరు నెలల్లో గ్రేటర్ పరిధిలోని 30 సర్కిళ్లలో 1,09,987 జననాలు నమోదయ్యాయి. ఈ లెక్కన నిత్యం సగటున 611 మంది సర్టిఫికెట్లను జీహెచ్‌ఎంసీ జారీ చేస్తోంది. ఇందులో హోం బర్త్‌లు 110 ఉన్నాయి. మరణాలు 49,287 ఉండగా.. ఆస్పత్రుల్లో ప్రాణం కోల్పోయిన వారు 30,755, ఇళ్లలో చనిపోయిన వారు 18,532 ఉన్నట్టు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.

### ఆ సర్కిళ్లలో అధిక జనన పత్రాలు..

కొన్ని సర్కిళ్లలో జననాలు అధికంగా నమోదవుతున్నాయి. మెజార్టీ సర్కిళ్లలో ఆరు నెలల వ్యవధిలో 1,000 నుంచి 2,500 వరకు కొన్నిచోట్ల 3 వేల వరకు జనన ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి. అత్యధికంగా మెహిదీపట్నం సర్కిల్‌లో 14,475, గోషామహల్‌లో 10,120, చార్మినార్‌లో 8,786, బేగంపేటలో 8,211 జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారు. హోం బర్త్‌లు 110 ఉండగా.. అత్యధికంగా యూసుఫ్‌గూడ సర్కిల్‌లో 39 ఉన్నాయి. అక్కడి శిశు విహార్‌లో ఉన్న పిల్లలకు కొన్నాళ్ల క్రితం బల్దియా జనన ధ్రువీకరణ పత్రాలు ఇచ్చింది. ఆ తరువాత కార్వాన్‌లో 18 హోం బర్త్ సర్టిఫికెట్లు ఇచ్చారు. తొమ్మిది సర్కిళ్లలో ఒక్క హోం బర్త్ కూడా జరుగలేదు. ఇతర సర్కిళ్లలో ఒకటి నుంచి ఆరు వరకు జననాలు నమోదయ్యాయి.

ఆంధ్రజ్యోతి Daily CLASSIFIEDS

CHANGE OF NAME
I, CHANDRA MOULI PAKKI (New name) S/o RAJA RAO PAKKI, R/o 36-63, Devamma Basthi, Jagathgirigutta, Medchal-Malkajgiri Dist., Hyd., now changed my name from P. SRINIVAS RAO (Old name) to CHANDRA MOULI PAKKI (new name).
AJH-232130

JOBS
Noble profession. Persons from any field Especially Retirees Home makers. Earn 30000/-& above Call: 9908204230 AJH-99810

WANTED
గుంటూరులోని ప్రముఖ కంపెనీకి కారు డ్రైవరు కావలెను. కనీసం 10 సం॥ల నుండి 15సం॥ల అనుభవం కలిగి హైఎండు కారు నడుపగల డ్రైవర్

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ADVT
క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
99859 21380, 99859 21386
97036 18806

# ప్రేమను పంచేందుకే వచ్చాం

బ్రహ్మకుమారీస్

మనలో చాలామంది కనీసం ఇరవై మంది సభ్యులు ఉమ్మడి కుటుంబంలో కలిసి జీవించడం చూసిన తరం నుంచి వచ్చారు. ప్రస్తుత తరంలో వివాహం చేసుకోకూడదని లేదా పిల్లలను కనకూడదని నిర్ణయించుకున్న యువతీ యువకుల తరాన్ని ఇప్పుడు మనం చూస్తున్నాం. సంబంధాలను ఒత్తిడితో కూడుకున్నవిగా, వాటివల్ల చాలా భావోద్వేగాలకు గురికావలసి ఉంటుందనే ఆలోచనతో... వాటికి దూరంగా ఉండాలని, ఒంటరిగా జీవించాలనీ చాలామంది నిశ్చయించుకుంటున్నారు. కానీ ఈ ధోరణి సరైనది కాదు. ఎందుకంటే మానవులు ప్రేమ జీవులు. మనలో ఎంతో ప్రేమ ఇప్పటికే ఉంది. ఇతరుల నుంచి మనం ప్రేమ కోసం యాచించవలసిన అవసరం లేదు. అయితే ఇతరులు మనకు ప్రేమను ఇవ్వలేకపోతున్నారు. ఎందుకంటే వారు కూడా ప్రేమకోసం ఎదురుచూస్తున్నారు. మనమందరం మనలో ఉన్న ప్రేమను గుర్తించడం లేదు, దాన్ని పెంపొందించుకోవడం లేదు. ప్రేమించడం అనేది ఆత్మ తాలూకు అసలు స్వభావం. 'నేను ప్రేమను పంచడం కోసమే ఇక్కడకు వచ్చాను' అనేది తెలుసుకోవాలి. మనం మన అంచనాలను తగ్గించుకొని, బేషరతుగా ప్రేమించినప్పుడే మంచి సంబంధాలు ఏర్పడతాయి.



### రీఛార్జ్ చేసుకుందాం...

మరి ప్రేమను ఇవ్వగలిగేలా మనం మనల్ని ఎలా సిద్ధం చేసుకోగలం? దీనికి బ్యాటరీని ఉదాహరణగా తీసుకుందాం. మన 'అంతరాత్మ'ను ఒక బ్యాటరీ అని అనుకుందాం. అది పూర్తిగా ఛార్జ్ అయి ఉన్నప్పుడు... మీరు భావోద్వేగపరంగా ఆరోగ్యంగా ఉంటారు. ఆనందం, శాంతి, ప్రేమ... ఇదే మన సహజమైన జీవన విధానం. మన నిర్లక్ష్యం కారణంగా బ్యాటరీలోని ఛార్జ్ తగ్గిపోయినప్పుడు... అంటే మనలోపలి నుంచి ఆనందాన్ని, శాంతిని, ప్రేమను మనం పొందలేనప్పుడు... కొనుగోలు చేసిన వస్తువులలో, మనం సాధించిన విషయాల్లో వాటిని వెతకడం ప్రారంభిస్తాం. తీర్థయాత్రల్లో, సెలవు రోజుల్లో శాంతిని వెతుక్కుంటాం. ఇతరులు మనల్ని ప్రేమించాలని కోరుకుంటున్నాం, సరే! కానీ మనం వారికి తిరిగి ఏమి ఇవ్వాలి? మీలో లేని వాటిని లేదా తక్కువైన వాటిని ఇతరులకు ఎలా ఇవ్వగలరు?

### మనమే ప్రేమగా మారాలి..

కాబట్టి మనల్ని మనం రీఛార్జ్ చేసుకోవాలి. ఆధ్యాత్మికంగా మనల్ని మనం శక్తిమంతం చేసుకోవాలి. ఉదయం లేవగానే ధ్యానం చేయడం, మంచి గ్రంథాలను చదవడం, సంతోషంగా, సంతృప్తి ఉండడం లాంటి సానుకూల చర్యలతో రోజును ప్రారంభించాలి. దీనికోసం ప్రతి ఉదయం కనీసం ముప్ఫై నిమిషాల నుంచి ఒక గంట వరకూ కేటాయించాలి. దీనివల్ల ఎన్నో మంచి ఫలితాలు కలుగుతాయి. రోజును సజావుగా సాగించడానికి ఇది దోహదం చేస్తుంది. మనల్ని మాత్రమే మనం ప్రేమించుకోవడానికి అలవాటు పడిన పరిస్థితుల్లో... స్వార్థ పూరితంగా మారకుండా మనల్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ప్రేమతో నిండినప్పుడు, అందరికీ ప్రేమను అందించగలం. మన లోపల అంతా ఖాళీ అయితే.. ఇతరులు కనబరిచే కాస్త ప్రతికూలత కూడా మనల్ని తీవ్రంగా బాధపడుతుంది. మన తిరస్కరణకు, నియంత్రణకు గురైనట్టు భావిస్తాం. ఎందుకంటే మన లోపల శక్తి లేదు. మనం మానసికంగా ఆరోగ్యంగా లేము. దీనివల్ల ఇతరుల నుంచి వైదొలగుతాం. మనం ప్రేమను కోరుకోవడం కాదు, మనమే ప్రేమగా మారాలి. మన ఆత్మను నిరంతరం శక్తిమంతం చేసుకోవడం మనం మనంగా ఉండడమే దీనికి మార్గం.

• బ్రహ్మకుమారి బి.కె.శివాని

చింతన

# ప్రేమ శాశ్వతమే కానీ...



'ప్రేమంటే ఏమిటి?' అనే ప్రశ్నకు సమాధానం సంక్లిష్టంగా ఉంటుంది. అది వ్యక్తుల మీద, పరిస్థితుల మీద, సామాజిక సంబంధాల మీద ఆధారపడి ఉంటుంది. మనుషులు ఉన్నంతవరకూ ప్రేమలు కూడా ఉంటాయి. అంటే ప్రేమ శాశ్వతం. కానీ... పరస్పర అనురాగాల నుంచి అతీంద్రియమైన స్పృహ వరకూ... ప్రేమ అనేది ఒక సోపాన క్రమం. దీనిలో అనేక పొరలు, అనేక స్థాయిలు ఉంటాయి. మీ స్థాయికి అనుగుణంగానే ప్రేమ గురించి మీ ఆలోచనలు ఉంటాయి. ప్రేమ గురించి హిట్లర్ ఆలోచన ఒక విధంగా ఉంటుంది. గౌతమ బుద్ధుడి ఆలోచన మరో విధంగా ఉంటుంది. అవి వేర్వేరు ధ్రువాలు కాబట్టి పరస్పర విరుద్ధంగా ఉంటాయి.

### ఆ పేరుతో నడిచేది రాజకీయమే...

కోట్లాది మందికి ప్రేమ గురించి ఏమీ తెలియదు. అత్యల్ప స్థాయిలో... ప్రేమ అంటే రాజకీయం, అధికారం. ఆధిపత్యం అనే ఆలోచనతో ప్రేమ ఎక్కడైతే కలుషితమయిందో... అదే రాజకీయం. దాన్ని మీరు ఎలాగైనా పిలవొచ్చు. కానీ అది రాజకీయమే. భార్యాభర్తలు, ప్రేయసీ ప్రియులు, స్నేహితుల మధ్య నడిచేదంతా మొత్తం రాజకీయమే. ఒకరిమీద మరొకరు ఆధిపత్యాన్ని చెలాయించా లనుకుంటారు. చిత్రమేమిటంటే... ఆ ఆధిపత్యాన్ని మీరు ఆస్వాదిస్తారు. ఇటువంటి ప్రేమ రాజకీయం తప్పితే మరొకటికాదు. అది చక్కెర పూసిన చేదు మాత్ర. మీరు ప్రేమ గురించి మాట్లాడతారు, కానీ అందులో నిగూఢంగా, లోతుగా ఉన్న కోరిక... మరొకరిని దోచుకోవడమే. ఇదంతా మీరు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని నేను అనడం లేదు. మీకు ఆ స్పృహ ఉండదు. ఇదంతా మనం ఆలోచించకుండానే జరిగిపోతూ ఉంటుంది. అందుకే ఇతరులపై ఆధిపత్యం చెలాయించడం, అసూయ పడడం ప్రేమలో భాగం అయిపోయింది. ఇలాంటి ప్రేమ ఆనందం కన్నా దుఃఖాన్నే ఎక్కువగా సృష్టిస్తుంది. దీనిలో 99 శాతం చేదుగా ఉంటుంది. దాని మీద మీరు పూసిన చక్కర ఒక్క శాతమే ఉంటుంది.

మీ ప్రేమ వ్యవహారం ఆరంభంలో ఉన్నప్పుడు... మీరు తీపిని రుచి చూస్తారు. త్వరలోనే ఆ చక్కెర మాయమవుతుంది. చేదైన వాస్తవాలు కనిపించడం ప్రారంభిస్తాయి. మొత్తం విషయమంతా వికారంగా మారిపోతుంది.

### ప్రేమ తాలూకు అత్యల్పమైన రూపం

అందుకనే ఎంతోమంది వ్యక్తులు ఇకపై మనుషుల మీద ప్రేమ పెంచుకోకూడదని నిర్ణయించుకుంటారు. కుక్కనో, పిల్లినో, చిలుకనో తెచ్చుకొని, వాటిని పెంచుకుంటారు. వాటిమీద ప్రేమను పెంచుకుంటారు. అలాగే మరి కొందరు కార్లను, విల్లాలను, విలాస వస్తువులను పోగు చేసుకోవడానికి ఇష్టపడతారు. దీనివల్ల మీ ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి ఆస్కారం ఉంటుంది. ఇది సులువైన పని. ఎందుకంటే మానవ సంబంధాలలో ఉండే సంక్లిష్టత వీటిలో లేదు. మనుషులతో ప్రేమగా ఉండడం అనేది పూర్తి నరకంగా, నిరంతర సంఘర్షణగా మారింది. అందుకే జనం పశువులతో, పక్షులతో, యంత్రాలతో, వస్తువులతో ప్రేమలో పడుతున్నారు. ఇది ప్రేమ తాలూకు అత్యల్పమైన రూపం. దాన్ని మీరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు... అవగాహనలో మరో మెట్టుకు చేరుకుంటారు.

ఒక్కొక్క సోపానాన్ని అధిరోహిస్తూ... అత్యున్నత శిఖరం చేరుకుంటారు. అప్పుడు ప్రేమ అనేది రాజకీయ సంబంధం కాదు. ఈ లోకాన్ని, లోకులను బుద్ధుడు ప్రేమించాడు, ఏసుక్రీస్తు ప్రేమించాడు. ప్రతిఫలంగా వారేమీ కోరుకోలేదు. మీరు కూడా అలాగే ప్రేమిస్తారు. ఇవ్వడంలో ఉన్న ఆనందాన్ని ఆస్వాదించడం కోసం ప్రేమను పంచుతారు. ఆ స్థితికి చేరుకున్నాక ప్రేమ అనేది ఒక బేరం కాదు. దాని సౌందర్యం అతీంద్రియంగా ఉంటుంది. అప్పటివరకూ మీరు ఆనందించిన ఆనందాలన్నిటినీ మించిన ఆనందాన్ని మీరు పొందుతారు.




• ఓషో

వ్యాసపీఠం

# బహుముఖ బనారస్!

**కాశీ.. వారణాసి... బనారస్...**


ఏ పేరుతో పిలుచుకున్నా- హిందువులు జీవితంలో ఒక్క సారైనా దర్శించాలనుకొనే నగరమది. అయితే కాశీకి వేల రూపాలున్నాయి. కాశీ ఒక ధార్మిక నగరం. దాన్ని 'విష్ణు నగరం', 'శివ నగరం', 'బుద్ధ నగరం'గా విభజించుకోవచ్చు. ఈ మూడింటిలోను వేల దేవాలయాలు మనకు కనిపిస్తాయి. కాశీ ఒక పండుగల నగరం. అక్కడ ఉత్సవం జరగని వీధి లేదు. ఊరేగింపు వెళ్లని రోజు లేదు. శ్మశానంలో కూడా 'హోలీ' (మసాన్ హోలీ) ఆడే నగరం మనకెక్కడా కనిపించదు. కాశీ సాంస్కృతిక నగరం. అది సంగీత, నృత్యాల సంగమ స్థలం. ఒక్క మాటలో చెప్పాలంటే సనాతన ధర్మాన్ని ఆధునికతతో మేళవించిన అద్భుత నగరం కాశీ. అందుకే ఒక కవి - "న భూఖా బనారస్... న నంగా బనారస్... సదా మస్త్ చంగా రహా హై బనారస్" (బనారస్‌కు దారిద్ర్యం లేదు, ఎప్పుడూ దిగంబరం కాదు, బనారస్ ఎప్పుడూ యవ్వనంగా సంతోషంగా ఉంటుంది) అంటాడు. ఇలా కాశీకి చెందిన రకరకాల పార్శ్వాలను ఐపీఎస్ అధికారి, కవి రమా సత్యనారాయణ- 'బహుముఖ బనారస్' అనే పుస్తకంలో ఆవిష్కరించారు. సరళమైన తెలుగులో, అందమైన వచనంలో రాసిన ఈ పుస్తకాన్ని వారణాసిపై ఆసక్తి ఉన్న వారందరూ తప్పనిసరిగా చదవాలి.




**బహుముఖ బనారస్**
**రచయిత:** రమా సత్యనారాయణ
**ప్రచురణ:** మిసిమి
**ప్రతులకు:** 9949516567

సద్బోధ

# దారి తప్పితే... అనర్థం తప్పదు



పూర్వం ఒక గారడివాడు ఉండేవాడు. అతను ఊరూరు తిరుగుతూ, గారడి ప్రదర్శనలు చేస్తూ జీవించేవాడు. అతని దగ్గర పాము, కోతి, మేక ఉండేవి. వాటిని అతను స్నేహితుల్లా భావించి, వాటిని సంరక్షిస్తూ ఉండేవాడు. ఒకసారి అతను ఒక ఊరిలో బస చేశాడు. ఇంతలో భారీ వర్షాలు వచ్చి, ఆ ఊరిని వరదనీరు ముంచెత్తింది. గ్రామస్తులందరూ ఊరిని ఖాళీ చేసి వెళిపోతున్నారు. అతను కూడా సురక్షిత ప్రాంతానికి బయలుదేరాడు. దారిలో ఒక వాగు కనిపించింది. అందులో నీటి ప్రవాహం ఉధృతంగా ఉంది. అప్పుడు ఆ గారడివాడు పాముల బుట్టని తల మీద పెట్టుకొని, కోతిని భుజాల మీద కూర్చోబెట్టుకొని, మేకని చంకలో ఉంచుకొని... నీటిలో నడుస్తున్నాడు.

> **భగవంతుడు మనల్ని ఎల్లప్పుడూ కాపాడాలనే ప్రయత్నిస్తాడు. కానీ మన స్వభావాల కారణంగా, అవివేకం కారణంగా ఆయన నిర్దేశించిన దారి నుంచి తప్పించుకోవాలని చూస్తాం. దాని ప్రతిఫలం అనుభవిస్తాం.**

ప్రవాహం మధ్యకు వారు చేరుకొనేసరికి, కోతికి దాని సహజసిద్ధమైన బుద్ధితో... పాముల పెట్టె మూతను తెరిచింది. వెంటనే పాము బుస్సుమంటూ పైకి దూకి, కోతిని కాటెయ్యబోయింది. ప్రమాదాన్ని గుర్తించిన కోతి నీటిలోకి గెంతింది. దాని వెనుకే పాము కూడా నీటిలోకి దూకింది. ఈ గందరగోళంతో భయపడిన మేక... ఆ గారడివాడి పట్టు వదిలించుకొని నీటిలో పడింది. ఆ మూడూ ప్రవాహంలో కొట్టుకుపోయాయి. వాటిని ఏదో రకంగా తనతోపాటు అవతలి ఒడ్డుకు చేర్చాలని గారడివాడు అనుకున్నా ప్రయోజనం లేకపోయింది.

ఈ కథను యోగిగా, సద్గురువుగా ఖ్యాతి పొందిన స్వామి నారాయణ్ మహరాజ్ తన భక్తులకు వివరిస్తూ... "మనిషి స్వభావం కోతిలాంటిది. అనవసరమైన పనులవైపే దృష్టి మళ్ళుతూ ఉంటుంది. చాలా సందర్భాలలో... మనం చేసే పని వల్ల సంభవించే ప్రమాదాల గురించి ఆలోచించం. పాము ఉన్న బుట్టను కోతి తెరిచింది. పాము స్వభావం కాటు వెయ్యడం. కాబట్టి అది కోతి మీదకు దూకింది. అపాయాన్ని తప్పించుకోవడానికి మరో అపాయంలోకి... నీటి ప్రవాహంలోకి కోతి దూకి, కొట్టుకుపోయింది. కోతిని తరుముతూ పాము కూడా దాని వెనుకే నీటిలో పడింది. దీనంతటినీ చూసి భయపడిన మేక కూడా తనను రక్షించేవాణ్ణి వదిలించుకొని నీళ్ళలోకి దూకింది. అవి వరదలో పడకుండా కాపాడుకోవడానికి గారడివాడు ఎంతో తాపత్రయపడ్డాడు. తన దారి తను చూసుకోకుండా వాటిని తనతో పాటు మోసుకువెళ్ళాడు. కానీ ఆ రక్షణను అవి ఉపయోగించుకోలేకపోయాయి. మనిషి విషయంలోనూ అంతే... భగవంతుడు మనల్ని ఎల్లప్పుడూ కాపాడాలనే ప్రయత్నిస్తాడు. కానీ మన స్వభావాల కారణంగా, అవివేకం కారణంగా ఆయన నిర్దేశించిన దారి నుంచి తప్పించుకోవాలని చూస్తాం. దాని ప్రతిఫలం అనుభవిస్తాం.అన్నివేళలా భగవంతుడినే ధ్యానిస్తూ, వివేకంతో మసలుకున్నప్పుడు ఎలాంటి ప్రమాదాన్నైనా మనం దాటగలం" అని వివరించారు.

గీతాసారం

# అదే జ్ఞానం

ఒకసారి ఒక మిత్రబృందం పెద్ద నదిని దాటవలసి వచ్చింది. దానికోసం వారు ఒక పడవను తయారు చేసుకున్నారు. నదిని దాటారు. ఆ తరువాత, ఆ పెద్ద పడవ తమకు భవిష్యత్తులో ఉపపయోగపడుతుందని, కాబట్టి మిగతా ప్రయాణమంతా దాన్ని మోసుకువెళ్ళాలని అనుకున్నారు. దానితో వారి ప్రయాణం నెమ్మదించింది. ఇబ్బందికరంగా మారింది. నది ఒక బాధాకరమైన ధ్రువం అనుకుంటే... పడవ ఆ ధ్రువాన్ని అధిగమించడానికి ఉపయోగించే పరికరం. కానీ నది లేని చోట సాగే ప్రయాణంలో... ఆ పడవే భారంగా మారుతుంది. అదే విధంగా మన దైనందిన జీవితాల్లో మనం ఎదుర్కొనే అనేక బాధాకరమైన ధ్రువాల నుంచి మనకు విముక్తి కలిగించే పరికరాలు, ప్రక్రియలు చాలా ఉన్నాయి. ఇటువంటి తాత్కాలిక బాధల నుంచి ఉపశమనం పొందడానికి వేదాలు అనేక అనుష్ఠానాలను వివరించాయి. ఈనాటికీ ఈ ఆచారాలు అందుబాటులో ఉన్నాయి, వాటిని ప్రజలు ఆచరిస్తున్నారు. ఆరోగ్యం, వ్యాపారం, పని, కుటుంబం, ఇతర అంశాల్లో మనకు ఇబ్బందులు ఎదురైనప్పుడు... ఈ అనుష్ఠానాల సహాయం తీసుకోవడం తార్కికంగా కనిపిస్తుంది.





కె. శివప్రసాద్
ఐఎఎస్

అయితే... వేదాలకు పైపై అర్థాలు వివరిస్తూ, ఈ జీవితంలో సుఖం, మరణానంతరం స్వర్గం లభించేలా చేస్తానని వాగ్దానాలు చేసే తెలివితక్కువవారి మాటలలో చిక్కుకోవద్దని శ్రీకృష్ణుడు ఉపదేశించాడు. ధ్రువాలను (ద్వంద్వాతీత), గుణాలను (గుణాతీత, నిర్గుణ) అధిగమించి 'ఆత్మవాన్' (ఆత్మలో స్థిరపడినవాడు)గా మారాలని అర్జునుణ్ణి ఆయన ప్రోత్సహించాడు. "ఒక పెద్ద సరస్సు దొరికినవాడికి చిన్న కాలువతో అవసరం లేదు. అదే విధంగా ఆత్మలో స్థిరపడినవాడికి ఇతరమైనవన్నీ చిన్నకాలువ లాంటివి" అని చెప్పాడు. మన జీవన ప్రయాణంలో పడవ భారాన్ని తలకెత్తుకొని, మనల్ని మనం బాధించుకోకుండా ఉండడమే జ్ఞానం. సుఖాన్ని, శక్తిని పొందడానికి చేసే ప్రయత్నాలు ఎంత వ్యర్థమైనవో అర్థం చేసుకొని, వాటిని అధిగమించాలని శ్రీకృష్ణుడు ప్రోత్సహిస్తున్నాడు.

ఇంద్రియాలు, ఇంద్రియ విషయాల కలయిక 'సుఖదుఃఖాలు' అనే ద్వంద్వాలను తెస్తుందని, అవి అనిత్యం (అశాశ్వతం) కాబట్టి వాటిని ఓర్చుకోవాలనీ అర్జునుడికి శ్రీకృష్ణుడు సలహా ఇచ్చాడు. వాటిని అధిగమించి ఆ క్షణికమైన అంశాలకు సాక్షిగా ఉండడం నేర్చుకోవాలని సూచించాడు. కృత్రిమమైన సుఖాలకన్నా... ప్రామాణికమైన, శాశ్వతమైన ఆనందమే గొప్పదని ఆయన స్పష్టం చేశాడు.

సుభాషితం

# అవన్నీ ప్రయోజనంలేని పనులు

కరిరాజున్ బిసతంత సంతతులచేగట్టన్ విజృంభించు వా
డురు వజ్రంబు శిరీష పుష్పములచే నూహించు భేదింప దీ
పరచింతన్ లవణాబ్ధికిన్ మధుకణ ప్రాప్తిం బ్రవర్తించు ని
ద్ధరణిన్ మూర్ఖుల దెల్పునెవ్వడు సుధా ధారానుకారోక్తులన్

.భర్తృహరి 'నీతిశతకం'లోని 'వ్యాళం బాల మృణాల తంతుభిరసౌ రోద్ధుం సముజ్జృంభతే...' అనే శ్లోకాన్ని ఏనుగు లక్ష్మణకవి తెలుగు వారికి ఈ పద్య రూపంలో అందించారు.

**భావం:** మూర్ఖుల తీరును మార్చడం కష్టం. తామర తూళ్ళతో చేసిన దారాలతో మదపుటేనుగును బంధించాలనే ఆలోచన, దిరిసెన పువ్వు కొనతో వజ్రానికి సాన పట్టాలనే ప్రయత్నం, అనంతమైన ఉప్పు సముద్రాన్ని చిన్ని తేనెబొట్టుతో తియ్యగా మార్చాలనుకోవడం నిరర్థకమైన పనులు. మూర్ఖులను మంచి మాటలతో మార్చాలనుకొనేవారు కూడా అలాంటి ప్రయోజనం లేని పనులు చేసేవారి కోవకే చెందుతారు.



# దొంగలో వైరాగ్యం

ఆధ్యాత్మికవేత్తగా, స్వామి వివేకానందకు గురువుగా, ఎందరికో జ్ఞానమార్గదర్శిగా శ్రీ రామకృష్ణ పరమహంస ప్రసిద్ధులు. భక్తిని, ఆధ్యాత్మికతను బోధించడం కోసం వివిధ సందర్భాలలో ఆయన చెప్పిన కథలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. వాటిలో ఒకటి:

పూర్వం ఒక రాజ మందిరంలోకి దొంగ చొరబడ్డాడు. విలువైన వస్తువులు ఏవైనా దోచుకొని పోవాలని అతని ఆలోచన. రాజు ఉన్న గదిలోకి అతను ప్రవేశించేసరికి... రాజుకు, రాణికి మధ్య సంభాషణ జరుగుతోంది. "రాజ్యం, సంపద ఎల్లకాలం ఉండవు. దేవుడి కృపే మనకు తోడుగా వస్తుంది. కాబట్టి మన కుమార్తెను నదీతీరంలో నివసిస్తున్న సాధువుల్లో ఒకరికి ఇచ్చి పెళ్ళి చేస్తాను. రేపే మన ప్రతినిధులను అక్కడికి పంపుతాను" అని రాజు చెప్పడం ఆ దొంగ విన్నాడు. 'ఈ సమయంలో నేను ఇక్కడికి రావడం నా అదృష్టం. ఏకంగా రాజకుమార్తెను పెళ్లాడే అవకాశం రాబోతోంది. సాధువు వేషం వేసుకొని, రేపు ఉదయం నదీ తీరానికి వెళ్ళి కూర్చుంటాను. రాజకుమార్తెకు నేనే తగిన వరుణ్ణని రాజు, అతని పరివారం భావించేలా నటిస్తాను' అనుకున్నాడు.

మరుసటి రోజు పొద్దున్నే... అతను సాధువులా తయారయ్యాడు. నది దగ్గరకు వెళ్ళి, అక్కడ ఉన్న సాధువుల వరుసలో ఆఖర్న కూర్చున్నాడు. కొంతసేపటికి రాజ ప్రతినిధులు వచ్చారు. సాధువుల దగ్గర ఆగి, "రాజ కుమార్తెను వివాహం చేసుకుంటారా?" అని అడుగుతున్నారు. వారిలో ఎవరూ అందుకు అంగీకరించలేదు. చివరకు వారు దొంగ దగ్గరకు వచ్చి, అతణ్ణి కూడా అడిగారు. 'అవున'ని చెప్పాలనుకున్న దొంగకు ఆ క్షణంలో నోట మాట రాలేదు.

రాజ ప్రతినిధులు రాజమందిరానికి వెళ్ళి, జరిగినదంతా రాజుకు చెప్పారు. "మహారాజా! దాదాపు అందరూ తిరస్కరించారు. ఒక యువ సాధువు మాత్రం ఏదీ మాట్లాడలేదు. అతణ్ణి బహుశా ఒప్పించవచ్చేమో!" అన్నారు. అప్పుడు రాజే స్వయంగా నదీతీరానికి వచ్చాడు. సాధువు వేషంలో ఉన్న దొంగకు నమస్కరించాడు. తన కుమార్తెను పెళ్ళాడవలసిందిగా వేడుకున్నాడు.

ఆ క్షణంలో దొంగ మనసు మారిపోయింది. 'నేను కేవలం సాధువులా వేషం కట్టాను. కానీ రాజే వచ్చి నన్ను ప్రార్థిస్తున్నాడు. గౌరవిస్తున్నాడు. దీనికంతటికీ నేను అర్హుణ్ణి కాదు. రాజుకే అక్కరలేని సంపదలు నాకెందుకు? ఈ క్షణం నుంచి నేను సాధువుగా మారిపోతాను' అనుకున్నాడు. ఈ ఆలోచన అతణ్ణి తీవ్రంగా ప్రభావితం చేసింది. మోసగించి రాజకుమార్తెను పెళ్ళాడాలనే ప్రయత్నాన్ని విరమించుకున్నాడు. రాజు ప్రతిపాదనను తిరస్కరించాడు. మిగిలిన సాధువులతో కలిసి, సాధన చేసి, కొంతకాలానికి అందరికీ గౌరవనీయుడిగా మారాడు.

ఈ కథను శ్రీ రామకృష్ణులు తన శిష్యులకు వివరిస్తూ... "మనిషిలో వైరాగ్యం ఎప్పుడు వస్తుందో, మంచి పనుల పట్ల, దైవం పట్ల ఎలా ఆకర్షితులవుతారో ఊహించడం కష్టం. ఒక్కొక్కసారి తప్పుడు మార్గంలో మనం పయనించాలనుకున్నా... దైవ సంకల్పం మనల్ని మంచి దారిలోకి మళ్ళిస్తుంది. ఉన్నతులుగా మారుస్తుంది" అని చెప్పారు.

*(18న శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి)*




DEEPA ARTS
RAGINRAJ
RAJASHEKAR FILM
తల
నేడే విడుదల
P.SREENIVASA GOUD
EXECUTIVE PRODUCER RADHA RAJASEKHAR


SWADHARM
SMT. SAVITHRY & SRI UMESH KUMAR PRESENTS
నేడే విడుదల
బ్రహ్మా ఆనందం
PRODUCED BY RAHUL YADAV NAKKA
WRITTEN & DIRECTED BY RVS NIKHIL


AR ENTERTAINMENTS
INTRODUCING "AANAND VARDHAN" IN
నిదురించు జహాపన
PRODUCER'S SAM-G. VAMSI KRISHNA VARMA WRITTEN & DIRECTED BY PRASANNA KUMAR.D
నేడే విడుదల


WUNDERBAR PRODUCTION
WUNDERBAR FILMS
RK PRODUCTIONS
Happy Valentine's Day
IN CINEMAS
21ST FEB
WORLDWIDE
జాబిలమ్మ నీకు అంత కోపమా
A USUAL LOVE STORY
WRITTEN & DIRECTED BY DHANUSH
A G V PRAKASH KUMAR MUSICAL
KASTHOORI RAJA - VIJAYALAKSHMI KASTHOORI RAJA


SMT. ARCHANA PRESENTS
SHINE SCREENS
MASS KA DAS VISHWAKSEN AS
లైలా
Laila
A Leon James Musical
నేడే విడుదల
PRODUCED BY SAHU GARAPATI
DIRECTED BY RAM NARAYAN
RICHARD PRASAD BRAHMA KADALI VASUDEVA MURTHY SAGAR DADI
KANISHKA SANDEEP.T LAXMAN MUSULURI VAMSI SHEKAR
Junglee


MARVEL STUDIOS
కెప్టెన్ అమెరికా
బ్రేవ్ న్యూ వరల్డ్
IN CINEMAS TODAY
IN ENGLISH, HINDI, TAMIL AND TELUGU


BLOCKBUSTER LOVE TSUNAMI
GEETHA ARTS
ALLU ARAVIND PRESENTS
తండేల్
2ND WEEK
CHANDOO MONDETI BUNNY VAS DEVI SRI PRASAD
TELUGU - TAMIL - HINDI

# పసిడి అమ్మకాలు ధమాల్!

## 80 శాతం తగ్గిన ఆభరణాల విక్రయాలు



## పెళ్లిళ్ల సీజన్ అయినా కొనుగోళ్లు అంతంతే.. చుక్కలనంటిన ధరే కారణం

న్యూఢిల్లీ: పసిడి ధర ఇటు కొనుగోలుదారులు, వ్యాపారులకు దడ పుట్టిస్తోంది. పెరిగిన ధర చూసి పిల్లల పెళ్లిళ్ల కోసం పసిడి కొనాలనుకునే కొనుగోలుదారులు బెంబేలెత్తిపోతున్నారు. పెళ్లిళ్ల సీజన్ కావటంతో అమ్మకాలు బాగుంటాయని ఆశించిన వ్యాపారులకు ప్రస్తుత ధర చుక్కలు చూపిస్తోంది. గత ఏడాది పెళ్లిళ్ల సీజన్‌తో పోలిస్తే నగల అమ్మకాలు ప్రస్తుతం 70 నుంచి 80 శాతం పడిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు. 'పెళ్లిళ్ల కోసం బంగారం కొనాలని చాలామంది భావించారు. అయితే పెరిగిన ధరలు చూసి వాళ్లు తమ నిర్ణయాలను వాయిదా వేసుకుంటున్నారు. ధర ఎప్పుడు తగ్గుతుంది? బంగారం కొనేందుకు ఏది సరైన సమయం అని అదే పనిగా ఫోన్ చేసి అడుగుతున్నారు' అని ఒక నగల వ్యాపారి చెప్పారు. వివాహాల సీజన్ అయినప్పటికీ ధరలు అందుబాటులో లేకపోవటంతో దేశవ్యాప్తంగా పసిడి విక్రయాలు గణనీయంగా పడిపోయాయని భారత బులియన్, జువెలర్స్ అసోసియేషన్ కార్యదర్శి సురేంద్ర మెహతా తెలిపారు.

### ట్రంప్ హెచ్చరికలు.. రూపాయి పతనం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే కెనడా, మెక్సికో, ఈయూ వంటి మిత్ర దేశాలతో పాటు చైనా దిగుమతులపైనా సుంకాలు పెంచేశారు. రేపో మాపో కొన్ని దేశాల దిగుమతులపై ప్రతీకార సుంకాలు తప్పవని హెచ్చరించారు. దీంతో పెట్టుబడులకు ఢోకా లేని పసిడి ధర చుక్కలంటుతోంది. మరోవైపు దేశీయంగా రూపాయి పతనం కూడా పసిడి ధరలు పెరగటానికి ప్రధాన కారణంగా ఉంది. మన దేశ పసిడి అవసరాల్లో 95 శాతానికి పైగా దిగుమతులే దిక్కు. ఇందుకు డాలర్లలో చెల్లించాలి. అయితే డాలర్‌తో రూపాయి మారకం రేటు రోజురోజుకీ క్షీణిస్తోంది. ఈ పతనాన్ని అడ్డుకునేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గత నాలుగు నెలల్లో దాదాపు 9,000 కోట్ల డాలర్లు ఖర్చు చేసింది. అయినప్పటికీ డాలర్‌తో రూపాయి పతనం ఆగలేదు. పరిస్థితి ఇలానే కొనసాగితే మార్చి నెలాఖరుకు డాలర్‌తో రూపాయి మారకం రేటు రూ.90కు దిగజారే ప్రమాదం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. దేశీయ మార్కెట్లో పసిడి పరుగుకు ఇది కూడా ఒక ప్రధాన కారణం.

**ఈ ఏడాది ఇప్పటికే 10% పైగా పెరిగిన ధర**

ఢిల్లీ మార్కెట్లో గురువారం 10 గ్రాముల మేలిమి (24 క్యారట్స్) బంగారం ధర రూ.140 పెరిగి రూ.88,100కు చేరింది. ఒక దశలో రూ.88,600ను తాకింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లోనూ ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం గురువారం ఒక దశలో 2,944.60 డాలర్లకు (సుమారు రూ.2,55,944) చేరింది. దేశీయంగా బంగారం ధర ఈ ఏడాది ఇప్పటికే 10 శాతానికి పైగా ధర పెరిగింది. 2024లో పసిడి ధర 21 శాతానికి పైగా పెరిగిన సంగతి తెలిసిందే.

**సరఫరాకు మించి డిమాండ్**

అంతర్జాతీయంగా సైనిక ఉద్రిక్తతలు తగ్గినా ఆర్థిక అనిశ్చితి కొనసాగుతోంది. ట్రంప్ అధికారం చేపట్టాక ఇది మరింత పెరిగింది. దీంతో భారత్, చైనాతో పాటు ప్రధాన దేశాల కేంద్ర బ్యాంకులు తమ బంగారం రిజర్వులు పెంచుకుంటూ వస్తున్నాయి.

మరోవైపు మిగతా లోహాలతో పోలిస్తే పసిడి ఉత్పత్తి తక్కువ. డిమాండ్ మాత్రం ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక అనిశ్చితితో స్టాక్ మార్కెట్లు 'బేర్' మంటున్నాయి. దీంతో పెట్టుబడులకు పెద్దగా ఢోకా లేని పసిడి మళ్లీ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది.

#### గ్లాండ్ ఫార్మా కొనుగోలు రేసులో

## బ్లాక్‌స్టోన్, వార్‌బర్గ్ పింకస్!

**51% వాటా కొనుగోలుకు పీఈ సంస్థల సన్నాహాలు**
**డీల్ విలువ రూ.26,000 కోట్లు?**

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్ కేంద్రంగా ఉన్న గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ (జీపీఎల్) యాజమాన్యం మరోసారి చేతులు మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ కంపెనీ ఈక్విటీలో ప్రస్తుతం చైనా కేంద్రంగా పనిచేసే షాంఘై ఫోసన్ ఫార్మాస్యూటికల్ కంపెనీకి 51 శాతం వాటా ఉంది. ఈ వాటాను కొనుగోలు చేసేందుకు ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) సంస్థలు బ్లాక్‌స్టోన్, బ్రూక్‌ఫీల్డ్, వార్‌బర్గ్ పింకస్ చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఈ డీల్ విలువ 300 కోట్ల డాలర్ల (సుమారు రూ.26,000 కోట్ల వరకు ఉంటుందని అంచనా.

**8ఏళ్ల క్రితం ఫోసన్ చేతికి:** పీవీఎన్ రాజు 1978లో గ్లాండ్ ఫార్మాను ఏర్పాటు చేశారు. కంపెనీ తయారు చేసే జెనరిక్ ఇంజెక్టబుల్స్‌కు భారత్, అమెరికాతో పాటు దాదాపు 90 దేశాల్లో డిమాండ్ ఉంది. సుమారు ఎనిమిదేళ్ల క్రితం చైనా కంపెనీ షాంఘై ఫోసన్ ఫార్మా.. గ్లాండ్ ఫార్మా ఈక్విటీలో 74 శాతం వాటాను కొనుగోలు చేసింది. 2020లో భారత్-చైనా దేశాల సరిహద్దు ఘర్షణ దగ్గరి నుంచి ఫోసన్.. గ్లాండ్ ఫార్మా నుంచి తప్పుకోవాలని చూస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే 23 శాతం వాటాను ఇతరులకు విక్రయించింది. తాజాగా మిగిలిన 51 శాతం వాటాను కూడా విక్రయించేందుకు పీఈ సంస్థలతో చర్చలు జరుపుతోంది. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు మోర్గాన్ స్టాన్లీ, యూబీఎస్ ఇందుకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నట్టు సమాచారం. అయితే ఈ వార్తలపై స్పందించేందుకు ఫోసన్ ఫార్మా, జీపీఎల్ నిరాకరిస్తున్నాయి.

## రెండేళ్లలో 4 లక్షల ఈవీ చార్జింగ్ పాయింట్లు : టాటా ఈవీ

న్యూఢిల్లీ: దేశంలో విద్యుత్ వాహనాల చార్జింగ్ వ్యవస్థ ఏర్పాటు కోసం "ఓపెన్ కొలాబరేషన్ 2.0" కార్యక్రమాన్ని టాటా.ఈవీ ప్రకటించింది. రెండేళ్లలో దేశవ్యాప్తంగా 4 లక్షలకు పైబడి చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రకటించింది. చార్జింగ్ పాయింట్ ఆపరేటర్లతో భాగస్వామ్యాలు పటిష్ఠం చేసుకోవడంతో పాటు అన్ని కంపెనీల ఈవీ కస్టమర్లకు ఉపయోగపడేలా 30,000 కొత్త పబ్లిక్ చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపింది. ఇందులో భాగంగా టాటా పవర్, చార్జ్‌జోన్, స్టాటిక్, జియోన్‌లతో భాగస్వామ్యాలపై సంతకాలు చేశామని; ఈ కేంద్రాలు అమిత వేగవంతమైన చార్జింగ్ సదుపాయం కల్పిస్తాయని టాటా.ఈవీ ప్రకటించింది. ప్రధాన నగరాలు, ప్రధాన రహదారులపై వీటిని ఏర్పాటు చేస్తారు.

## ఆసియా కుబేరులు అంబానీలే


**బ్లూంబర్గ్ వెల్లడి**

న్యూఢిల్లీ: ఆసియా ఖండంలోనే అత్యంత ధనవంతులైన వ్యాపారవేత్తల కుటుంబంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్‌ఐఎల్) అధినేత ముకేశ్ అంబానీ కుటుంబం నిలిచింది. అంబానీ కుటుంబం 9,050 కోట్ల డాలర్ల (రూ.7.87 లక్షల కోట్లు) సంపదతో ఆసియాలో అమిత సంపన్నులైన 20 కుటుంబాల్లో అగ్రస్థానంలో నిలిచినట్టు బ్లూంబర్గ్ ప్రకటించింది. ఆసియాకు చెందిన మరెన్నో కుటుంబాలు ఆయన తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఆసియా సంపన్న వ్యాపార సామ్రాజ్యాల్లో ఎనర్జీ, టెక్నాలజీ, ఫైనాన్స్ వంటి భిన్న రంగాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సంస్థలున్నాయి. 2002లో సంస్థ వ్యవస్థాపకుడు ధీరూభాయ్ అంబానీ మరణానంతరం ముకేశ్ ఆర్‌ఐఎల్ పగ్గాలు చేపట్టారు. ఒకప్పుడు ఆయిల్ రిఫైనింగ్ రంగంలో కార్యకలాపాలు సాగించే సంస్థగా ఉన్న రిలయన్స్ టెక్నాలజీ, వినియోగ వస్తువులు, ఆర్థిక సర్వీసులు వంటి రంగాలకు విస్తరించడంతో పాటు ఇటీవలే హరిత ఇంధన విభాగంలోకి కూడా ప్రవేశించింది. కాగా ఈ జాబితాలో షాపూర్జీ పల్లోంజీ గ్రూప్, ఓపీ జిందాల్ గ్రూప్ ,బజాజ్ గ్రూప్, హిందూజా గ్రూప్, ఆదిత్య బిర్లా గ్రూప్ ఉన్నాయి.

## పిట్టీ ఇంజనీరింగ్ లాభం రూ.29 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): పిట్టీ ఇంజనీరింగ్ లిమిటెడ్ డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.421 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.28.76 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంతో పోల్చితే లాభం 83.07 శాతం, ఆదాయం 37.95 శాతం వృద్ధి చెందాయి. కాగా డిసెంబరుతో ముగిసిన తొమ్మిది నెలలకు గాను రూ.1,271.06 కోట్ల ఆదాయంపై రూ.86.14 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంచనాలకు తగ్గట్టుగానే పని తీరు ఉందని, కంపెనీ ఇటీవల చేపట్టిన విలీనాలు, కొనుగోళ్లు అన్నింటినీ సమీకృతం చేసే ప్రక్రియ కొనసాగుతోందని పిట్టీ ఇంజనీరింగ్ ఎండీ, సీఈఓ అక్షయ్ ఎస్ పిట్టీ తెలిపారు.

**ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్**



| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 103 | విజయవాడ | 111 |
| వరంగల్ | 103 | గుంటూరు | 116 |
| కరీంనగర్ | 103 | ఒంగోలు | 116 |
| మహబూబ్‌నగర్ | 103 | చిత్తూరు | 90 |
| కర్నూలు | 103 | నెల్లూరు | 95 |
| విశాఖపట్నం | 103 | అనంతపురం | 95 |
| గోదావరి | 111 | | |

**ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)**



14వ తేదీ

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 440 | విజయవాడ | 450 |
| వరంగల్ | 442 | గోదావరి | 455 |
| చిత్తూరు | 493 | విశాఖపట్నం | 465 |
| | | డజను గుడ్లు రూ. 72 | |



**బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)**

| | 24 క్యారెట్లు | 22 క్యారెట్లు | కేజీ వెండి |
|---|---|---|---|
| హైదరాబాద్ | 87,050 ▲ | 79,800 ▲ | 1,07,000 ▲ |
| విజయవాడ | 88,500 ▲ | 82,300 ▲ | 98,000 ▲ |
| విశాఖపట్నం | 86,180 ▲ | 79,000 ▲ | 96,070 ▲ |
| రాజమండ్రి | 87,050 ▲ | 79,809 ▲ | 97,900 ▲ |
| ప్రొద్దుటూరు | 88,300 ▲ | 81,770 ▲ | 96,500 ▲ |
| ముంబై | 85,748 ▲ | 78,545 ▲ | 95,549 ▲ |

## సెన్సెక్స్ 31 పాయింట్లు డౌన్

ముంబై: భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు గురువారం ఆరంభ లాభాలను కోల్పోయి వరుసగా ఏడో రోజూ నష్టాల్లో ముగిశాయి. ఐటీ, బ్యాంకింగ్ రంగ షేర్లలో అమ్మకాలతో పాటు విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగడం ఇందుకు కారణమైంది. గురువారం ఇంట్రాడే ట్రేడింగ్‌లో 751 పాయింట్ల శ్రేణిలో కదలాడిన సెన్సెక్స్.. చివరికి 32.11 పాయింట్ల నష్టంతో 76,138.97 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 13.85 పాయింట్లు కోల్పోయి 23,031.40 వద్ద క్లోజైంది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 16 రాణించగా.. 14 నష్టపోయాయి.

### నాట్కో షేరు 20% పతనం

హైదరాబాద్‌కు చెందిన నాట్కో ఫార్మా లిమిటెడ్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు మార్కెట్ వర్గాలను నిరాశ పరచడంతో కంపెనీ షేరు ఏకంగా 19.99 శాతం పతనమై రూ.973.40 వద్దకు జారుకుంది. దాంతో కంపెనీ మార్కెట్ విలువ ఒక్క రోజులోనే రూ.4,356.85 కోట్లు తగ్గి రూ.17,434.55 కోట్లకు పడిపోయింది.

## హోండా-నిస్సాన్ విలీన ప్రతిపాదన రద్దు

టోక్యో: జపాన్‌కు చెందిన వాహన తయారీ సంస్థలు హోండా, నిస్సాన్, మిత్సుబిషి తమ వ్యాపారాల విలీన ప్రతిపాదనను ఉపసంహరించుకున్నాయి. విలీనం దిశగా జరుగుతున్న చర్చలకు ముగింపు పలికినట్లు గురువారం కంపెనీలు ప్రకటించాయి. తొలుత వ్యాపారాల ఏకీకరణ ద్వారా జాయింట్ హోల్డింగ్ కంపెనీ ఏర్పాటు ప్రతిపాదన నుంచి నిస్సాన్‌ను హోండా అనుబంధ విభాగంగా మార్చే దిశగా చర్చలు మొదలైనట్లు నిస్సాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ మకోటో ఉచిడా తెలిపారు. "ప్రపంచ వాహన మార్కెట్లో పెరిగిన పోటీని తట్టుకునేందుకు మూడు కంపెనీలు ఏకమవ్వాలని భావించాం. కానీ, ప్రస్తుత చర్చలు సాగుతున్న తీరు నిస్సాన్ సత్తాను పూర్తి స్థాయిలో రాబట్టలేదు. అందుకే నిస్సాన్‌ను అనుబంధ విభాగంగా మార్చే ప్రతిపాదనకు ఒప్పుకోలేదని" ఆయన పేర్కొన్నారు. ఇక వ్యాపార పునరుద్ధరణపై దృష్టి పెట్టనున్నట్లు ఆయన చెప్పారు. అయితే, వ్యాపారాల ఏకీకరణను త్వరితగతిన పూర్తి చేసేందుకు షేర్ల మార్పిడిని తాము సూచించినట్లు విడిగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హోండా చీఫ్ ఎగ్జిక్యూటివ్ తొషిరో మిబే అన్నారు.

## రూ.9,499కే సామ్‌సంగ్ 5జీ ఫోన్

**మార్కెట్లోకి గెలాక్సీ ఎఫ్06 హ్యాండ్‌సెట్**

న్యూఢిల్లీ: కొరియా ఎలక్ట్రానిక్ దిగ్గజం సామ్‌సంగ్ రూ.10,000 లోపు ధర గల స్మార్ట్‌ఫోన్ విభాగంలోకి ప్రవేశించింది. దేశీయ మార్కెట్లో గెలాక్సీ ఎఫ్06 హ్యాండ్‌సెట్‌ను విడుదల చేసింది. అలా ఇటీవల ఈ సెగ్మెంట్‌లో స్మార్ట్‌ఫోన్లు జారీ చేసిన కంపెనీల సరసన చేరింది. స్టైలిష్‌గా కనిపించే ఈ స్మార్ట్‌ఫోన్ రెండు వేరియెంట్లలో అందుబాటులో ఉంటుంది. 4జీబీ సిస్టమ్ మెమొరీ, 128 జీబీ స్టోరేజీ గల వెర్షన్ ధర రూ.9,499 కాగా 6జీబీ సిస్టమ్ మెమరీ, 128 జీబీ స్టోరేజీ గల వెర్షన్ ధర రూ.10,999. మీడియాటెక్ డీ6300 ప్రాసెసర్‌తో కూడిన ఈ హ్యాండ్‌సెట్‌ను 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో తీసుకు వచ్చినట్లు సామ్‌సంగ్ ఇండియా జనరల్ మేనేజర్ అక్షయ్ రావు అన్నారు.




# స్పోర్ట్స్


అనుష్క - రితిక

### మ్యాచ్ మధ్యలో ఆరంభ వేడుకలు

వడోదర అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నేడు ఆరంభ వేడుకలు ఘనంగా జరుగనున్నాయి. అయితే ఇది ఆర్‌సీబీ-జీజీ మ్యాచ్‌కు ముందు కాకుండా ఇన్నింగ్స్ విరామంలో రాత్రి 9 గంటలకు ప్రేక్షకులను అలరించనుంది. ఇందులో బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా, సింగర్ మధుబంతి బాగ్చి పాల్గొననున్నారు.




#### ఆటగాళ్ల కుటుంబ సభ్యులకు

## నో చాన్స్!

**చాంపియన్స్ ట్రోఫీ**

**న్యూఢిల్లీ:** బీసీసీఐ సరికొత్త నిబంధనలు ఒక్కొక్కటిగా అమల్లోకి వస్తున్నాయి. ఇప్పటికే బోర్డు చెప్పినట్టు టీమిండియా ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్‌లో పాల్గొనగా.. తాజాగా తమ కుటుంబసభ్యులు లేకుండానే చాంపియన్స్ ట్రోఫీ (సీటీ)కి వెళ్లనున్నారు. ఈనెల 19న ఆరంభం కానున్న సీటీలో పాల్గొనేందుకు జట్టు శనివారం దుబాయ్ పయనం కానుంది. అయితే బోర్డు నూతన ప్రయాణ నియమాల ప్రకారం తొలిసారిగా ఆటగాళ్లు మాత్రమే అక్కడికి వెళ్లబోతున్నారు. విదేశీ పర్యటన 45 రోజులు.. అంతకంటే ఎక్కువగా ఉంటేనే ఆటగాళ్ల కుటుంబసభ్యులకు గరిష్ఠంగా రెండు వారాలపాటు అనుమతి ఉంటుంది. కానీ సీటీ షెడ్యూల్ మూడు వారాలే కావడంతో ప్లేయర్ల భార్యా పిల్లలు స్వదేశాల్లోనే ఉండాల్సి వస్తోంది. ఒకవేళ ఎవరికైనా మినహాయింపు నిచ్చినా.. పూర్తి ఖర్చులు ఆటగాళ్లే భరించాల్సి ఉంటుందని బోర్డు అధికారి పేర్కొన్నాడు.

## మహిళల ధనాధన్‌కు వేళాయె..

**నేటి నుంచే డబ్ల్యూపీఎల్**

**ఆరంభ మ్యాచ్‌లో ఆర్‌సీబీ X గుజరాత్**

రాత్రి 7.30 గంటల నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

**వడోదర:** ఐపీఎల్ తరహాలోనే అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్న మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)కు రంగం సిద్ధమైంది. శుక్రవారం నుంచి మార్చి 15 వరకు ఈ మూడో సీజన్ జరుగనుంది. 2023లో తొలిసారి ఆరంభమైన డబ్ల్యూపీఎల్ గత రెండు అంచెల్లో రెండు వేదికలకే పరిమితమైంది. కానీ ఈసారి బెంగళూరు, ముంబైలకు తోడుగా వడోదర, లఖ్‌నవూ కూడా చేరాయి. ఈ నాలుగు పట్టణాల్లో మొత్తంగా 22 మ్యాచ్‌లు జరుగబోతున్నాయి. ఫైనల్ మ్యాచ్ ముంబైలో ఉంటుంది. ఇక నేటి ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు గుజరాత్ జెయింట్స్‌తో తలపడనుంది. దేశవాళీ క్రికెటర్ల ప్రతిభను వెలికితీసేందుకు ఆరంభించిన ఈ లీగ్‌ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు యువ ప్లేయర్లు సిద్ధమవుతున్నారు. విశేషంగా రాణించడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో మెరిసేందుకు ఈ వేదిక వారికి చక్కటి అవకాశంగా చెప్పవచ్చు. ఎందుకంటే ఈ లీగ్ ద్వారానే శ్రేయాంక పాటిల్, సైకా ఇషాక్ జాతీయ జట్టులో చోటు దక్కించుకోగలిగారు. అలాగే విదేశీ క్రికెటర్లతో డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకోనుండడం కూడా వారికి కలిసివచ్చే అంశం. అయితే స్టార్ ప్లేయర్లు అలీసా హీలీ, సోఫీ మోలినెక్స్, కేట్ క్రాస్ గాయాలతో తాజా సీజన్‌కు దూరమయ్యారు. ఇదిలావుండగా చాలామంది వర్ధమాన ప్లేయర్లు ఈ లీగ్‌లో ఆడుతున్నారని, భారత కెప్టెన్ హోదాలో వారి ప్రదర్శన చూసేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్నట్టు హర్మన్‌ప్రీత్ తెలిపింది. ఇక ఫామ్ కోల్పోయి జట్టులో స్థానం గల్లంతయిన షఫాలీ వర్మకు ఈ లీగ్ కీలకం కానుంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్‌గా తను చెలరేగితే తిరిగి జాతీయ జట్టులో బెర్త్ దక్కించుకోవచ్చు. మరోవైపు మంధాన నేతృత్వంలోని ఆర్‌సీబీకి ఈసారి టైటిల్ నిలబెట్టుకోవడం అంత సులువేమీ కాదు. సోఫీ డివైన్ అందుబాటులో లేకపోగా క్రాస్, మోలినెక్స్, ఆశా శోభన గాయాలతో దూరమయ్యారు. దీనికితోడు స్టార్ ఆల్‌రౌండర్ ఎలిస్ పెర్రీ, శ్రేయాంక గాయాల నుంచి కోలుకుంటున్నారు. పేస్ ఆల్‌రౌండర్ కష్వీ గౌతమ్ (గుజరాత్)పై కూడా అందరి దృష్టి నెలకొంది. అటు రెండుసార్లు రన్నరప్‌గా నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం షఫాలీ, లానింగ్, జెమీమా, సదర్లాండ్, కాప్‌లతో పటిష్ఠంగా కనిపిస్తోంది. యూపీ వారియర్స్‌కు దీప్తి శర్మ, గుజరాత్ జెయింట్స్‌కు ఆష్లే గార్డ్‌నర్ ఈసారి నూతన కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు.

## 'బెంగళూరు' సారథి రజత్ పటీదార్



**బెంగళూరు:** ఐపీఎల్ జట్టు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) నూతన సారథిగా రజత్ పటీదార్ (31) నియమితుడయ్యాడు. గతేడాది జట్టుకు నాయకత్వం వహించిన ఫా డుప్లెసిని ఫ్రాంచైజీ వదిలేసుకోవడంతో ఈ సీజన్‌లో జట్టు పగ్గాలను ఎవరికి అప్పగిస్తారనేది సస్పెన్స్‌గా మారింది. మళ్లీ కోహ్లీకే కెప్టెన్సీ కట్టబెడతారనే ఊహాగానాలు కూడా బలంగా వినిపించాయి. కానీ, గురువారం అనూహ్యంగా పటీదార్ పేరును ఫ్రాంచైజీ యాజమాన్యం ప్రకటించింది. గత నవంబరులో బెంగళూరు అట్టిపెట్టుకున్న వారిలో రజత్ ఒకడు. దేశవాళీ టోర్నీలైన సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే ట్రోఫీల్లో మధ్యప్రదేశ్‌కు రజత్ నాయకత్వం వహించాడు. అతడు జట్టును నడిపించిన విధానాన్ని నిశితంగా గమనించామని కోచ్ ఆండీ ఫ్లవర్ చెప్పాడు. భారత జట్టు తరఫున రజత్ మూడు టెస్టులు, ఒక వన్డే ఆడాడు. కాగా, కొత్త కెప్టెన్‌కు కోహ్లీ శుభాకాంక్షలు చెప్పాడు. 'ఈ స్థానంలో ఉండడానికి తగిన అర్హత సాధించావు. మేమంతా నీ వెనుకే ఉంటాం. నువ్వు సారథిగా ఎదగడానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామ'ని వీడియో సందేశంలో విరాట్ చెప్పాడు.



### రాజస్థాన్ బౌలింగ్ కోచ్‌గా బహుతులే

రాజస్థాన్ రాయల్స్ స్పిన్ బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ ఆటగాడు సాయిరాజ్ బహుతులే నియమితుడయ్యాడు. లెగ్ స్పిన్నర్ అయిన బహుతులే భారత్ తరఫున రెండు టెస్ట్‌లు, ఎనిమిది వన్డేలు ఆడాడు. ముంబై, బెంగాల్, కేరళ జట్లకు అతడు మెంటార్‌గానూ పని చేశాడు. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో కలసి పనిచేయడానికి ఎంతో ఉత్సుకతతో ఉన్నట్టు బహుతులే చెప్పాడు.

## పంత్ ఆగాల్సిందే..



- వన్డేల్లో నెం.1 కీపర్ రాహులే
- కోచ్ గంభీర్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ:** వన్డేలలో జట్టు కీపర్ ఎవరో కోచ్ గౌతమ్ గంభీర్ తేల్చేశాడు. తద్వారా ఈ అంశంపై జరుగుతున్న చర్చలకు ఫుల్‌స్టాప్ పెట్టాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో కీపర్ కేఎల్ రాహులేనని స్పష్టంచేశాడు. ఈనేపథ్యంలో వన్డేలలో కీపర్ స్థానం కోసం రిషభ్ పంత్ ఎదురు చూడక తప్పదని చెప్పాడు. ఇంగ్లండ్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో రాహుల్ కీపర్‌గా వ్యవహరించాడు. ఇక..బుధవారంనాటి ఆఖరి వన్డేలో ఐదో నెంబర్‌లో బ్యాటింగ్‌కు దిగిన రాహుల్ 29 బంతుల్లో 40 పరుగులు చేసి బ్యాటింగ్‌లోనూ సత్తా చాటాడు. 'ప్రస్తుతానికైతే వన్డేలలో మా నెం.1 కీపర్ రాహులే. ఈమేరకు అతడు తన సమర్థతను నిరూపించుకున్నాడు కూడా. జట్టులో ఇద్దరు వికెట్ కీపర్లున్నారు. కానీ టీమ్‌లో ఇప్పుడున్న నాణ్యమైన ఆటగాళ్ల రీత్యా చూస్తే ఇద్దరు కీపర్లను ఆడించలేం. తనకు అవకాశం లభించినప్పుడు సత్తా చాటేందుకు పంత్ సిద్ధంగా ఉండాలి' అని గంభీర్ అన్నాడు. 2022 డిసెంబరులో ఘోర రోడ్డు ప్రమాదంలో పంత్ గాయపడిన సంగతి తెలిసిందే. దాంతో 2023 వన్డే ప్రపంచకప్‌లో 32 ఏళ్ల రాహుల్ కీపర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు.

## తెలంగాణకు రెండు కాంస్యాలు


మునీక్/రష్మీ

డెహ్రాడూన్: జాతీయ క్రీడలను రెండు కాంస్య పతకాలతో తెలంగాణ ముగించింది. గురువారం జరిగిన షాట్‌గన్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో మునీక్/రష్మీ ద్వయం కాంస్య పతకం సొంతం చేసుకుంది. నెట్‌బాల్ మిక్స్‌డ్ విభాగంలోనూ తెలంగాణ జట్టు మూడో స్థానం దక్కించుకుంది. కాంస్య పతక పోరులో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ 31-31తో సమంగా నిలిచాయి. దాంతో రెండు జట్లకు కాంస్య పతకాలు ప్రకటించారు. కాగా..గత నెల 28న ప్రారంభమైన జాతీయ క్రీడల్లో పోటీలు గురువారం ముగిశాయి. శుక్రవారం ముగింపు కార్యక్రమం జరుగుతుంది. కాగా పట్టికలో ఆంధ్ర జట్టు 14 (7-1-6) పతకాలతో 18వ స్థానం, తెలంగాణ 18 (3-3-12) పతకాలతో 26వ స్థానంలో నిలిచాయి. ఇక ఓవరాల్‌గా చూస్తే సర్వీసెస్ 121 (68 స్వర్ణ, 26 రజత, 27 కాంస్య) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది. మహారాష్ట్ర (54 స్వర్ణ, 71 రజత, 73 కాంస్య-198) రెండో స్థానం, హరియాణా (48 స్వర్ణ, 47 రజత, కాంస్య 58-153) మూడో స్థానం సాధించాయి.



- ఫైనల్లో పాక్ X కివీస్ నేడు
- ముక్కోణపు సిరీస్

## టైటిల్ ఎవరిదో?

**సోనీ స్పోర్ట్స్‌లో మ.2.30 నుంచి..**

**కరాచీ:** చాంపియన్స్ ట్రోఫీకి ముందు చివరి సన్నాహక మ్యాచ్‌కు పాకిస్థాన్, న్యూజిలాండ్ సై అంటున్నాయి. శుక్రవారం జరిగే ముక్కోణపు సిరీస్ ఫైనల్లో రెండుజట్లూ అమీతుమీ తేల్చుకోనుంది. యాదృచ్ఛికంగా ఈ నెల 19 నుంచి జరిగే చాంపియన్స్ ట్రోఫీ ఆరంభ మ్యాచ్‌లోనూ కివీస్‌తోనే పాక్ తలపడాల్సి ఉంది. కాగా, ముక్కోణపు సిరీస్‌లో పాక్, దక్షిణాఫ్రికాను ఓడించిన కివీస్ ఫైనల్లోకి అడుగుపెట్టింది. అయితే, దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో 353 పరుగుల రికార్డు లక్ష్యాన్ని ఛేదించిన పాక్ ఫుల్‌జోష్‌లో ఉంది. ఐసీసీ టోర్నీ ముందు రిజ్వాన్, సల్మాన్ ఆఘా, ఫఖర్ జమాన్ మంచి ఫామ్‌లో ఉన్నారు. కానీ, డెత్ బౌలింగ్ కొంత ఆందోళనకరంగా ఉంది. మరోవైపు న్యూజిలాండ్ కూడా ఎంతో బలంగా ఉంది. విలియమ్సన్, ఫిలిప్స్, కాన్వే బ్యాట్‌తో అదరగొడుతున్నారు. ప్రత్యర్థితో పోల్చితే కివీస్ బౌలింగ్ మెరుగ్గా కనిపిస్తోంది. ఇరుజట్లూ జోరుమీద ఉండడంతో ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగనుంది.

## పోరాడి ఓడిన భారత్

**దక్షిణ కొరియా గెలుపు**
**ఆసియా టీమ్ చాంపియన్‌షిప్**

క్వింగ్డావో (చైనా): ఆసియా మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ గ్రూప్-డి రెండో పోరులో భారత్ ఓటమి చవిచూసింది. గురువారం జరిగిన పోరులో దక్షిణ కొరియా 3-2తో భారత్‌పై గెలుపొందింది. అయితే గ్రూపులో రెండో స్థానంలో నిలిచిన మనోళ్లు ఇప్పటికే క్వార్టర్‌ఫైనల్‌కు చేరారు. కొరియాతో..తొలుత మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల/తనీషా క్రాస్టో జంట, సింగిల్స్‌లో మాళవిక పరాజయం పాలయ్యారు. పురుషుల సింగిల్స్‌లో సతీష్, మహిళల డబుల్స్‌లో గాయత్రి/ట్రీసా నెగ్గడంతో మనోళ్లు 2-2తో సమం చేశారు. కానీ పురుషుల డబుల్స్‌లో సాత్విక్/అర్జున్ ఓడడంతో కొరియాకు విజయం దక్కింది. శుక్రవారం జరిగే క్వార్టర్ ఫైనల్లో జపాన్‌తో భారత్ అమీతుమీ తేల్చుకుంటుంది. ఇందులో విజయం సాధిస్తే కనీసం కాంస్య పతకం ఖాయమవుతుంది.

## అఫ్రీదికి జరిమానా

**కరాచీ:** దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో సఫారీ బ్యాటర్ మాథ్యూ బ్రిట్జ్‌కీతో రెచ్చగొట్టే విధంగా వ్యవహరించినందుకుగాను పాక్ పేసర్ షహీన్‌షా అఫ్రీది మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతోపాటు ఓ డీమెరిట్ పాయింట్‌ను అతడి ఖాతాలో చేర్చారు. అలాగే బవుమా రనౌట్ అయినప్పుడు సౌద్ షకీల్, కమ్రాన్ గులామ్ అతిగా సంబరాలు చేసుకొన్నారు. దీంతో వారి మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధిస్తున్నట్టు ఐసీసీ పేర్కొంది.

## రుణం కట్టలేదని ఇంటి గేటు ఎత్తుకెళ్తారా?

- గతంలో పుస్తెల తాళ్లను జమ చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది
- ఇప్పుడూ అదే ఆనవాయితీ కొనసాగిస్తోంది: కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి రాష్ట్రంలో ఆడబిడ్డల పుస్తెలతాళ్లను అప్పుల కింద జమ చేయించిన దుష్ట చరిత్ర కాంగ్రెస్‌ది అని.. అదే ఆనవాయితీని ఇప్పుడూ కొనసాగిస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుయ్యబట్టారు. బ్యాంకు రుణం కట్టలేదని పాడి రైతు ఇంటి గేటు ఎత్తుకెళ్తారా? ఇదేం పద్ధతి? బ్యాంకు అధికారులకు.. దొంగలకు పెద్ద తేడా లేదు.. అని ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. బడా బాబులకు కోట్లాది రూపాయల రుణాలను రైట్ ఆఫ్ చేస్తున్న బ్యాంకులు.. పేదల వద్దకు వచ్చే సరికి వారి రక్తం తాగుతున్నాయని విమర్శించారు. జనగామ జిల్లా ఏడునూతల గ్రామానికి చెందిన పాడి రైతు ప్రేమలత ఇంటి గేటును బ్యాంకు సిబ్బంది ఎత్తుకుపోవడంపై ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకరాలను రైతులు చూస్తూ ఊరుకోరని, కాంగ్రెస్ నేతలను తమ ఇంటి గేటు కూడా తొక్కనీయరని కేటీఆర్ హెచ్చరించారు.

## మేం 'పింక్ బుక్' పెడతాం!

- అందరి లెక్కలు రాసి.. అధికారంలోకి రాగానే అంతకంతా తిరిగి చెల్లిస్తాం: ఎమ్మెల్సీ కవిత

జనగామ/యాదాద్రి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): 'బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ కక్షపూరితంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు పెడుతోంది. మేం కూడా పింక్ బుక్ మెయింటైన్ చేస్తాం. అధికారంలోకి రాగానే అంతకు అంతా తిరిగి చెల్లిస్తాం' అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. గురువారం ఆమె జనగామ, పెంబర్తి, భువనగిరిలో విలేకరులతో మాట్లాడారు. తాము కూడా అందరి లెక్కలు రాసి పెట్టుకుంటున్నామని, తమకు ఉద్యమం ఎలా చేయాలో, లెక్కలు ఎలా రాసుకోవాలో జయశంకర్ నేర్పించారన్నారు. అక్రమ కేసుల నుంచి తమ కార్యకర్తలను కాపాడుకుంటామని, అధికారంలోకి రాగానే కాంగ్రెస్ లెక్కలు తీసి అంతకు అంతా తిరిగి చెల్లిస్తామని చెప్పారు. అటు రాహుల్ గాంధీకి, ఇటు రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని విమర్శించారు. వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్‌లో పావలా వంతు కూడా అమలు చేయలేదని, దీనిపై ఎక్కడ నిలదీస్తారనే భయంతోనే రాహుల్‌గాంధీ తన ఓరుగల్లు పర్యటనను రద్దు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎన్నికై పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరికి వ్యతిరేకంగా తీర్పు రావడం, తద్వారా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో బీసీల జనాభా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపుతోందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో పనులకు 10 నుంచి 15 % కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు.

## ఇసుక ఆదాయం కొండల్‌రెడ్డి జేబులోకే:క్రిశాంక్

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఇసుక అక్రమ దందా పెరిగిపోయిందని, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి జేబులోకి వెళ్తోందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో కొత్త ఇసుక పాలసీతో ఏటా రూ.800 కోట్లకుపైగా ఆదాయం వచ్చిందన్నారు. అయితే, రేవంత్‌రెడ్డి పాలనలో ఇసుక అక్రమ దందా పెరిగిపోయి.. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోందని క్రిశాంక్ విమర్శించారు.

## కాంగ్రెస్‌లో అసమ్మతి పెరుగుతోంది

- 25 మంది ఎమ్మెల్యేలు ఒక్కటయ్యారు: ఎర్రబెల్లి

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌లో అసమ్మతి రోజురోజుకూ పెరుగుతోందని, హామీలు నెరవేర్చడంలో విఫలమడంతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వస్తే బీఆర్ఎస్‌కు వందసీట్లు వస్తాయని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా వెల్లికట్టె గ్రామశివారులో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇప్పటికే తీవ్ర వ్యతిరేకత ఉందని, ఎమ్మెల్యేల్లోనూ అసమ్మతి పెరుగుతోందని, ఇప్పటికే 25 మంది ఒక్కటయ్యారని, ప్రభుత్వం కూలబోతోందనడానికి ఇదే మొదటి సంకేతమన్నారు. ఈ పరిస్థితుల్లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే తాము వంద సీట్లు గెలుస్తామని, ఇక రాబోయే ఎన్నికల్లో తమ పార్టీయే విజయం సాధించబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

## ఆన్‌లైన్, టోల్‌ఫ్రీ కాదు..
## ఇంటింటికీ వెళ్లి రీ సర్వే చేయాలి: ఆర్.కృష్ణయ్య

బర్కత్‌పుర, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): 'ఆన్‌లైన్, టోల్‌ఫ్రీ కాదు.. ఇంటింటికి వెళ్లి రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి. ఇందులో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా పాల్గొనాలి' అని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. కులగణనలో పాల్గొన్న కుటుంబాలకే కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు ప్రభుత్వం జారీ చేయాలని అన్నారు. గురువారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ సంఘాల సమావేశానికి ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీలో బిల్లు పెట్టి స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతామని సీఎం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే కులగణనలో కొన్ని లోపాలు ఉండడం వల్ల పూర్తి రీ సర్వే నిర్వహించాలని కోరారు.

## మాదిగ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయండి

- సీఎం రేవంత్‌కు మాదిగ జేఏసీ చైర్మన్ రవి విజ్ఞప్తి

పంజాగుట్ట, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ ఉద్యమం సందర్భంగా మాదిగ ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని సీఎం రేవంత్‌ను మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు. అలాగే మాదిగ అమరవీరుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. మాదిగ ప్రజాసంఘాల నాయకులతో కలిసి రేవంత్‌రెడ్డిని కలిసి అంశాలపై వినతిపత్రం సమర్పించారు. మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని సీఎంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వర్గీకరణ ఉద్యమంలో పాల్గొన్న మాదిగ నాయకులను ఉద్యమకారులుగా గుర్తించాలని, 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు.

## దక్షిణాదికీ వ్యాపిస్తున్న జీబీఎస్

- ఆంధ్రప్రదేశ్‌లో తొలి మరణం నమోదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ఇటీవల మహారాష్ట్రను వణికిస్తున్న గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) నెమ్మదిగా దక్షిణాదికీ వ్యాపిస్తోంది. మహారాష్ట్రలో ఈ కేసులు ఎక్కువగా వెలుగు చూస్తుండగా.. ఇటీవలే తెలంగాణలో కూడా వ్యాధి లక్షణాలు బయటపడ్డాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో పదేళ్ల బాలుడు జీబీఎస్ కారణంగా మృతిచెందడం కలకలం రేపింది. తొలుత శ్రీకాకుళం, విశాఖపట్నంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన ఆ బాలుడిని ఆ తర్వాత రాగోలులోని జెమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆ చిన్నారి బ్రెయిన్‌డెడ్ అయినట్టు వైద్యులు నిర్ధారించారు. మహారాష్ట్రలోని పుణెలో జీబీఎస్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఇక్కడ ఇప్పటి వరకూ 200కుపైగా అనుమానిత కేసులు బయటపడ్డాయి. వారిలో 52 మంది ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్‌లో చికిత్స పొందుతున్నారు. 20 మంది వెంటిలేటర్‌పై ఉన్నారు. జీబీఎస్ కారణంగా ముంబైలో తొలి మరణం నమోదైంది. ఈ నెల 10న కూడా ముంబైలో 53 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. మహారాష్ట్రలో ఇప్పటి వరకూ మొత్తం 8 మరణాలు సంభవించాయి. జీబీఎస్ అనేది శరీరంలోని నాడీవ్యవస్థను ప్రభావితం చేసే అరుదైన, తీవ్రమైన నరాల వ్యాధి. ఇదొక ఆటో ఇమ్యూన్ డిజార్డర్. ఇది నరాలపై దాడి చేస్తుంది. దీంతో కండరాల బలహీనత, పక్షవాతం, కొన్ని సందర్భాల్లో శ్వాసకోశ వైఫల్యానికి దారితీస్తుంది. ఈ వ్యాధి సోకడానికి కచ్చితమైన కారణం తెలియదు కానీ.. తరచుగా వైరల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల కారణంగా వస్తుంటుంది. ఇది శరీరంలో వేగంగా అభివృద్ధి చెంది రోగ నిరోధక శక్తిపై దాడిచేస్తుంది. దీనివల్ల శ్వాసకోశ కండరాలు ప్రభావితమైతే.. ఇంటెన్సివ్ కేర్‌లో వెంటిలేషన్‌పై ఉంచి చికిత్స అందించాల్సి ఉంటుంది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల్లో ఈ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాల ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు సూచించారు. జీబీఎస్ అంటువ్యాధి కాదని ప్రజలకు భరోసానిచ్చారు.

# బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు



**ఆ పార్టీ మోసాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి.. బీసీ నాయకులకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచన**

- 19న విస్తృత స్థాయి సమావేశంపై కేటీఆర్, హరీశ్‌తో చర్చ
- సిల్వర్ జూబ్లీ వేడుకలు, భారీ సభ నిర్వహణపై దిశానిర్దేశం

హైదరాబాద్/గజ్వేల్/మర్కుక్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ సర్కార్‌కు లేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దుయ్యబట్టారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని వ్యవసాయక్షేత్రంలో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్, పలువురు నాయకులు గురువారం కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కులగణనపై బీఆర్ఎస్ చేపట్టిన నిరసనలతో ప్రభుత్వం దిగివచ్చిందని, రీ సర్వే చేపట్టిందని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేసే దాకా ప్రభుత్వంపై పోరాటానికి ప్రజలను సమాయత్తం చేయాలన్నారు. కాగా, బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ఆవిర్భవించి 25 ఏళ్లు కావస్తున్న నేపథ్యంలో.. త్వరలో సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించేందుకు ఆ పార్టీ సమాయత్తమవుతోంది. ఈనెల 19న పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో తగిన ఏర్పాట్లు చేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కేసీఆర్ ఆదేశించారు. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణ, పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం తదితర అంశాలపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఈ నేపథ్యంలో ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో కేసీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. 19న నిర్వహించే విస్తృత స్థాయి సమావేశంతోపాటు ఇటీవల ప్రకటించిన సభకు సంబంధించిన తేదీ, వేదిక వంటి అంశాలపై లోతుగా చర్చించినట్లు తెలిసింది. కాగా, కులగణనలో వైఫల్యాలను డిప్యూటీ సీఎం భట్టి పరోక్షంగా అంగీకరించారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, ఆ కారణంగానే స్థానిక ఎన్నికలను మరింత ఆలస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# తేలిన ఎమ్మెల్సీ బరి!

(మొదటిపేజీ తరువాయి)

17 నామినేషన్లు రాగా.. ఒకటి తిరస్కరణకు గురైంది. ఒకరు నామినేషన్ వెనక్కి తీసుకున్నారు. ఇక నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో ముగ్గురు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు.




### సిట్టింగ్ స్థానంపై కాంగ్రెస్ గురి

కరీంనగర్ పట్టభద్రుల స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పట్టుదలతో ఉండగా.. గెలుపు కోసం బీజేపీ ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం ఈ స్థానంలో ఆ పార్టీకి చెందిన టీ జీవన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం పలువురు పోటీ పడ్డా పార్టీ రాష్ట్ర నాయకత్వం వీ నరేందర్‌రెడ్డిని ఎంపిక చేసింది. నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్‌గా ఉత్తర తెలంగాణలో గుర్తింపు ఉన్న వ్యక్తి కావడంతో బీజేపీ కూడా విద్యాసంస్థల అధినేతనే రంగంలోకి దింపింది. చిన్నమైల్ అంజిరెడ్డి ఆ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగారు. బీఆర్ఎస్ పోటీ చేయకూడదని నిర్ణయించుకోవడంతో ఆ పార్టీ టికెట్ ఆశించిన కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. బీఆర్ఎస్ టికెట్ ఆశించిన ట్రస్మా మాజీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు ప్రైవేట్ విద్యాసంస్థల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ టికెట్ కోసం చివరివరకు ప్రయత్నించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తూ నామినేషన్ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో పాటు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావును పంపించింది. బీజేపీ అభ్యర్థి గెలుపు బాధ్యతను కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ తీసుకుని నియోజకవర్గ పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇరు పార్టీలు క్షేత్రస్థాయిలో క్యాడర్‌కు బాధ్యతలు అప్పగించి పట్టభద్రుల మద్దతు కూడగట్టడానికి వ్యూహాత్మకంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. టికెట్ ఆశించి భంగపడి.. వేరే పార్టీ అభ్యర్థులుగా బరిలోకి దిగిన రెబల్స్ ప్రధాన పార్టీలకు సవాల్ విసురుతూ ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. లంటు చంద్రశేఖర్ (ఆలిండియా కిసాన్ జనతా పార్టీ), దొడ్ల వెంకటేశం (తెలంగాణ ప్రజాశక్తి పార్టీ), బక్క జడ్సన్ (విద్యార్థుల రాజకీయ పార్టీ), మంద జ్యోతి (ధర్మసమాజ్ పార్టీ), బొల్లి సుభాష్ (తెలంగాణ ద్రవిడ ప్రజల పార్టీ), సిలివేరు ఇంద్రగౌడ్ (నేషనల్ నవ క్రాంతి పార్టీ), స్వతంత్ర అభ్యర్థులుగా ముస్తాక్ అలీతో పాటు మరో 44 మంది బరిలో ఉన్నారు. కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మల్క కొమురయ్య (బీజేపీ), యాటకారి సాయన్న (బహుజన సమాజ్ పార్టీ), గవ్వల లక్ష్మి (దళిత బహుజన్ పార్టీ), వై అశోక్‌కుమార్, కంటె సాయన్న, కూర రఘోత్తంరెడ్డి, చాలిక చంద్రశేఖర్, జగ్గు మల్లారెడ్డి, తిరుమల్‌రెడ్డి ఇన్నారెడ్డి, మామిడి సుధాకర్‌రెడ్డి, ముత్తారం నర్సింహస్వామి, వంగ మహేందర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి వేముల, సిలివేరు శ్రీకాంత్, ఎల్ సుహాసిని (ఇండిపెండెంట్లు) పోటీలో ఉన్నారు.

### పెరిగిన ఓటర్ల సంఖ్య

42 అసెంబ్లీ స్థానాల పరిధిలో ఉన్న కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గంలో 3,55,159 ఓట్లు, ఉపాధ్యాయ నియోజకవర్గంలో 28,088 ఓట్లు ఉన్నాయి. 2019లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం 1,96,321 ఓట్లు, ఉపాధ్యాయ స్థానంలో 23,214 ఓట్లు ఉన్నాయి. పోటీ చేయాలని నిర్ణయించుకున్న ఆశావహులు నాలుగు నెలల ముందు నుంచే ఓటర్లను పోటాపోటీగా నమోదు చేయించడంతో ఈసారి ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది.

## నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ బరిలో...

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానంలో ఉత్కంఠ పోరుకు తెరలేచింది. గురువారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 19 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ముగ్గురు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఈ సీటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఉపాధ్యాయ సంఘాలు హోరాహోరీగా తలపడుతుంటే, పాగా వేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. ఈ స్థానంలో ఇప్పటివరకు బీజేపీ మాత్రమే తన అభ్యర్థిని అధికారికంగా ప్రకటించగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రత్యక్షంగా ఎవరికీ మద్దతు తెలపకుండా తటస్థంగా ఉన్నాయి. బీసీ నినాదంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ అభ్యర్థులకు మొదటి, ద్వితీయ ప్రాధాన్య ఓట్లు వేయాలని సూచించడంతో పోరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి యూటీఎఫ్ మద్దతుతో మరోసారి బరిలో దిగితే, పీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి టీపీఆర్టీయూ మద్దతుతో పోటీ చేస్తున్నారు. పీఆర్టీయూటీఎస్ మద్దతుతో పింగిలి శ్రీపాల్, బీజేపీ అభ్యర్థిగా పులి సరోత్తంరెడ్డి పోటీ చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ బీసీ నినాదంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మద్దతుతో బరిలో నిలిచారు. ఈ ఐదుగురు అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ కొనసాగనుంది. తనకు అధికారికంగా మద్దతివ్వాలని హర్షవర్ధన్ రెడ్డి ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, మూడు ఉమ్మడి జిల్లాల మంత్రులకు ఇప్పటికే విన్నవించినా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ప్రకటించలేదు. మరోవైపు శ్రీపాల్‌రెడ్డి సైతం కాంగ్రెస్ మద్దతు కోసం ప్రయత్నిస్తున్నారు. గత ఎన్నికల్లో అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్సీ పూల రవీందర్‌కి మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ఎవరికీ మద్దతు ఇవ్వబోమని ప్రకటించింది. ఈ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయుల మద్దతు సాధించేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో 24,905 మంది ఓటర్లు ఉండగా 200 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.



## ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారానే కుల ధ్రువీకరణ పత్రాలివ్వాలి

- వర్గీకరణ చట్టరూపం దాల్చక ముందే లోపాలు సరిచేయాలి: మందకృష్ణ

బర్కత్‌పుర, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఎస్సీల లోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. షమీమ్ అక్తర్ నివేదికలో లోపాలు ఉన్నాయని, వర్గీకరణ చట్టరూపం దాల్చకముందే లోపాలను సరిచేయాలని కోరారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మిత అయ్యాల్వార్ సంఘం అధ్యక్షుడు యండ్రపల్లి రాంబాబు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీలలో కొన్ని కులాలకు ఆర్డీఓ ద్వారా, మరికొన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. వీటిని పరిష్కరించేందుకు అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారానే ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గ్రూప్- 3లో ఉన్న ఇబ్బందులను ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, వాటిని సవరించి అన్ని కులాలకు న్యాయం చేయాలని విన్నవించారు. మహార్, నేతకాని, గోసంగి కులాలు మాల కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని, అవసరం అయితే మాలలను డీ గ్రూప్‌లో చేర్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మాదిగలతో పాటు అన్యాయానికి గురైన అన్ని కులాల పక్షాన పోరాడతామని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు.

# సంజయ్, కిషన్‌రెడ్డి.. కోతల రాయుళ్లు

**బీజేపీ నేతలు ఐటీఐఆర్ తీసుకువచ్చి మాట్లాడాలి**




- ఐటీఐఆర్ వచ్చేవరకు పోరాటం చేస్తా
- నేనేంటో, నా పనితనం ఏంటో రాష్ట్ర నేతలకు, రాహుల్, ఏఐసీసీ నేతలకు తెలుసు
- నా అవసరం ఉందనుకుంటే పదవి ఇస్తారు
- పదవి ఉన్నాలేకున్నా పార్టీ కోసం పని చేస్తా
- కవితా..పింక్ బుక్ అంటూ రెచ్చగొట్టకు
- వరంగల్ రావాలంటే రాహుల్ భయపడతడా
- కన్యాకుమారి - కశ్మీర్ పాదయాత్ర చేశాడు
- కేసీఆర్ 10 కిమీ పాదయాత్ర చేయగలడా?
- టీపీసీసీ వర్కింగ్‌ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ప్రజల కోసం తాను రాష్ట్ర రాజకీయాల్లో ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంటానని టీపీసీసీ అధ్యక్షుడు జగ్గారెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌కోసం కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌పై ఏడాదిగా ఒత్తిడి పెడుతున్నానని చెప్పారు. ఐటీఐఆర్ మంజూరయ్యే వరకు గుర్తు చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు. ఐటీఐఆర్ వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలమందికి ఉపాధి దొరుకుతుందన్నారు. గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకరులతో మాట్లాడారు. సంగారెడ్డి కౌన్సిలర్, మునిసిపల్ చైర్మన్, ఎమ్మెల్యేగా జిల్లా రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నట్లు ఆయన చెప్పారు. కౌన్సిలర్‌గా ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉన్నట్టు చెప్పారు. రాష్ట్రానికి ఐటీఐఆర్ వచ్చే వరకు పోరాటం చేస్తూనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. తాను సంగారెడ్డికి ఐఐటీ తెచ్చినట్టు గుర్తు చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్ల గడిచిందన్నారు. రాష్ట్రం నుంచి 8మంది ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులుగా ఉన్నా హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను తీసుకువచ్చేందుకు ప్రధానితో ఎందుకు మాట్లాడటంలేదని జగ్గారెడ్డి ప్రశ్నించారు. కోతలు కోయడం తప్ప రాష్ట్రానికి డబ్బులు తెచ్చింది లేదన్నారు. బండి సంజయ్, కిషన్‌రెడ్డిలను ఆయన కోతల రాయుళ్లుగా అభివర్ణించారు. పింక్‌బుక్ అంటూ సీఎం రేవంత్‌ను ఎందుకు రెచ్చగొడతారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను జగ్గారెడ్డి ప్రశ్నించారు. రేవంత్ ఏదైనా అంటే మళ్లీ బాధపడాల్సింది మీరే కదా అని అన్నారు. ఆమె జైలులో పడిన ఇబ్బందులు చూసి తాముకూడా బాధపడ్డామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసర రాజకీయాలు అవసరమా? అని కవితను ప్రశ్నించారు. కాగా, కేసీఆర్ చేసిన పనుల వల్ల రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయిందని జగ్గారెడ్డి అన్నారు. ప్రస్తుతం నిధులు సర్దుబాటు చేయలేక సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తలలు పట్టుకుంటున్నారని చెప్పారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ, వరంగల్ రావడానికి భయపడతారా అని ఆయన అన్నారు. కేసీఆర్ కనీసం 10 కిలోమీటర్లు పాదయాత్ర చేయగలరా? అని ప్రశ్నించారు. తనకు పదవులు ముఖ్యం కాదని, పదవులు ఉన్నా..లేకున్నా రాహుల్ ఏ పని చెబితే ఆ పని చేస్తానని జగ్గారెడ్డి పేర్కొన్నారు. తానేంటో, తన పనితనం ఏంటో రాష్ట్ర నేతలకు, రాహుల్ గాంధీకి, ఏఐసీసీ నేతలకు తెలుసునని ఆయన చెప్పారు. తన అవసరం ఉందనుకుంటే వారే పదవి ఇస్తారని వ్యాఖ్యానించారు.

# బీసీ రిజర్వేషన్లపై 2 బిల్లులు!

## 'స్థానిక' రిజర్వేషన్లపై ఒకటి.. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లపై మరొకటి


### అసెంబ్లీల్లో పెట్టే యోచనలో సర్కారు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బీసీలకు రిజర్వేషన్ల కోసం ఏర్పాటు చేయనున్న ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం రెండు బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం ఒకటి, వారికి విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం మరొక బిల్లును పెట్టాలని యోచిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిషన్ ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. అదేవిధంగా విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లకు కూడా ఒక కమిషన్ నివేదిక అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఆ రంగాల్లో వారికి రిజర్వేషన్లు పెంచాలంటే దానికి ప్రాతిపదిక ఏంటన్న విషయంపై కమిషన్ నివేదిక అవసరమవుతుంది. బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లో ఇప్పటివరకు ఉన్న ప్రాతినిధ్యాన్ని లెక్కించి, పరిశీలించి, కమిషన్ నివేదిక ఇస్తేనే ఆ ప్రక్రియకు బలం చేకూరుతుంది. కానీ, ఇప్పటికిప్పుడు మరో కమిషన్ వేసి, నివేదిక తెప్పించడానికి సమయం సరిపోతుందా? అన్న చర్చ కూడా ప్రభుత్వ వర్గాల్లో నడుస్తోంది. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం తొలుత కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపు విషయంపైనే కసరత్తు చేసింది. కానీ, తాజాగా బీసీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను పెంచేందుకు అసెంబ్లీలో బిల్లు పెడతామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో రెండు ప్రత్యేక బిల్లులు అవసరమని భావిస్తోంది. స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలపై ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఒకే బిల్లును పెట్టలేదు. తమిళనాడులో రిజర్వేషన్లు అధిక శాతంగా ఉన్నా.. అవి విద్య, ఉద్యోగాల్లోనే ఉన్నాయి. అక్కడ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు లేవు, విద్య, ఉద్యోగాల్లో మాత్రమే 69 శాతం మేర అమల్లో ఉన్నాయి. ఇప్పుడు తెలంగాణ కూడా స్థానిక సంస్థలకు ఒకటి, విద్య, ఉద్యోగాలకు మరొక బిల్లు పెట్టాలనే ఆలోచన చేస్తోంది. ఈ బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి పార్లమెంటుకు పంపి.. జాతీయ స్థాయిలో పోరాటం చేయాలని భావిస్తోంది. కాగా, బిహార్‌లో బీసీలకు విద్య, ఉద్యోగాల్లో ఉన్న ప్రాతినిధ్యానికి సంబంధించి ఆ రాష్ట్ర ప్రభుత్వం ఒక సర్వే చేసింది. ఆ సర్వేలోని వివరాల ఆధారంగా శాసనసభలో నేరుగా బిల్లు పెట్టి ఆమోదించింది. కానీ, ఆ చట్టానికి న్యాయస్థానాల్లో చుక్కెదురైంది. ఆ సర్వేలోని వివరాలకు సంబంధించి ఒక ప్రాతిపదిక, ఒక కమిషన్ ఇచ్చిన నివేదిక లేకపోవడమే దానికి కారణం. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వం విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశానికి సంబంధించి ప్రత్యేకంగా ఒక నివేదికను ఇచ్చే బాధ్యతను కమిషన్‌కు అప్పగించడం అనివార్యంగా మారనుంది.

### అమలుకు పార్లమెంటే మార్గం..

అసెంబ్లీలో ప్రభుత్వం పెట్టే ఈ బిల్లులను ఏ పార్టీ కూడా వ్యతిరేకించే అవకాశం లేదు. అయితే చట్టం అమలుకు అసెంబ్లీలో ఆమోదిస్తే సరిపోతుందా అంటే.. లేదని న్యాయనిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే గతంలో కృష్ణమూర్తి కేసులో స్థానిక సంస్థల్లో మొత్తం రిజర్వేషన్లలో 50శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు దేశమంతా వర్తిస్తుంది. అంటే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాలి లేదా పార్లమెంటులో బిల్లు పెట్టించి ఆమోదింపజేసి.. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. విద్య, ఉద్యోగాలకు సంబంధించి కూడా 50% రిజర్వేషన్లు మించకూడదని ఇంద్రాసహానీ కేసులో సుప్రీం తీర్పు ఇచ్చింది. దేశంలో ఎక్కడైనా స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉన్నాయా.. అంటే స్థానిక సంస్థల్లో ఎక్కడా లేవు. విద్య, ఉద్యోగాల్లో మాత్రం తమిళనాడుతో పాటు ఒకటి రెండు రాష్ట్రాల్లో ఉన్నాయి. అవి కూడా కొన్ని దశాబ్దాల కిందటి నుంచి అమల్లో ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాలు మాత్రం రాజకీయ రిజర్వేషన్లకు మినహాయింపు. ఎందుకంటే ఆ రాష్ట్రాల్లో ఎక్కువగా ఎస్టీలే ఉంటారు. జనాభా ప్రాతిపదికన వారికి రిజర్వేషన్లను ఇవ్వాల్సి ఉంది. ఈ విషయంలో రాకేష్‌కుమార్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఎక్కువగా ఉన్నాయి.

## ఎస్‌హెచ్‌జీలకు పెట్రోల్ పంపుల కేటాయింపు ప్రతిపాదనలు లేవు



- పదేళ్లలో తెలంగాణ జలాశయాల పునరుద్ధరణకు రూ.104 కోట్లు
- తెలుగు రాష్ట్రాల్లో 19 మంది హైకోర్టు న్యాయమూర్తులను భర్తీ చేయాలి
- పార్లమెంట్‌లో తెలంగాణ ఎంపీల ప్రశ్నలకు కేంద్రం సమాధానాలు..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జీ), రైతు సహకార సంఘాలకు పెట్రోల్ పంపుల డీలర్‌షిప్‌ల కేటాయింపునకు సంబంధించి తమ దగ్గర ఎటువంటి ప్రతిపాదనలు లేవని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు సహాయ మంత్రి సురేశ్ గోపి తెలిపారు. గురువారం లోక్‌సభలో బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో జలశయాల మరమ్మత్తులు, ఆధునీకీకరణ, పునరుద్ధరణ కోసం కేంద్ర సాయం కింద గత పదేళ్లలో రూ.2.70 కోట్లు ఇచ్చామని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తెలిపారు. అదే తెలంగాణకు గత పదేళ్లలో రూ.104.76 కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి ఈ మేరకు సమాధానమిచ్చారు. 2015-16కు గానూ తెలంగాణకు రూ.44.88 కోట్లు, 2017- 18కి గానూ 59.88 కోట్లు ఇచ్చామని లిఖితపూర్వకంగా తెలిపారు. తెలంగాణ హైకోర్టులో 12, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 7 న్యాయమూర్తుల ఖాళీలు కలిపి మొత్తం 19 మందిని భర్తీ చేయాల్సి ఉందని కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ హైకోర్టుల్లో 365 మంది న్యాయమూర్తుల ఖాళీలు ఉన్నాయన్నారు. ఏపీలో 21 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పనిచేస్తున్నాయని, తెలంగాణలో ఒక ఫాస్ట్ ట్రాక్ కోర్టు కూడా లేదన్నారు. దేశవ్యాప్తంగా జిల్లా సబార్డినేట్ కోర్టుల్లో 20,466 మంది జడ్జిలు ఉండగా, వారిలో 19 శాతం మాత్రమే ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన న్యాయమూర్తులు ఉన్నారని.. ఏపీ, తెలంగాణల్లో 24 శాతం మేరకు ఈ వర్గాలకు చెందిన జడ్జీలున్నారని వివరించారు.

## విద్యుత్ సంస్కరణల పథకంలో చేరతాం

» ఆర్‌డీఎస్ఎస్‌లో చేరికపై ఉప ముఖ్యమంత్రి భట్టి స్పష్టత



హైదరాబాద్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక పునర్ వ్యవస్థీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డీఎస్ఎస్)లో రాష్ట్రం చేరనుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలను, సాధించిన పురోగతిని ఆయన మీడియాకు వివరించారు. 2021 ఆగస్టు 17న కేంద్రం ప్రవేశపెట్టిన ఆర్‌డిఎస్ఎస్ పథకంలో చేరినా వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లను బిగించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రామగుండంలో తెలంగాణ జెన్‌కో ఆధ్వర్యంలోనే 800 మెగావాట్ల కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తామని తెలిపారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను తీర్చేందుకు గాను ఇటీవల న్యూ ఎనర్జీ పాలసీని ప్రకటించామన్నారు. కొత్త పరిశ్రమలు, డేటా సెంటర్లు, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు రానున్నందున భవిష్యత్తులో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందన్నారు.

## ఆర్ఆర్ఆర్ పనులను వేగిరం చేయండి

» అధికారులకు భట్టి, కోమటిరెడ్డి, పొన్నం ఆదేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) పనులను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బీ శాఖ బడ్జెట్ ముందస్తు సమావేశం గురువారం సచివాలయంలో జరిగింది. ఆర్ అండ్ బీ శాఖకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆస్తులపై నివేదిక రూపొందించాలని, ఈ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలని భట్టి, కోమటిరెడ్డి ఆదేశించారు. హెచ్ఏఎం(హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) చేపడుతున్న రహదారుల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. రోడ్డు పనుల్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం నిబంధనలను పాటించాలని సూచించారు. గ అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల అద్దె బకాయిలను వెంటనే చెల్లిస్తామని, దీనికి సంబంధించిన బిల్లులను పంపించాలని భట్టి అధికారులను ఆదేశించారు. బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి భట్టి బీసీ సంక్షేమం, రవాణా శాఖల బడ్జెట్ ముందస్తు సమావేశాన్ని సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి, పొన్నం మాట్లాడారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల భవనాలకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. వీటికి అవసరమైన ప్రతిపాదనలను పంపిస్తే నిధులను మంజూరు చేస్తామని తెలిపారు.

## క్షయ రహిత తెలంగాణే లక్ష్యం:దామోదర



హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): క్షయ రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. రోగులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందన్నారు. వారికి అవసరమైన పోషకాహార కిట్లను కార్పొరేట్ కంపెనీలు అందిస్తుండటం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఎంపిక చేసిన 9 జిల్లాల్లో క్షయ వ్యాధిగ్రస్థులకు పోషకాహార కిట్లను అందిస్తున్న 8 ఫార్మా కంపెనీలకు గురువారం మంత్రి తన నివాసంలో ప్రశంసా పత్రాలను అందజేశారు. 'నిక్షయ్ మిత్ర' కార్యక్రమంలో భాగంగా ఫార్మా కంపెనీలు కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద చికిత్స కాలం పూర్తయ్యేవరకు రోగులకు రూ.2.80 కోట్ల విలువైన కిట్లను ప్రతి నెలా అందిస్తున్నాయి. ఇందులో పాలు పంచుకుంటున్న అరాజన్ ఫౌండేషన్, ఆప్టిమస్ డ్రగ్స్, బయోలాజికల్-ఈ, గ్లాండ్ ఫార్మా, మెట్రో కెమ్, నాట్కో ఫార్మా, గ్రాన్యూల్స్, సన్ ఫార్మాసూటికల్ ప్రతినిధులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో పని చేస్తోందన్నారు. రోగులకు ప్రతి నెలా చికిత్స మందుల కోసం రూ.1,000 చొప్పున ప్రభుత్వం అందిస్తోందని మంత్రి చెప్పారు.

## ఆలయ భూముల పరిరక్షణకు టాస్క్‌ఫోర్స్

» అర్చక, ఉద్యోగుల వేతన సమస్య పరిష్కారానికి చర్యలు

» దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించేందుకు రాష్ట్ర స్థాయిలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇప్పటికే అన్యాక్రాంతమైన భూముల్ని తిరిగి రాబట్టడంతోపాటు వాటిని ఆదాయ వనరుగా మార్చేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయ భూములు, అర్చక, ఉద్యోగుల వేతన సమస్యలు తదితర అంశాలపై జేఏసీ నాయకులతో మంత్రి నివాసంలో చర్చించారు. ఆలయ భూముల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రస్తుత ధరలకు తగ్గట్లుగా లీజు, ఆలయాల్లో కొబ్బరి చిప్పలతో నూనె తయారీ తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి చెప్పారు. ఆలయాలు, అర్చక, ఉద్యోగుల సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని దశలవారిగా అన్నింటిని పరిష్కరిస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

## ఏపీ నీటి తరలింపులను అడ్డుకోండి: తెలంగాణ

హైదరాబాద్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రానున్న రోజుల్లో తాగు, సాగు నీటి అవసరాల దృష్ట్యా సాగర్, శ్రీశైలం నుంచి నీటిని తరలించకుండా ఏపీని అడ్డుకోవాలని కృష్ణానది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)ను తెలంగాణ కోరింది. ఈ మేరకు గురువారం బోర్డు చైర్మన్ అతుల్ జైన్‌ను తెలంగాణ ఈఎన్‌సీ(జనరల్) జి.అనిల్ కుమార్ కలిశారు. తెలంగాణ తాగు, సాగు నీటి అవసరాల కోసం జూలై దాకా 116 టీఎంసీలు అవసరమని ఈనెల 6న లేఖ రాసినా ఇప్పటిదాకా నీటి విడుదలకు ఆదేశం ఇవ్వలేదని ఆయన నిరసన వ్యక్తం చేశారు. శ్రీశైలంలో నీటి నిల్వ లేనప్పటికీ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి రోజుకు 15 వేల టీఎంసీలను ఏపీ తరలిస్తుండడంతో వేగంగా శ్రీశైలం రిజర్వాయర్‌లో నిల్వలు తగ్గిపోతున్నాయన్నారు. ఏపీ నీటిని తరలించకుండా అడ్డుకుని, నిల్వలను కాపాడాలని కోరారు. మరోవైపు కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) ప్రధాన కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి తరలించాలని బోర్డు చైర్మన్‌కు ఆ రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ లేఖ రాశారు.

## జెన్‌కో ఆధ్వర్యంలోనే రామగుండం థర్మల్ ప్లాంట్ నిర్మాణం

» డీపీఆర్‌కు జెన్‌కో పాలక మండలి ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రామగుండంలో 800 మెగావాట్ల కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి తెలంగాణ జెన్‌కో పాలక మండలి అంగీకారం తెలిపింది. గురువారం విద్యుత్ సౌధలో ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి, జెన్‌కో సీఎండీ సందీప్‌కుమార్ సుల్తానియా అధ్యక్షతన సమావేశమైన జెన్‌కో పాలకమండలి రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ఆమోదించింది. మెగావాట్‌కు రూ.16.7 కోట్ల చొప్పున 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం నిర్మించేందుకు రూ.13,360 కోట్ల అంచనాతో డీపీఆర్‌ను సిద్ధం చేసినట్టు అధికారవర్గాలు తెలిపాయి. రామగుండంలో జెన్‌కోకు చెందిన 62.5 మెగావాట్ల థర్మల్ బీ స్టేషన్‌కు కాలం చెల్లడంతో గతేడాది మూసివేశారు. దీని స్థానంలోనే కొత్తగా 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించనున్నారు. కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గు కేటాయింపులు చేయాలని త్వరలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖకు ప్రభుత్వం లేఖ రాయనుంది. పర్యావరణ అనుమతుల కోసం తక్షణమే దరఖాస్తు చేయాలని బోర్డు సమావేశంలో నిర్ణయించారు.

# ఏఐ డబుల్ ఇంజన్!

(మొదటిపేజీ తరువాయి)

ప్రపంచ వ్యాప్తమైందని గుర్తు చేసుకున్నారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో ఇక్కడి యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. ఏఐ ఫౌండేషన్ అకాడమీలో ప్రభుత్వానికి మైక్రోసాఫ్ట్ భాగస్వామిగా ఉంటుందని ప్రకటించారు. ఈ భాగస్వామ్యంతో 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశ పెడతామని చెప్పారు. ప్రభుత్వ పాలన, ప్రజాసేవల్లోనూ ఏఐని ఉపయోగిస్తామని ప్రకటించారు. ఏఐ రంగంలో పెట్టుబడి హైదరాబాద్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తుందని, కొత్త కంపెనీలకు మార్గదర్శనం లభిస్తుందని, ఏఐ టూల్స్ అందుబాటులోకి వస్తాయని, అంతర్జాతీయ పరిచయాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి చెప్పారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుందని గర్వంగా చెబుతున్నానన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు మైక్రోసాఫ్ట్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మైక్రోసాఫ్ట్ నిబద్ధత తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని వ్యాఖ్యానించారు.

### మెరుగైన పాలనకు ఏఐతోడు

టీ-హబ్‌లో గూగుల్ ఒప్పంద కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, ఏఐ వినియోగంలో తెలంగాణ దార్శనికతకు గూగుల్ సహకారం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఏఐ టెక్నాలజీతో కీలక రంగాలలో విప్లవాత్మక మార్పులు తేవాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. మెరుగైన పాలన, ఆర్థిక పురోగతితో పాటు ప్రజా సేవలను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామని, ఈ లక్ష్య సాధనలో గూగుల్ ఒప్పందం కీలకంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్ ప్రీతి లోబానా మాట్లాడుతూ, ఏఐ ఆధారిత మానవ వనరులను పెంచడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడం, వ్యవసాయం, విద్య లాంటి కీలక రంగాల్లో పని చేయటం ఉత్సాహంగా ఉందని అన్నారు.

### 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ బోధన

మైక్రోసాఫ్ట్ అడ్వాంటేజ్ తెలంగాణ పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఏఐని పరిచయం చేసేందుకు ప్రాథమిక కోర్సులు ప్రారంభించనుంది. దీనికోసం మైక్రోసాఫ్ట్ ప్రత్యేకంగా ఏఐ ఫౌండేషన్స్ అకాడమీ ఏర్పాటుచేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రభుత్వ పాఠశాలల్లో 100 మంది చొప్పున మొత్తం 50 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ఏఐ ఇండస్ట్రీ ప్రో పేరుతో చిన్న, భారీ పరిశ్రమల్లోని 20 వేల మంది నిపుణులకు ఏఐ నైపుణ్యాలపై శిక్షణ ఇస్తారు. ఏఐ గవర్నెన్స్ ఇనిషియేటివ్ పేరుతో 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ వంటి కీలకమైన రంగాలలో శిక్షణ ఇస్తారు.

### రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు

తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ స్థాపిస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఏఐ నాలెడ్జ్ హబ్‌తో పాటు ఏఐ అభివృద్ధికి క్లౌడ్-ఆధారిత మౌలిక సదుపాయాలు ఇందులో ఉంటాయి. రాష్ట్రంలో వేల మంది ఉద్యోగులకు ఉపయోగపడేలా ఉత్తమ పరిశోధన పద్ధతులు అందుబాటులో ఉంచుతుంది. ఏఐ అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్లలో పెట్టుబడులను రెట్టింపు చేస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఇంతవరకు ప్రకటించిన పెట్టుబడులకు అదనంగా రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది.



టీ హబ్‌లో గూగుల్ ప్రతినిధులతో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

### విద్య, వ్యవసాయంలో గూగుల్ సహకారం

విద్య, వ్యవసాయం, సుస్థిరాభివృద్ధి, పరిపాలన, రవాణా, తదితర కీలక రంగాల్లో ఏఐ ఆధారిత సేవలు, పరిష్కారాలు అమలుచేస్తామని గూగుల్ తెలిపింది. భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా డిజిటల్ నైపుణ్యాలతో శ్రామిక శక్తిని సన్నద్ధం చేసేందుకు వ్యూహాత్మక సహకారం అందించనుంది. రైతులకు వ్యవసాయ సంబంధిత ఏఐ ఆధారిత పరిష్కారాలు అందించనుంది. రవాణా సదుపాయాలను మెరుగుపరిచే డేటా ఇంటిగ్రేషన్ సదుపాయాల కల్పనలోనూ భాగస్వామ్యం పంచుకుంటుంది. గూగుల్ ఫర్ ఎడ్యుకేషన్ ద్వారా ఏఐ నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమాలపై దృష్టి సారిస్తుంది. ఎంపిక చేసిన పాఠశాల్లో డిజిటల్ అభ్యసన పద్ధతులను ప్రారంభిస్తుంది. గూగుల్ వర్క్ స్పేస్, క్రోమ్ సర్వీసెస్‌ను అందిస్తుంది. రైతులకు అవసరమైన ఇన్‌పుట్, మార్కెటింగ్ సదుపాయాలన్నీ అనుసంధానం చేస్తూ తెలంగాణ వ్యవసాయ నెటవర్క్‌ను ప్రారంభిస్తుంది.

## అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి

ఓఆర్ఆర్ లోపల ఉన్న కోర్ అర్బన్ ఏరియాపై సీఎం రేవంత్ ఆదేశం

ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) లోపల ఉన్న కోర్ అర్బన్ ఏరియాను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకువెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి పురపాలక శాఖ అధికారులకు సూచించారు. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన డ్రోన్ సర్వేను కోర్ అర్బన్ ఏరియా మొత్తం నిర్వహించాలని ఆదేశించారు. గురువారం పురపాలక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగరంలో ఇళ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, మురుగునీటి వ్యవస్థకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, తద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలను మెరుగుపరచవచ్చని సూచించారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైతే గూగుల్ సాంకేతిక సహకారం తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రధానమైన 7 కూడళ్లలో ఫ్లై-ఓవర్ నిర్మాణాలు చేపట్టేందుకు సీఎం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. భూసేకరణ, ఇతర పనులు పూర్తిచేసి వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలన్నారు. చెరువుల పునరుద్ధరణ, నాలాల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

## వర్గీకరణకు చట్టం చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

ఆధారంగా ప్రాధాన్యం కల్పిస్తూ రిజర్వేషన్లు ఇవ్వాలని చెప్పింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు చెప్పిన జాగ్రత్తలు తీసుకొంటూ వర్గీకరణ చేపట్టే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మాజీ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కమిషన్ రాష్ట్రంలోని 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించి, గ్రూపుల వారీగా 15 శాతం రిజర్వేషన్‌ను విభజించింది. గ్రూపు-1లో సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, అత్యంత వెనుకబడిన, పట్టించుకోని కులాలను చేర్చారు. 1 శాతం ఇచ్చారు. గ్రూపు-2లో ఒక మోస్తరుగా లబ్ధిపొందిన కులాలను చేర్చి 9 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. గ్రూపు-3లో మెరుగైన ప్రయోజనం పొందిన కులాలను చేర్చి వీరికి 5 శాతం రిజర్వేషన్లను కేటాయించారు. కమిషన్ గడువు ఫిబ్రవరి 10తో ముగియడంతో జస్టిస్ షమీమ్ అక్తర్ బృందం తన కార్యాలయాన్ని ఖాళీ చేసింది. 2024 అక్టోబరు 11న ఏకసభ్య కమిషన్‌ను వేయగా, జిల్లాలలో పర్యటించి, సమాచారం సేకరించి 82 రోజుల్లోగా కమిషన్ 199 పేజీల నివేదికను రూపొందించింది.

### చంద్రబాబు హయాంలో

ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఎస్సీ వర్గీకరణపై తొలుత మాజీ న్యాయమూర్తి జస్టిస్ పి.రామచంద్రరాజు నేతృత్వంలో కమిషన్ వేశారు. కమిషన్ నివేదికను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించి వర్గీకరణకు అనుకూలంగా సిఫార్సు చేసింది. ఆ సిఫార్సులకు అనుగుణంగా 1997లో జీవో ఇచ్చి వర్గీకరణను అమలు చేశారు. దాన్ని కోర్టు కొట్టేయడంతో 1999లో ఆర్డినెన్స్ తెచ్చి తిరిగి అమలు చేశారు. 2000 సంవత్సరంలో దానికి చట్టరూపం ఇచ్చారు.

## తెలంగాణ పర్యాటక అభివృద్ధికి రూ.142 కోట్లు: కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): పర్యాటక కేంద్రాల అభివృద్ధి కోసం మూలధన పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం(సాస్కి) కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.3295.76 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలిపారు. రాజ్యసభలో ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాలలో 40 పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణలోని సోమశిల, రామప్ప పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి మొత్తం రూ.141.84 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

## కృష్ణా జల వివాదంపై.. 27న వాదనలు వింటాం

25లోపే షార్ట్ నోట్ ఇవ్వండి

న్యాయవాదులకు సుప్రీం కోర్టు స్పష్టం

తెలంగాణకు అన్యాయం జరగనివ్వం: ఉత్తమ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదంపై ఈ నెల 27న సుదీర్ఘ వాదనలు వింటామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. 25లోపే అన్ని అంశాలపై షార్ట్ నోట్ సమర్పించాలని న్యాయవాదులను ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కృష్ణా జలాలను విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయించాలని తొలుత నిర్ణయించారు. దీని ప్రకారం తొలుత బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కేంద్రం మార్గదర్శకాలను జారీ చేసింది. అయితే, దీని వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టం 1956లోని సెక్షన్3 ప్రకారం కృష్ణా జలాల పునఃపంపిణీని చేపట్టాలని కేంద్రాన్ని తెలంగాణ కోరింది. సుదీర్ఘకాలం తర్వాత కేంద్రం బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు గతేడాది అక్టోబర్‌లో నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. సెక్షన్ 3 ప్రకారం కృష్ణాజలాల పంపిణీ చేపట్టాలని ఆదేశించింది. అయితే, కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి ట్రిబ్యునల్‌కు కేంద్రం జారీ చేసిన సెక్షన్ 3 టీవోఆర్‌ను రద్దు చేయాలని 17 అక్టోబరు 2023న ఏపీ సర్కారు సుప్రీం కోర్టును ఆశ్రయించింది. కేంద్ర నిర్ణయం ఆమోదయోగ్యం కాదని, నదీ జలవివాద చట్టం ప్రకారం బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు ఇలా అదనపు అంశాలను పరిశీలించే అధికారం లేదని రిట్ పిటిషన్‌లో పేర్కొంది. ఏపీ దాఖలు చేసిన పిటిషన్ గురువారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. అయితే, ఈ నెల 19నుంచి కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదనలు జరగాల్సి ఉందని, ఈ నేపథ్యంలో త్వరగా తమ వాదనలు వినాలని ఏపీ తరపు న్యాయవాదులు కోరారు. వాదనలు వినిపించడానికి ఎంత సమయం పడుతుందని ధర్మాసనం ప్రశ్నించింది. సుమారు రెండు గంటలకుపైగా పడుతుందని న్యాయవాదులు స్పష్టం చేశారు. అయితే.. ప్రస్తుతం అంత సమయం లేనందున ఈ నెల 27న వాదనలు వింటామని ధర్మాసనం స్పష్టం చేసింది.

### రాష్ట్ర హక్కులను పరిరక్షిస్తాం: ఉత్తమ్



తెలంగాణ హక్కులను రక్షించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, కృష్ణా జలాల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరగనివ్వబోమని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సుప్రీంకోర్టులో గురువారం జరిగిన విచారణకు రాష్ట్ర అధికారులు, న్యాయవాదులతో కలిసి ఉత్తమ్ హాజరయ్యారు. గురువారం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు తెలంగాణ ప్రభుత్వ వాదనలకు మద్దతుగా నిలిచాయని, ఇది రాష్ట్ర హక్కులను రక్షించడంలో ముందడుగని అన్నారు.

# నాడు మిగులు బడ్జెట్.. నేడు అప్పుల కుప్ప

తెలంగాణపై నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలు.. విభజన తర్వాత తెలంగాణకు కేంద్రం ఎన్నో చేసింది

» ఇందిర గెలుపొందిన మెదక్‌కు రైలు తెచ్చింది మోదీ సర్కారే

» పసుపు బోర్డు, గిరిజన వర్సిటీ ఇచ్చాం

» రాజ్యసభలో రేణుకా చౌదరి వ్యాఖ్యలపై మంత్రి స్పందన



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విభజనకు ముందు మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ప్రస్తుతం అప్పుల కుప్పగా మారిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాను ఏ పార్టీనో, ప్రభుత్వాన్నో నిందించడం లేదని.. తెలంగాణ గురించి వాస్తవ పరిస్థితులనే చెబుతున్నానని పేర్కొన్నారు. రాజ్యసభలో గురువారం బడ్జెట్‌పై చర్చ సందర్భంగా తెలంగాణకు విభజన చట్టం కింద ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయడం లేదంటూ కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలపై నిర్మల స్పందించారు. "మీరు భావోద్వేగాలతో మాట్లాడితే.. మేం కార్యాచరణ ద్వారా సమాధానమిస్తాం" అని వ్యాఖ్యానిస్తూ తెలంగాణకు కేంద్రం ఏమేం చేసిందనేది వివరించారు. ఇందిరా గాంధీ గెలుపొందిన మెదక్ నియోజకవర్గంలో తొలి రైల్వేస్టేషన్‌ను ఏర్పాటు చేసింది మోదీ ప్రభుత్వమేనని చెప్పారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని కేంద్రమే పునరుద్ధరించిందని, తద్వారా ఎరువుల ఉత్పత్తి సామర్థ్యం రికార్డు స్థాయిలో 12.7 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగిందని చెప్పారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డును కేంద్రం ఏర్పాటు చేసిందని, జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు సంకల్పించిందన్నారు. విభజన హామీలకు అనుగుణంగా సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయాన్ని, వరంగల్‌లో పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కును, బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. భారత్ మాల ప్రాజెక్టు క్రింద నాలుగు గ్రీన్ కారిడార్లను తెలంగాణలోనే ఏర్పాటు చేశామని, 2605 కిమీ జాతీయ రహదారులను నిర్మించామని, రూ. 5337 కోట్లతో రికార్డు స్థాయిలో రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేశామని, ఐదు వందే భారత్ రైళ్లను తెలంగాణలో ప్రారంభించామని చెప్పారు. ఏరుపాలెం-నంబూరు, మల్కాన్‌గిరి-పాండురంగాపురం మధ్య 753 కిమీ మేర కొత్త రైల్వే ట్రాక్ నిర్మించామని, 40 రైల్వే స్టేషన్లను ఆధునికీకరించామని వెల్లడించారు. పీఎం ఆవాస్ అర్బన్ కింద పట్టణాల్లో 2 లక్షల ఇళ్లు నిర్మించామని, స్వచ్ఛ భారత్ మిషన్ కింద 31 లక్షల టాయిలెట్లను నిర్మించామని చెప్పారు. జల్ జీవన్ మిషన్ కింద 38 లక్షల నల్లా కనెక్షన్లు మంజూరు చేశామని, 82 లక్షల ఆయుష్మాన్ భారత ఆరోగ్య కార్డులను ఇచ్చామని వివరించారు. 199 జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. రాష్ట్రంలోని తొమ్మిది వెనుకబడిన జిల్లాలకు మొత్తం రూ. 2700 కోట్లు మంజూరు చేశామని, ప్రతి జిల్లాకు ఏడాదికి రూ. 50 కోట్ల చొప్పున విడుదల చేశామని తెలిపారు.

### హాస్యాస్పదం: అనిల్ కుమార్ యాదవ్


పదేళ్లలో తెలంగాణకు కేంద్రం తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ విమర్శించారు. గురువారం రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణకు గత పదేళ్లుగా గణనీయంగా నిధులు కేటాయించామని, విభజన హామీలను నెరవేరుస్తున్నామని కేంద్ర మంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, రాష్ట్ర ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్రం చెల్లించే పన్నుల వాటాను కేంద్రం సరిగా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోందని ఆరోపించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ ముఖ్యపాత్ర పోషిస్తున్నప్పటికీ, న్యాయంగా దక్కాల్సినవి మాత్రం రావడం లేదన్నారు. తెలంగాణపై అన్ని రకాలుగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, పైకి మాత్రం సవతితల్లి ప్రేమ చూపించడం ఎందుకు? అని కేంద్రాన్ని ప్రశ్నించారు.

# కులాల వారీ లెక్కలన్నీ తప్పే..!

ప్రతిపక్షాలు కావాలనే తప్పుదారి పట్టిస్తున్నాయి.. సర్వేలో పాల్గొనని వారి కోసం మరోసారి సర్వే: పొన్నం

» బీఆర్ఎస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు: మహేశ్ గౌడ్

» మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్‌లకు బీసీ సంఘాల నేతల సన్మానం



మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌లను సన్మానిస్తున్న బీసీ సంఘాల నేతలు

హైదరాబాద్/కరీంనగర్ అర్బన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం కులాల వారీగా బయటకు వస్తున్న లెక్కలన్నీ తప్పేనని, ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదారి పట్టించేందుకే ఉద్దేశపూర్వకంగా వాటిని ప్రచారం చేస్తున్నాయని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉపాధి అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీసీ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మంత్రి పొన్నం, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను సన్మానించాయి.. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. సర్వేలో పాల్గొనని వారి కోసం మరోసారి ఆన్‌లైన్ సర్వే చేపడతామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కౌంటర్లు ఏర్పాటు చేయడంతోపాటు ఆన్‌లైన్ ద్వారా కూడా సర్వే వివరాలు సేకరిస్తామని చెప్పారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. తమిళనాడు తరహాలో అన్ని పార్టీలు తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం ఏకం కావాలని కోరారు. బీఆర్ఎస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. బీసీ సంఘాల నేతలు మాట్లాడుతూ.. ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు అని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఇంటింటి సర్వే చేపట్టాలని బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ సూచించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టదలిచిన బీసీల ఆందోళన కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

### రిజర్వేషన్లు ఇవ్వడం బీజేపీకి ఇష్టం లేదు: పొన్నం

బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వడం, జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించడం, కులగణన సర్వే బీజేపీకి ఇష్టం లేదని.. అందుకే విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీజేపీ వ్యాపారుల పార్టీ అని ఎద్దేవా చేశారు. బండి సంజయ్‌కి చేతనైతే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే మౌనంగా ఉండాలన్నారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత సామాజిక న్యాయంపై మాట్లాడే ముందు బీఆర్ఎస్‌లో మూడు ముఖ్య పదవులైన పార్టీ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్, శాసన సభాపక్ష నేత.. ఇవి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చి సామాజిక న్యాయం చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు అసెంబ్లీలో బిల్లు పెడతామని.. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు పలకాలన్నారు.

# 'సికింద్రాబాద్ స్టేషన్' కూల్చివేత

హైదరాబాద్ సిటీ/సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాజధానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనాలు నేలమట్ట మయ్యాయి. ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. 1952లో కట్టిన సికింద్రాబాద్ స్టేషన్ ప్రధాన భవనాలను రైల్వే అధికారులు గురువారం కూల్చివేశారు. దీంతో అప్పటి కళలు, సంస్కృతి ఉట్టిపడేలా నిర్మించిన ఈ కట్టడం గత స్మృతిగా మిగిలింది. 1874లో అప్పటి నిజాం నవాబు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను నిర్మించారు. పూర్తయింది.



కూల్చక ముందు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్



రూపు రేఖలు కోల్పోయిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

రాత్రిళ్లు థియేటర్లలో పిల్లల ప్రవేశంపై..

# సింగిల్ జడ్జి వద్దే తేల్చుకోండి: హైకోర్టు

## పిటిషన్‌ను ఉపసంహరించుకున్న.. మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సినిమా థియేటర్ల లోకి రాత్రి 11 తర్వాత.. ఉదయం 11 గంటలకు ముందు 16 ఏళ్లలోపు పిల్లలను అనుమతించకుండా నిషేధం విధించిన అంశం పై.. సింగిల్ జడ్జి వద్దే తేల్చుకోవాలని, మధ్యంతర ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. ఈ మేరకు సింగిల్ జడ్జి వద్ద పెండింగ్‌లో ఉన్న పిటిషన్ల లో ఇంప్లీడ్ అవ్వాలని మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘానికి డివి జన్ బెంచ్ సూచించింది. ఇటీవల పుష్ప-2 తొక్కిసలాట, గేమ్ ఛేంజర్ సినిమాకు స్పెషల్ షోకు అనుమతి ఇవ్వడంపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ఏకసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. రాత్రి 11 గంటల తర్వాత పిల్లల ప్రవేశంపై హోంశాఖ ముఖ్యకార్యదర్శి అన్ని వర్గాలతో చర్చించి ఒక నిర్ణయానికి రావాలని.. అప్పటి వరకు పిల్లల ప్రవేశంపై నిషేధం విధిస్తున్నామని పేర్కొంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ఈ తీర్పు వల్ల నష్టపో తున్నా మని పేర్కొంటూ మల్టిప్లెక్స్ యజమాన్యాల సంఘం డివిజ న్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. వీటిపై గురువారం తాత్కాలిక ప్రధా న న్యాయమూర్తి జస్టిస్ సుజాయ్‌పాల్, జస్టిస్ రేణుకల ధర్మాసనం వి చారణ చేపట్టింది. సింగిల్ జడ్జి ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వు లు మాత్రమే జారీచేసిందని.. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. సింగిల్ జడ్జిని ఆశ్రయించి, అక్కడ వాదనలను వినిపించాలని సూచించింది. దీంతో.. సింగిల్ జడ్జి వద్ద ఇంప్లీడ్ కావడానికి వీలుగా.. ప్రస్తుత అప్పీళ్లను ఉపసం హరించు కున్నట్లు మల్టిప్లెక్స్ యాజమాన్యాల సంఘం వెల్లడించింది.

# కోర్టు హాల్‌లో.. మహిళా జడ్జిపై చెప్పుతో దాడి

- యావజ్జీవ శిక్ష పడ్డ నేరస్థుడి ఘాతుకం
- దేహశుద్ధి చేసిన లాయర్లు, కక్షిదారులు



నిందితుడు కరణ్‌సింగ్

రంగారెడ్డి కోర్టులు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఓ హత్యా యత్నం కేసులో నేరస్థుడు జిల్లా జడ్జిపై చెప్పు విసిరిన ఉదంత మిది. గురువారం జరిగిన ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా కోర్టులో కలకలం రేపింది. దుండగుడికి లాయర్లు, ఇతర కక్షిదారులు దేహశుద్ధి చేశారు. జగద్గిరిగుట్ట ఠాణా పరిధిలో ఓ వ్యక్తిపై తల్వార్‌తో దాడి చేసి, హత్య చేసేందుకు యత్నించిన అత్తాపూర్ సిక్‌విలేజ్‌కు చెందిన కరణ్‌సింగ్‌కు రెండ్రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి హరీషా యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. నార్సింగ్ ఠాణా పరిధిలో జరిగిన మరో హత్య కేసులో పోలీసులు గురువారం కరణ్‌సింగ్‌ను కోర్టులో హాజరుపరిచారు. "పోలీసులు జైలులో నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.." అంటూ జడ్జి హరీషా వద్దకు వెళ్లిన కరణ్‌సింగ్.. చూస్తుండగానే తన కాలికి ఉన్న చెప్పును తీసి, ఆమెపై విసిరాడు. ఆ చెప్పు జడ్జికి తగలకుండా.. పక్కన పడిపోయింది. ఆ వెంటనే కరణ్‌సింగ్ కోపోద్రిక్తుడై.. "నాకే యావజ్జీవ కారాగార శిక్ష వేస్తారా?" అంటూ దుర్భాషలాడడం మొదలుపెట్టాడు. దాంతో పోలీసులు అతణ్ని కోర్టుహాల్ నుంచి బయటకు తీసుకెళ్లారు. మరో కేసులో 3వ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎదుట కరణ్‌సింగ్‌ను హాజరుపరచగా.. అతను అక్కడ న్యాయవాదులను దూషించాడు. కోపోద్రిక్తులైన న్యాయవాదులు, ఇతర కక్షిదారులు అతనికి దేహశుద్ధి చేశారు. పోలీసులు వారిని వారిస్తూ.. కరణ్‌సింగ్‌ను తప్పించి, జైలుకు తరలించారు. కాగా.. కరణ్‌సింగ్ చర్యను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, కార్యదర్శి గులగారి కృష్ణ, సొసైటీ డైరెక్టర్ బాచిరెడ్డి సాయిరెడ్డి ఖండించారు. ఈ ఘటనను నిరసిస్తూ.. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా కోర్టు విధులను బహిష్కరిస్తామని ప్రకటించారు.

## కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులపై ఎలుకల దాడి

చంద్రుగొండ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లా చంద్రుగొండలోని కస్తూర్బా పాఠశాలలో ఎలుకలు కొరకటంతో ఇద్దరు విద్యార్థినులకు గాయాలయ్యాయి. చంద్రుగొండ ఎంఈవో సత్యనారాయణ పాఠశాలకు వెళ్లి విద్యార్థినులను పరామర్శించారు. గాయపడిన విద్యార్థినులకు స్థానిక ప్రభు త్వ ఆసుపత్రిలో చికిత్స చేయించామని, ప్రస్తుతం బాలికలు ఆరోగ్యంగానే ఉ న్నారని తెలిపారు. ఇకపై ఇటువంటి ఘటనలు జరగకుండా జాగ్రతలు తీ సుకోవాలని స్పెషల్ ఆఫీసర్‌ను ఆదేశించినట్లు తెలిపారు.

## రంగరాజన్‌పై దాడి కేసులో మరో ఏడుగురి అరెస్టు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధానర్చకులు రంగరాజన్‌పై జరిగిన దాడికి సంబం ధించిన కేసులో మరో ఏడుగురిని అరెస్టు చేశామని రాజేంద్రనగర్ పోలీసులు గురువారం ప్రకటించారు. దీంతో ఈ కేసులో ఇప్పటిదాకా అరెస్టయిన వారి సంఖ్య 14కు చేరింది. మరో ఎనిమిది మంది పరారీలో ఉన్నారు.

## భద్రాద్రి రామయ్య సమగ్ర సేవలపై ప్రత్యేక యాప్

- అన్ని రకాల సేవలు, వివరాలు ఒకే చోట

భద్రాచలం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచం ద్రస్వామి దేవస్థానంలో కల్పించే సదుపాయాలు, సౌకర్యాలు, సేవలు సమ గ్రంగా భక్తులకు అందుబాటులోకి తెచ్చేందుకు దేవస్థానం అధికారులు మొబై ల్‌యాప్‌ను రూపొందిస్తున్నారు. ఆత్రేయ ఇన్ఫోటెక్ సంస్థ సాంకేతిక సహకా రంతో ఈ యాప్‌ను అధికారులు రూపొందిస్తున్నారు. దీని ద్వారా దేవస్థానం సమగ్ర సమాచారం భక్తుల అరచేతిలోని మొబైల్‌లో నిక్షిప్తమై ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ప్రత్యేక యాప్‌లో భద్రాద్రి రామాలయ ప్రాశస్త్యం, అనుబంధ ఆలయాలు, వాటి విశిష్టత, రూట్‌మ్యాప్ ఉంటాయి. అ లాగే ఆలయంలో జరిగే ఆర్జిత సేవల వివరాలు, దర్శన వేళలు, వసతి సౌక ర్యాలు, ఇతర సమాచారం పొందుపరుస్తారు. అలాగే దేవస్థాన వెబ్‌సైట్ లింక్‌ను ఈ యాప్‌లో జోడిస్తారు. మరో నెల రోజుల్లో యాప్ సిద్ధం కానుంది.

## హైకోర్టుకు ముగ్గురు శాశ్వత న్యాయమూర్తులు

- కేంద్ర న్యాయ శాఖ నోటిఫికేషన్ జారీ
- నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్, జస్టిస్ కె.సుజన

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా పనిచేస్తున్న ముగ్గురు జడ్జీలను శాశ్వత న్యాయమూ ర్తులుగా రాష్ట్రపతి నియమించారు. ఈ ముగ్గురికి శాశ్వత న్యాయమూర్తుల హోదా ఇవ్వాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం ఈనెల 5న చేసిన సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపింది. దాంతో జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్, జస్టిస్ కే సుజన నియామకాలను నోటిఫై చేస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీచేసింది. వీరు శుక్రవారంమధ్యాహ్నం 2.15 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## మేడిగడ్డ కేసులో మధ్యంతర ఉత్తర్వుల పొడిగింపు

- కేసీఆర్, హరీశ్‌రావులకు ఊరట

హైకోర్టులో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు తదితరులకు కాస్త ఊరట లభించింది. విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేస్తూ జారీ అయిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఈనెల 20 వరకు పొడిగించింది. మేడిగడ్డ కుంగుబాటుకు కేసీఆర్, హరీశ్‌రావు, ఇతరుల అవినీతే కారణమని, దీనిపై కేసు పెట్టాలని భూపాలపల్లికి చెందిన నాగవెల్లి రాజలింగమూర్తి చేసిన ఫిర్యాదుపై విచారణ జరిపిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను ఈనెల 20కి వాయిదా వేసింది. అప్పటివరకు వ్యక్తిగత హాజరు నుంచి కేసీఆర్, హరీశ్‌రావులకు మినహాయింపు ఇచ్చింది.

## అక్కినేని, కేటీఆర్ పరువు నష్టం దావాల్లో విచారణకు హాజరైన కొండా సురేఖ

నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై నమోదైన పరువు నష్టం దావాల్లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ గురువారం విచారణకు హాజరయ్యారు. తమ పరువుకు భంగం కలిగించేలా విమర్శలు చేశారంటూ సినీ నటుడు అక్కినేని నాగార్జున, మాజీ మంత్రి కేటీఆర్ ఆమెపై ఈ దావాలు వేశారు. ఈ రెండు కేసులను న్యాయస్థానం ఒకేసారి విచారించింది. మంత్రి హోదాలో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విచారణకు ఇన్ని రోజుల్లో రాలేకపోయానని ఆమె కోర్టుకు తెలిపారు. తదుపరి విచారణ 27వ తేదీకి వాయిదా పడింది.

# హైదరాబాద్ శివార్లలో అక్రమ 'ప్రకటన'లు!

## అనుమతి లేకుండా హోర్డింగులు, యూనిపోల్స్.. అక్రమార్జనలో రూటు మార్చిన యాడ్ ఏజెన్సీలు

- క్షేత్రస్థాయి లో గుర్తించిన హైడ్రా
- స్పెషల్ డ్రైవ్‌లో 53 నేలమట్టం

హైదరాబాద్ సిటీ/శామీర్‌పేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వాణిజ్య ప్రకటనల ఏజెన్సీలు అక్రమ సంపాదన కోసం రూటు మార్చాయి. ఇన్నాళ్లు హైదరాబాద్ నగరంలో అక్రమ హోర్డింగులతో రూ.కోట్లు ఆర్జించిన సంస్థలు.. ఇప్పుడు శివార్ల బాట పట్టాయి. ఏ విభాగం అనుమతి లేకుండా ప్రధాన రహదారుల వెంట హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి.. రూ.లక్షల్లో అద్దె వసూలు చేస్తున్నాయి. స్థానిక మునిసిపాలిటీలు, కార్పొరేషన్లతో కలిసి హైడ్రా నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలనలో అక్రమ హోర్డింగుల బాగోతం బయటపడింది. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అనుమతి లేని హోర్డింగులు, యూనిపోల్స్‌ను సిబ్బంది తొలగిస్తున్నారు. గురువా రం శంషాబాద్, కొత్వాల్‌గూడ, నార్సింగి, తొండుపల్లి, గొల్లపల్లి రోడ్డు, తెల్లాపూర్ ప్రాంతాల్లో మెయిన్ రోడ్లకు ఇరువైపులా అక్రమంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లను కూల్చివేశారు. ఇప్పటి వరకు 53 హోర్డింగ్‌లు, యూనిపోల్స్ తొలగించినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అనుమతులున్న వాటి జోలికి వెళ్లబోమని, అనుమతులు లేని వాటిని ఉపేక్షించబోమని తనను కలిసిన యాడ్ ఏజెన్సీల ప్రతినిధులకు కమిషనర్ స్పష్టం చేశారు. తొలగించిన వాటిలో ప్రకాశ్, యుని యాడ్స్, ఐ క్యాచ్ తదితర సంస్థల హోర్డింగ్‌లు, యూనిపోల్స్ ఉన్నట్లు హైడ్రా వర్గాలు చెబుతున్నాయి.

### ఇక్కడ నిషేధం ఉండడంతో..

శివారు ప్రాంతాల్లో కొన్ని యాడ్ ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. అనుమతి తీసుకున్న దాని కంటే రెండు, మూడు రెట్లు అధికంగా ప్రకటనల బోర్డులు ఏర్పాటు చేస్తున్నాయి. గంటలు, రోజుల వారీగా రుసుము వసూలు చేస్తూ రూ.కోట్లు ఆర్జిస్తున్నాయి. నిర్దేత రుసుము చెల్లించి స్థానిక సంస్థల నుంచి ప్రకటనల బోర్డుల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాల్సి ఉండగా.. మెజారిటీ ఏజెన్సీలు నిబంధనలను పాటించకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నాయి. అయినా అధికారులు స్పందించడం లేదు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 15 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో హోర్డింగ్‌లు, యూనిపోల్స్‌పై నిషేధం ఉన్న నేపథ్యంలో యాడ్ ఏజెన్సీలు శివారు ప్రాంతాలపై దృష్టి సారించాయి. అంతర్జాతీయ విమానాశ్రయం-బెంగళూ రు, నాగ్‌పూర్-పుణె, నాగార్జునసాగర్, వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారుల వెంట భారీగా యూని పోల్స్, హోర్డింగ్‌లు ఏర్పాటు చేశాయి. వీటిలో అను మతి లేనివే ఎక్కువగా ఉన్నట్లు హైడ్రా గుర్తించింది.




అక్రమ హోర్డింగును కూల్చివేస్తున్న హైడ్రా యంత్రం

### గడువిచ్చినా స్పందించని నిర్వాహకులు.. కూల్చేసిన హైడ్రా

హైడ్రా బుల్డోజర్లు మరోసారి రంగంలోకి దిగాయి. హైకోర్టు ఆదేశాలతో చెరువులో ఆక్రమణలను గురువారం నేలమట్టం చేశాయి. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా తూముకుంట మునిసిపాలిటీ పరిధిలోని కోమటికుంటలో ఉన్న రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చివేశారు. చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టారని హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో రెవెన్యూ, ఇరిగేషన్, మునిసిపాలిటీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే చేశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ప్రకృతి రిసార్ట్, ప్రకృతి కన్వెన్షన్ సెంటర్ ఉన్నట్లు నిర్ధారించారు. వాటికి ఎలాంటి అనుమతులూ లేవని తేల్చారు. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను ఎందుకు కూల్చకూడదో వివరణ ఇవ్వాలంటూ హైడ్రా నోటీసులు జారీ చేసింది. దీంతో రిసార్ట్ యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ విభాగాలు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని నిర్ధారించుకున్న న్యాయస్థానం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఆదేశించింది. తామే నిర్మాణాలు కూల్చివేస్తామని, అందుకు నెల రోజులు సమయం కావాలని ప్రకృతి రిసార్ట్, కన్వెన్షన్ ప్రతినిధులు హైడ్రాను కోరగా.. సమ్మతించింది. అయితే నెల రోజులు పూర్తయినా నిర్మాణాలు కూల్చివేయలేదు. దీంతో హైడ్రా యంత్రాలు.. ఆ నిర్మాణాలను నేలమట్టం చేశాయి.

# ముస్లింలను బీసీల్లో చేర్చితే ఒప్పుకోం

- కేంద్రానికి ఆ బిల్లు పంపితే తిరస్కరిస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్



హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ముస్లింలను బీసీ జాబితాలో చేర్చడాన్ని తాము ఒప్పుకోబోమని, ఆ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిస్తే తిరస్కరిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తేల్చిచెప్పారు. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి కేంద్రానికి పంపించాలనుకోవడం మూర్ఖ త్వమని స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదనలను కేంద్రం వ్యతిరేకించడం పక్కా అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిపాదనలతో ఒరిగేదేమీ లేదని ఒక ప్రకటనలో తెలిపారు. "మతపరమైన రిజర్వేషన్లను బీజేపీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తోంది. ఈ విషయం తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెపాన్ని కేంద్రంపైకి నెట్టాలని చూస్తోంది. తద్వారా కొరివితో తలగోక్కునే ప్రయత్నం చేస్తోంది. దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదు. బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ముస్లింలను బీసీల్లో చేర్చకుండా జాబితాను కేంద్రానికి పంపించాలి. లేనిపక్షంలో బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీని క్షమించబోదు. అసలు కులగణన రీసర్వే ఏంటి..? పూర్తి చేయడమేంటి..? రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 60 లక్షల మం దికి సంబంధించి క్షేత్రస్థాయి సర్వే చేస్తారా..? చెయ్యరా..? ప్రభుత్వం స్పష్టం చేయాలి." అని సంజయ్ పేర్కొన్నారు.

### మరో నాలుగు జిల్లాలకు బీజేపీ అధ్యక్షులు

బీజేపీ మరో నాలుగు జిల్లాలకు అధ్యక్షులను గురువారం ప్రకటించింది. గోల్కొండ గోషామహల్-టి. ఉమామహేంద్ర, మహబూబాబాద్- వల్లభు వెంకటేశ్వర్లు, సంగారెడ్డి- సి.గోదావరి, యాదాద్రి భువనగిరి- ఊటుకూరు అశోక్‌గౌడ్‌లను నియమించినట్లు పార్టీ సంస్థాగత ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ తెలిపారు.

## జర్నలిస్టుపై దాడి కేసు మోహన్‌బాబుకు సుప్రీంలో ఊరట

- హైకోర్టులో క్వాష్ పిటిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టు రంజిత్‌కుమార్‌పై దాడి కేసులో సినీనటుడు మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. మోహన్ బాబు ఇంటి వద్ద మంచుమనోజ్ వివాదం సందర్భంగా కవరేజీకి వెళ్లిన రంజిత్‌పై మోహన్‌బాబు లోగోతో దాడి చేయగా.. ఆయనకు గాయాలైన విషయం తెలిసిందే. దీనిపై పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం మోహన్‌బాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం విచారణ జరిపిన జస్టిస్ సుధాంశ్‌ధులియా ధర్మాసనం.. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కాగా.. జర్నలిస్టుపై దాడికి తాను క్షమాపణలు చెప్పానని, నష్టపరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నాని మోహన్‌బాబు తెలిపారు. మరోవైపు దాడి కేసును కొట్టివేయాలని కోరుతూ మోహన్‌బాబు హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం విచారణ జరుపుతూ.. ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది. పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదనలను వినిపి స్తూ పిటిషనర్ ఇప్పటికే దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఈ కోర్టు కొట్టివేసిందని, దానిపై ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారని తెలిపారు. సుప్రీం ముందస్తు బెయిల్ ఇచ్చినందున క్వాష్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. కౌంటర్‌ల దాఖలుకు రంజిత్‌కుమార్, పోలీసులకు నోటీసులు జారీచేసింది.

# 962 చెరువులకు హద్దులు ఖరారు

## నెలాఖరులోగా 1,000 చెరువుల లక్ష్యం.. ప్రాథమిక జాబితాలో 3 వేల చెరువులు

### స్వయంగా పర్యవేక్షిస్తున్న హైకోర్టు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్‌ఎండీఏ) పరిధిలోని 962 చెరువులకు హద్దులను ఖరారు చేస్తూ తుది నోటిఫికేషన్లు వి డుదలయ్యాయి. ఈ నెలాఖరులోగా వెయ్యి చెరువు ల హద్దులను ఖరారు చేయడమే లక్ష్యంగా హెచ్‌ఎం డీఏ ముందుకు సాగుతోంది. ఈ లక్ష్యంలో మిగిలిన మరో 38 చెరువుల విషయంలో నీటిపారుదల, రెవెన్యూ శాఖలతో సమన్వయంగా ముందుకు సాగు తోంది. ఇలా నోటిఫై చేసిన చెరువుల సంఖ్య గడిచిన పదేళ్లలో 300గా ఉండగా.. దీనిపై ఇటీవల హైకోర్టు సుమోటోగా విచారణ జరపాలని నిర్ణయించడంతో.. హెచ్‌ఎండీఏ, నీటిపారుదల, రెవెన్యూ శాఖలు, స్థానిక సంస్థల అధికారులు యుద్ధప్రాతిపదికన కసరత్తు చేస్తున్నారు. త్వరగా అన్ని చెరువులకు హద్దులను ఖరారు చేసే దిశలో అడుగులు వేస్తున్నారు.

### 3,510 చెరువుల సర్వే పూర్తి

నిజానికి ఉమ్మడి రాష్ట్రంలోనే హెచ్‌ఎండీఏ పరిధిలోని చెరువుల పరిరక్షణకు లేక్ ప్రొటెక్షన్ కమిటీ(ఎల్‌పీసీ) ఏర్పాటైంది. జీహెచ్‌ఎంసీ పరిధిలోని 175 చెరువులు, హెచ్‌ఎండీఏ పరిధిలోని మిగతా చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను నిర్ణయించేందుకు అప్పట్లోనే ఓ కన్సల్టెన్సీ టెండర్ దక్కించుకుంది. 501 చెరువులకు సంబంధించి.. నీటిపారుదల శాఖ, రెవెన్యూ రికార్డుల ఆధారంగా సర్వేకు ఒప్పందం కుదిరింది. రెండో దశలో మరో 2,402 చెరువుల సర్వే పూర్తిచేసి, హద్దులను నిర్ణయించాలి. ఇలా దశల వారీగా 3,532కు గాను.. 3,510 చెరువుల సర్వే పూర్తయింది. 22 చెరువుల సర్వే మిగిలి ఉంది.

### 2,920 చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్

చెరువుల సర్వే పూర్తయ్యాక.. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లను నిర్ధారిస్తూ నీటిపారుదల, రెవెన్యూ శాఖల ధ్రువీకరణతో హెచ్‌ఎండీఏ ప్రాథమిక నోటిఫికేషన్‌ను విడుదల చేస్తుంది. ఇలా ఇప్పటి వరకు 2,920 చెరువులకు సంబంధించిన ప్రాథమిక నోటిఫికేషన్ విడుదలైంది. వాటికి ఐడీ నంబర్లను ఇచ్చారు. సర్వే, మ్యాప్‌ల సమాచారాన్ని హెచ్‌ఎండీఏ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ నెలాఖరుకు 3 వేల చెరువులకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వాలని హెచ్‌ఎండీఏ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ప్రాథమిక నోటిఫికేషన్‌పై ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిశీలించి, ఇప్పటికే 962 చెరువుల హద్దులను ఖరారు చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ నెలాఖరుకు మొత్తం 1,000 చెరువులకు హద్దులను నిర్ధారించేదిశలో చర్యలు తీసుకుంటున్నారు. కాగా.. ఈ హద్దుల ఖరారు తీరును హైకోర్టు స్వయంగా పర్యవేక్షిస్తోంది.కూల్చివేతలు, ప్రజల అభ్యంతరాలపై సుమోటోగా విచారణ జరుపుతోంది. ప్రతినెలా ప్రాథమిక, తుది నోటిఫికేషన్ల వివరాలను అధికారుల నుంచి స్వీకరిస్తోంది. స్వయంగా హైకోర్టు పర్యవేక్షిస్తుండడంతో.. ఈ ఏడాది తొలి నెల రోజుల వ్యవధిలో 197 చెరువులకు తుది నోటిఫికేషన్ జారీ కావడం గమనార్హం! గత నెల 16, 21, ఈ నెల 1 తేదీల్లో చెరువుల హద్దులను ఖరారు చేస్తూ నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా నెలలో 92 చెరువులకు హద్దులను ఖరారు చేశారు. ఈ విషయంలో హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలు వెనకబడి ఉన్నాయి. నెలలో ఒక్క చెరువుకూ హద్దులను నిర్ధారించలేదు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల నుంచి సహకారం లేకపోవడమే ఇందుకు కారణమని సమాచారం.

# రెండేళ్లుగా కోడి పందేలు!

## మొయినాబాద్ తొల్కట్ట ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ



హైదరాబాద్ సిటీ, మొయినాబాద్, హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కోడి పందేల కోసం ప్రత్యేకంగా బరి! కోళ్ల మధ్య పోరును చూసేందుకు చుట్టూ ప్రత్యేకంగా చుట్టూ గ్యాలరీలు! రాత్రుళ్లలోనూ పందేలను వీక్షించేందుకు ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు! పందేలతోపాటు క్యాసినోలో డబ్బులు వెదజల్లే వారి కోసం భారీ స్థాయిలో మద్యం, భోజన ఏర్పాట్లు! ఇదంతా కూడా మొయినాబాద్ సమీపంలోని తొల్కట్ట ఫాంహౌస్ కేంద్రంగా ఇన్నాళ్లు జూదక్రీడలు నడిపిన భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ గురించి అయితే ఆయన అక్కడ రెండేళ్లుగా పందేలు నిర్వహిస్తున్నట్లు తేలడం విశేషం! శివ కుమార్ రాజకీయాల్లోకి రావాలని.. నేతగా ఎదగాలని ప్రయత్నాలు చేసి చివరికి కోడి పందేలపై దృష్టి పెట్టి పూర్తిస్థాయిలో అదేపనిలో ఉన్నాడు. ప్రస్తుతం మోకిలలో ఉంటున్న ఆయన 2018లో కేపీహెచ్‌బీలో ఉండేవాడు. అప్పట్లో జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తరఫున హైదర్‌గూడ కార్పొరేటర్‌గా పోటీ చేయాలనుకున్నాడు. అప్పటి ప్రభుత్వంలో మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రకటించిన 'గిఫ్ట్ ఎ స్మైల్' కార్యక్రమం కింద రూ.25 లక్షల అంబులెన్స్ వితరణ చేసి రాజకీయంగా పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నాడు. అప్పటి నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులకు దగ్గరయ్యాడు. గత సంక్రాంతికి ఏపీలోని భీమవరంలో పెద్ద ఎత్తున జరిగిన కోడి పందేల్లో ప్రముఖ పాత్ర పోషించాడు. పదిరోజుల పాటు అక్కడే ఉన్నాడు. మూడేళ్ల క్రితం మోకిలకు మారాడు. ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి మరీ ఫాంహౌస్‌లో ఏ రోజు పందేలు జరుగుతాయి? అనే సమాచారాన్ని చేరవేస్తున్నాడు. కోడి పందేలతో వార్తల్లోకెక్కిన శివ కుమార్ వర్మ, 2018కి ముందు క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించే వాడని తెలిసింది. దీనికి సంబంధించి అతడిపై కేసు కూడా నమోదైంది. ఆ తర్వాత నేతగా ఎదిగేందుకు చేసిన ప్రయత్నాలు చేసి విఫలమవడంతో కోడి పందేలపై దృష్టిపెట్టాడు. బతుకుదెరువు కోసం భీమవరం నుంచి హైదరాబాద్‌కు వచ్చిన వారిలో కొందరి నుంచి శివకుమార్ కోళ్లను కొంటున్నట్లు తెలిసింది. ఆ ఫాంహౌస్‌లో కోడి పందేల కోసం నగరం నుంచే కాకుండా ఏపీ నుంచి కూడా పెద్ద సంఖ్యలో బడాబాబులు వస్తుంటారని సమాచారం. శివకుమార్ వర్మకు వైసీపీకి చెందిన మాజీ మంత్రి కుమారుడు, హత్య కేసులో ఇటీవలే జైలుకు వెళ్లిన వ్యక్తితో మంచి స్నేహం ఉన్నట్లు చెబుతున్నారు. కాగా ఫాంహౌస్‌పై మంగళవారం పోలీసులు జరిపిన దాడిలో రూ.34 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. అయితే జూదరుల వద్ద రూ.కోటి దొరికినట్లు తెలిసింది. ఇక్కడ పోలీసులు అదుపులోకి తీసుకున్న 61మందిలో తొమ్మిది మంది తెలంగాణ వారైతే మిగతావారు ఏపీకి చెందినవారని తెలిసింది. ఇక్కడ 55 కార్లలో జూదరులు, నిర్వాహకులు వచ్చారని.. కార్లలోనే పందేల తాలూకు సామగ్రి తేచ్చారని తెలిసింది. వి చారణలో తొల్కట్ట ఫాంహౌస్ యజమాని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అని పోలీసులు నిర్ధారించారు. గురువారం శ్రీనివాస్ రెడ్డికి పోలీసులు నోటీసులు అందజేశారు. తొల్కట్ట ఫాంహౌస్‌ను శ్రీనివాస్ రెడ్డి నుంచి ఏపీ అమలాపురానికి చెందిన వెంకటపతి రాజు అనే వ్యక్తి రెండేళ్ల క్రితం లీజుకు తీసుకున్నాడని.. అక్కడ పందేలు నిర్వహిస్తున్న శివకుమార్ వర్మ వెంకటపతి రాజుకు బంధువు అని తేల్చారు. నగరానికి దూరంగా వ్యవసాయ క్షేత్రంలో పందేలు నిర్వహిస్తే ఎవరికీ అనుమానం రాదనే తొల్కట్ట ఫాంహౌస్‌ను ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. స్థానిక ప్రజల నుంచి సమాచారం అందడంతోనే పోలీసులు ఫాంహౌస్‌పై దాడిచేశారు. కాగా కోడి పందేల నిర్వహణ ఫాంహౌస్ యజమాని శ్రీనివాస్‌రెడ్డికి తెలిసే జరుగుతోందా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

### రాష్ట్రంలో జరిగే జూదాలకు కేటీఆర్ నాయకుడు: మహేశ్ కుమార్ గౌడ్

డ్రగ్స్‌కు, క్యాసినో అంతర్జాతీయ దొంగలకు కేటీఆర్ నాయకుడు అని ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ రాక్షస పాలన చేసిందని.. యువతను మత్తులో చిత్తు చేస్తూ కేటీఆర్ రాష్ట్రాన్ని నాశనం చేస్తే.. ఆయన బినామీలు క్యాసినో, కోడి పందేల దందాలు కొనసాగించారని వి మర్శించారు. కేటీఆర్‌కు జోగినపల్లి సంతోష్ తోడయ్యాడని.. వీరు తమ భాగస్వామిగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని చేర్చుకొని ఆయన ఫాంహౌస్‌లో దందాలు నిర్వహించారని గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు. జూదం, పార్టీల నిర్వహణను కేటీఆర్, సంతోష్, పోచంపల్లి ప్ర ధానవృత్తిగా మార్చుకున్నారని.. విదేశాల్లో మాదిరిగా అత్యాధునిక హంగులతో క్యాసినోను శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్‌లో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కాగా తెలంగాణను కేటీఆర్ క్యాసినో హబ్‌గా మార్చేశారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ హయాంలో ఇచ్చిన అనుమతితోనే శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్‌లో దందాలు జరుగుతున్నాయని.. వాటికి బాధ్యుడు కేటీఆర్ అని ఆరోపించారు. హీరో అయ్యేందుకు కేటీఆర్ జీరో పనులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Kukatpally (Mandal), Kukatpally Municipality, Medchal-Malkajgiri District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: N. Rahul Kumar. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.